సోపానం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam , Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
17-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 166 పేజీలు: 16 వెల: 6.50

**21 నుంచి వర్షాకాల పార్లమెంటు సమావేశాలు**

**వారానికి 100 గంటలు పనిచేసే ప్రధాని మోడీ**

5లో

# జల వివాదాలపై నిపుణుల కమిటీ

## ఎపి, తెలంగాణ సిఎంల సమావేశంలో నిర్ణయం

**రిజర్వాయర్ల వద్ద టెలిమెట్రీల ఏర్పాటుకు అంగీకారం**

**గోదావరి-బనకచర్ల సింగిల్ పాయింట్ అజెండా ప్రతిపాదించిన ఎపి**

**13 అంశాల అజెండా సమర్పించిన తెలంగాణ**

**కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం**




బుధవారం న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన ఎపి, తెలంగాణ సిఎంల సమావేశం దృశ్యం

**విజయవాడ,జూలై16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నడుమ ఉన్న జల వివాద అంశాలు కీలకంగా చర్చించేందుకు కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం న్యూఢిల్లీలో బుధవారం మధ్యాహ్నం తరువాత జరిగింది. సిఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఉత్తమకుమార్‌రెడ్డి, సిఎస్‌లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ఆరంభం లోనే కేంద్రమంత్రి పాటిల్‌తో పాటు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నారు. సమావేశంలో గోదావరి బనకచర్ల సింగిల్ పాయింట్‌ను ఎజెండాలో ఎపి ప్రభుత్వం పెట్టింది. తెలంగాణ ప్రభుత్వం 13 అంశాలను ఎజెండాలో పెట్టింది. పాలమూరు రంగారెడ్డి, డిండి, సమ్మక్క సాగర్, ప్రాణహిత చేవెళ్ల సహా పలు కీలక ప్రాజెక్టు లకు అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతుంది. ఎపి ప్రభుత్వ ఎజెండాలో గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చను కీలకంగా ప్రస్తావించింది. తెలంగాణ ప్రభుత్వ ఎజెండాలోని 13 అంశాలు ప్రధానంగా ప్రస్తావించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి, శ్రీశైలంనుంచి వేరే బేసిన్‌కు నీటి తరలింపు పను లను వెంటనే ఆపేయాలి, ఉమ్మడి >>2



బుధవారం న్యూఢిల్లీలో టాస్క్‌ఫోర్స్ నివేదిక స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం..

**ఈ రోజుల్లో టెక్నాలజీ గేమ్ ఛేంజర్**

**ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌరసేవలు**

**కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం: సిఎం చంద్రబాబు**

**ఢిల్లీలో ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించిన టాస్క్‌ఫోర్స్**

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏడాదిలో 10లక్షల కోట్లు ఆకర్షించామని సిఎం చంద్రబాబు తెలిపారు, వచ్చే ఏడాది 13లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047'పై టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ తమ నివేదికను సిఎంకు ఢిల్లీలో అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పారిశ్రామికాభివృద్ధికి నివేది >>2

## 'సాస్కి' కింద ఎపికి అదనంగా 10 వేల కోట్లు ఇవ్వండి

2లో



నవీన్ నిశ్చల్



వేణుగోపాల్ రెడ్డి

**వైఎస్సార్సీ నేతలు**

## వేణు, నవీన్‌పై సస్పెన్షన్ వేటు

**ఇద్దరు మునిసిపల్ కౌన్సిలర్లపై కూడా..**

**హిందూపురం జూలై 16 ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎపి ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నవీన్‌తో పాటు పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పై పార్టీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతున్నారని క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో అధి ష్టానం పేర్కొంది. అదేవిధంగా మంగళవారం రాత్రి పార్టీ అధిష్టానం ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెండ్ చస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 17వ వార్డు కౌన్సి లర్ మోజెస్‌తోపాటు ఆమె సోదరుడు హబీబ్, 31వవార్డుకౌన్సిలర్ చిన్నమ్మ, >>2

# రైతులకు జగన్ చేసిందేమిటి?

## బాధ్యత లేకుండా మాట్లాడుతున్న మాజీ సిఎం

## పర్యటనల పేరుతో రాష్ట్రంలో అలజడులు: మంత్రి నాదెండ్ల

**గుంటూరు, జూలై16,ప్రభాతవార్త ప్రతినిధి :** మాజీ సిఎం వైఎస్ జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, రైతుల కోసం మీరు చేసింది ఏంటో చర్చకు సిద్ధమా? అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మాజీ సిఎం జగన్ అబద్ధాల ప్రచారం చేస్తున్నారన్నారు... ఆయన మాట్లాడిన మాటలకు ఇది వివరణ గాని ఎదురు దాడి కాదన్నారు... ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో గుంతలు కూడా పూడ్చలేని జగన్ ఈరోజు కూటమి పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మబడి అని మీరిచ్చిన హామీ ఎప్పుడు ప్రారంభిం చారు. ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రో డెవలప్మెంట్, ప్రో వెల్ఫేర్ చేయాలని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. అభివృద్ధి చేస్తారని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు.. మీకంటే ఎక్కువ బటన్ లు నొక్కుతారని కాదు అన్నారు. దీపం 2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ లను నాలుగు నెలలకోసారి అందిస్తున్నామన్నారు.



31 అక్టోబర్ 2024 సంవత్సరంలో దీపావళి రోజున శ్రీకాకుళం జిల్లాలో సిఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దీపం 2పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మొదటి విడతలో 97 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించాం అన్నారు. ఇందుకు గాను కూటమి ప్రభుత్వం 846 కోట్లు విడుదల చేసిందన్నారు. రెండవ విడత 91.10 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించాం. ఇందుకు గాను కూటమి ప్రభుత్వం 712 కోట్లు ఖర్చు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగన్ పాలనలో ధాన్యం రైతులకు నరకం చూపించారు. రైతుల కోసం మీరు చేసింది ఏంటో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఖరీఫ్ మరియు రబీ సీజన్లో కూటమి ప్రభుత్వం 12857 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు.. ఇందులో 12000 కోట్ల రూపాయలను 24 గంటల్లో రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వెయ్యి కోట్ల రూపా యలు జమ చేయడంలో జాప్యం జరిగిందని. 40 రోజులు ఆలస్యంగా రైతు ఖాతాలో జమ చేసిన విషయం వివరించారు. దీనిపై జగన్ అవగాహన పెంచుకోవాలన్నారు. పర్యటనల పేరుతో రాష్ట్రంలో జగన్ అలజడులు సృష్టిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా పర్యటన పేరిట రాజకీయ ప్రయోజనాల కోసం సమాజంలో చీలిక తీసుకొస్తున్నారు. ప్రచారం కోసం సమాజంలో చీలిక కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు. పవిత్రమైన పంటను రోడ్డుపై వేసి ట్రాక్టర్లతో తొక్కిస్తారా? రాష్ట్రప్రజలు ఆలోచించాలి. అమరా వతి, పోలవరం విషయంలో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై కూటమి ప్రభుత్వం ఎంత చేస్తుందో చూడాలి అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడడం ఆ ప్రభుత్వ బాధ్యత అన్నారు. గుడ్ గవర్నెన్స్, అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, వెల్ఫేర్, అభివృద్ధి మా ప్రభుత్వ విధానం అని స్పష్టం చేశారు.

## అందరి సమస్యలు పరిష్కరిస్తా..

## 'ప్రజాదర్బార్'లో మంత్రి లోకేష్

**ప్రతి విజ్ఞప్తిని పరిశీలిస్తున్నానని వెల్లడి**



బుధవారం ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలు వింటున్న మంత్రి లోకేష్

**మంగళగిరి, జులై 16, ప్రభాతవార్త:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివా సంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరి ష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కరరెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసంచేశాడని, విచారించితగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వైఎస్సార్సీ హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు చంపుతామని బెదిరి స్తున్నారని ఆవేదన వ్యక్తచేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో >>2

## ప్రసన్నకుమార్ రెడ్డికి నోటీసులిచ్చి విచారణ జరపండి

**- హైకోర్టు ఆదేశం**

**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో ఎమ్మెల్యేపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైఎస్సార్సీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ధర్మాసనం అనుహ్యంగా షాకిచ్చింది. ఆయనపై బిఎన్ఎస్‌లోని 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలి అని స్పష్టం చేసింది. పిటిషనర్ పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్ని ఏడు ఏళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లు అని నల్లపురెడ్డి తరపు న్యాయవాది మనోహర్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సెక్షన్లు కూడా ఆయనకు వర్తించవు అని చెప్పారు. ప్రసన్న కుమార్ రెడ్డి తొలిరోజు ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి మళ్లీ రెండవ రోజు కూడా పునరుద్ఘాటించారు అని ప్రభుత్వ న్యాయ వాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలువిన్న ధర్మాసనం.. పోలీసులు పెట్టిన సెక్షన్లు అన్ని ఏడేళ్ల లోపు శిక్ష పడేవి కావడంతో ప్రసన్నకుమార్ రెడ్డిను బిఎన్ఎస్ లోని 35(3) ప్రకారం పిలిచి విచారించాలని ఆదేశాలు ఇచ్చింది.

## చంద్రబాబు అరాచకాలకు వడ్డీతో చెల్లిస్తాం

**ఆయనపై ప్రజలకు నమ్మకం పోయింది..**

**వైఎస్సార్సీ కార్యకర్తలపై అక్రమ కేసులు: మీడియాతో జగన్**

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిం దని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఆయన ఏదీ చేయడని చెప్పి, వైయస్సార్సి తలుపు తడుతున్నారన్నారు. ఎందుకంటే, వచ్చేది మన ప్రభుత్వమే అని అందరికీ తెలుసనన్నారు.. దీన్ని చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారు. బుధ వారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ ఎపి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, పోర్టులు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అమ్మకం, మట్టి మాఫియా, ఇసుక స్కామ్.. దేని గురించి ఎవరూ మాట్లాడొద్దు అంటారు. ఇక్కడ నిర్మాణ వ్యయం పెంచారు ప్రతి అడుగుకు దాదాపు రూ.10 వేలు చెల్లింపు. 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి, 8 శాతం కమిషన్ తీసుకుంటున్నారు. ఊరూ పేరు లేని కంపెనీలకు భూములు ఇస్తున్నారు. అయినా ఎవరూ మాట్లాడొద్దు. ప్రశ్నించొద్దు. ఎక్కువ ధరకు పిపిఎ చేసుకున్నా అడగొద్దు. ఆడపిల్లల మీద అత్యాచారాలు పెరిగాయి. అయినా ఎవరూ ప్రశ్నిం



చొద్దు. చంద్రబాబు చేసే పనులకు బదులు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. ఒకటే చెబుతున్నా. ప్రజలతో ఉంటాం. వారికోసం పోరాడుతాం. కేసులకు భయపడం. చంద్రబాబుకు, ఆయనకు వత్తాసు పలుకుతున్న వారికి ఒకేహెచ్చరిక. ఎవరినీ వదలం. మరో మూడేళ్లుగడిస్తే, మా ప్రభుత్వం వస్తుందన్నారు. 8 మంది డిఎస్పీలను సస్పెండ్ చేశారు. వీరు కాకుండా మరో 80 నుంచి 100 మంది ఇన్‌స్పెక్టర్లు, వందల మంది కానిస్టే బుళ్లు వీఆర్‌లో ఉన్నారు. చంద్రబాబు >>2

## మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖలకు భారీగా డెప్యుటేషన్లు

**సమగ్ర మార్గదర్శకాలు జారీ**

**విజయవాడ, జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు సమర్థవంతంగా పనిచేసేలా బలోపేతం చేయడానికి, మున్సి పల్ పరిపాలన,పట్టణాభివృద్ధి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర శాఖల నుండి అధికారులను మున్సిపల్ కమిషనర్లు/అదనపు కమిషనర్లుగా డిప్యుటే షన్‌పై నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. పట్టణ రంగంలో వేగంగా మారుతున్న సవాళ్లకు ప్రతిస్పందనగా, సమర్థవంతమైన, వృత్తిపరమైన జవాబుదారీ పట్టణ పాలనను ప్రోత్సహించడానికి ప్రభుత్వ విస్తృత ప్రయత్నాలలో ఇది ఒక భాగం అని సురేష్ కుమార్ స్పష్టంచేశారు. పౌరులకు పారిశుధ్యం, నీటిసరఫరా, వ్యర్థాల నిర్వ హణ, వీధి దీపాలు, పట్టణ మౌలిక సదుపాయాలు వంటి అవసరమైన పౌర సేవలను అందించడంలో పట్టణ స్థానిక సంస్థలు ప్రాథమిక పాత్ర పోషిస్తాయి. గత కొన్నేళ్లుగా, పరిపాలనా అవసరాలు, మానవ వనరుల కొరత కారణంగా, ఇతర శాఖల నుండి అధికారులను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి విభాగానికి డిప్యుటేషన్‌పై పంపడం జరిగింది.

అయితే, ఈవిధంగా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులలో డొమైన్ నైపుణ్యం లేకపోవడంపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి, ఇది పలు మున్సిపాలిటీలలో పాలన నాణ్యతను ప్రభావితం చేసింది. ఇటీవల, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ ఈ డిప్యుటేషన్ల వల్ల తలెత్తుతున్న అసమర్థతలను ఎత్తిచూపి, కఠినమైన అర్హత ప్రమాణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. మున్సిపల్ పరిపాలన. పట్టణాభివృద్ధి >>2

## మైనారిటీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

**- రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్**

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పురోభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టి ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్, ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం, జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ 2026 యాత్రకు తీసుకొనే ముందస్తు చర్యల ప్రణాళిక, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష,వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ లు తదితరులు తమ విభాగాల పరిధిలో అమలవుతున్న, తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రకు రాష్ట్రం నుండి వెళ్లిన 1618 మంది యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో తెలంగాణ సిఎం రేవంత్‌ను సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్, తెలంగాణ మంత్రి ఉత్తమ్, ఎపి మంత్రి నిమ్మల

# నిపుణుల కమిటీ

>> ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రిబ్యునల్‌లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి, కృష్ణానది జలాలను వేరే బేసిన్‌కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి, కృష్ణా జలాలను అక్రమంగా తరలింపును అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదే ప్రభుత్వం ఒప్పుకోవాలి, తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి, ఈ మేరకు పునరుద్ధరణ జరపాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి, శ్రీశైలం డ్యామ్ భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి, అక్రమంగా శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది దీనిని అడ్డుకోవాలి,
పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి, ఇచ్చంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాల తరలింపునకు తాము సిద్ధం అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి, ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఎఐబిపి కింద నిధులు మంజూరు చేయాలి, మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి. ఈ సమావేశంలో బనకచర్ల ఎజెండాగా చేర్చడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చను వాయిదా వేయాలని ఆ లేఖలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలో కరువు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను ఎపి ప్రభుత్వం సిద్ధం చేసింది. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకు 200 టిఎంసిల వరద నీటిని తరలించేలా ఈ లింకు ప్రాజెక్టును ఎపి ప్రభుత్వం ప్రతిపాదించింది

**గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం ప్రాజెక్టు వలన నష్టం లేదు**

ఎపి, టిజి సిఎంల సమావేశంలో ఎకైక అజెండా అంశంపై ఎపి ప్రభుత్వం సమగ్ర వివరణ ఇచ్చింది. గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం ప్రయోజనాలను, ఇతరంశాల నివేదిక రూపంలో సమర్పించింది. సముద్రంలో వృధాగా కలిసే జలాలనే వినియోగిస్తామని వివరించింది. ఈ సందర్భంగా గోదావరి వందేళ్ల సరాసరి ప్రవాహాల గణంకాలను సవివరంగా తెలిపింది. ఏటా 3వేల టిఎంసిలు సముద్రంలో కలుస్తున్నాయని తెలిపింది. బనకచర్ల ద్వారా గరిష్టంగా 200 టిఎంసిలే తరలిస్తామని వివరించింది. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదని తెలిపింది. 11 యేళ్లుగా తెలంగాణాలో కట్టిన ఏ ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పలేదని పేర్కొంది. దిగువ రాష్ట్రంగా తమ చర్యలను తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం అర్దం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.
ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు బనక చర్ల వలన ఎపి రాయలసీమ ప్రయోజనం జరుగుతుందన్నారు. ఎపి ఏ ఒక్కరి సాగు, మంచినీటి ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించదని స్పష్టం చేసారు. దీని వలన ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. సముద్రంలోకి వృధాగా పోయే గోదావరి నీటిని మాత్రమే వినియోగిస్తామని వివరించారు. అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు పదేపదే స్పష్టం చేసారు.. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సిఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది. తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి బనకచర్లపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని వీటిపై విస్తృతమైన చర్చ జరగవలసి ఉందని స్పష్టం చేసారు. ఉభయ రాష్ట్రాల పరిధిలో జలవనరుల వినియోగంపై స్పష్టమైన అవగాహన కలిగించే దిశలో కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. నదులు, బనకచర్లపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలనే కేంద్రజలశక్తి మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాలు అంగీకరించాయి. అమరావతిలో కృష్ణా బోర్డు. హైదరాబాద్‌లో గోదావరి బోర్డు ఏర్పాటుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. నదులు, బనకచర్లపై కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రిజర్వాయర్ల నుంచి కాలువల్లోకి వెళ్లే చోట్ల టెలీమెట్రీల ఏర్పాటుకు సమావేశంలో ఎపి, టిజిలు అంగీకరించాయి. ఇక ఈ సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌ను ఎపి, టిజి ముఖ్యమంత్రులు సముచిత రీతిన సత్కరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పరం పాటిల్ సమక్షంలో ఒకరినొకరు సత్కరించుకున్నారు. సమావేశంలో తెలంగాణ పలు అంశాలపై వాడిగా మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ సహకరించాలని, కేంద్రం ఇబ్బందులు పెట్టకుండా అనుమతినివ్వాలనివ కోరింది. శ్రీశైలంకుడి కాల్వ ద్వారా నీటి తరలింపు, విద్యుత్తు ఉత్పత్తి రాయలసీమ ఇరిగేషన్ తదితరంశాలపై తెలంగాణా లేవనెత్తిన అంశాలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

**తెలుగు రాష్ట్రాల నడుమ సుహృద్భావ వాతావరణలో చర్చలు: మంత్రి నిమ్మల**

తెలుగు రాష్ట్రాల మధ్య జల అంశాలపై సుహృద్భావ వాతావరణలో చర్చలు జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. ఎపి ఆయా అంశాలపై తగిన వివరణ ఇచ్చిందని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ స్పష్టం చేశారని ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రానికి సాయం చేయండి

## తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రెండో రోజు పర్యటిస్తున్న సిఎం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సిఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్లు సిఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బిఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సిఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

# భారీగా డెప్యుటేషన్లు

>> శాఖ మంత్రి పి. నారాయణ ఆదేశాల మేరకు, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణ పాలన యొక్క సంక్లిష్టత స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వం యొక్క ఆవశ్యకతను నొక్కిచెబుతూ ఒక వివరణాత్మక ప్రతిపాదనను సమర్పించారు. కొత్త మార్గదర్శకాలలోని ముఖ్య అంశాలను గమనిస్తే కొత్త ఉత్తర్వు ప్రకారం, సరైన అర్హతలు, అనుభవం మరియు సామర్థం ఉన్న అధికారులను మాత్రమే పరిగణనలోకి తీసుకునేలా డిప్యుటేషన్లను నియంత్రించడానికి మరియు క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ప్రామాణిక యంత్రాంగాన్ని ప్రవేశపెట్టింది.
అర్హత ఉన్న విభాగాలకు పోస్టులకు పట్టణ పాలన సమస్యలపై ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న మరియు సంబంధిత మున్సిపల్ సంస్థ గ్రేడ్‌కు అనుగుణంగా జీతభత్యాలు పొందే అధికారులు మాత్రమే అర్హులు. డిప్యుటేషన్‌కు అర్హత ఉన్న విభాగాలు. స్థానాలు గమనిస్తే పంచాయతీ రాజ్ శాఖ: ఎంపీడీవో. ఎంఎల్‌డీవో, డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్‌ల సిఇఒ (వివిధ గ్రేడ్‌ల మున్సిపాలిటీల కోసం). రెవెన్యూ శాఖ: తహసీల్దార్లు డిప్యూటీ కలెక్టర్లు. స్టేట్ ఆడిట్ శాఖ: అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు మరియు జిల్లా ఆడిట్ ఆఫీసర్లు.
సచివాలయ శాఖ: సెక్షన్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ సెక్రటరీలు. మున్సిపల్ కమిషనర్ / అదనపు కమిషనర్ (గ్రేడ్ III నుండి సెలక్షన్ గ్రేడ్) పోస్టుకు అనుగుణంగా జీతభత్యాలు ఉన్న అధికారులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. అది కూడా కేవలం పరిపాలనా అవసరాల సమయంలో మరియు శాఖలో అర్హతగల అభ్యర్థులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే డిప్యుటేషన్ అనుమతించబడుతుంది.
పాలనా ప్రమాణాలను పెంపొందించడానికి, డిప్యుటేషన్ ప్రక్రియకు ఈ క్రింది ముందస్తు అర్హతలు తప్పనిసరి ప్రస్తుత శాఖలో కనీసం ఐదు సంవత్సరాల సేవ మరియు ప్రొబేషన్ పూర్తి చేసి ఉండాలి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. తిశిశిలీది నిర్వహించిన అకౌంట్స్ టెస్ట్ ఫర్ లోకల్ బాడీస్ పార్ట్I, II విజయవంతంగా పూర్తి చేసి ఉండాలి. విజిలెన్స్ అధికారుల నుండి క్లియరెన్స్ మరియు ప్రస్తుత శాఖ నుండి సమ్మతి పొందాలి.
**తప్పనిసరి శిక్షణ కార్యక్రమం:** ఇది ఒక వినూత్న కార్యక్రమం. డిప్యుటేషన్ ప్రాతిపదికన పోస్టింగ్ ఇచ్చిన తర్వాత విధుల్లో చేరడానికి ముందు అన్ని అధికారుల కోసం 30 రోజుల నిర్మాణాత్మక శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ శిక్షణలో భాగంగా, కింది సంస్థలు/విభాగాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయి: కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కార్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్. ఇంజనీర్‌ఇన్‌చీఫ్ (పబ్లిక్ హెల్త్). ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 2 రోజులు.
ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బిల్డింగ్ కార్పొరేషన్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ .మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ పట్టణ స్థానిక సంస్థలలో ఆచరణాత్మక శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణ డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులకు పట్టణ పాలన, ప్రణాళిక, నిధుల సేకరణ, సేవల పంపిణీ మరియు నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లపై సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్‌లోని అధికారుల వృత్తి ప్రయోజనాలను పరిరక్షించడానికి, మున్సిపల్ కమిషనర్ పోస్టులకు డిప్యుటేషన్ ఆధారిత నియామకాలపై ప్రభుత్వం పరిమితినివిధించింది. డిప్యుటేషన్లు కచ్చితంగా తాత్కాలికంగా మరియు రద్దు చేయదగినవిగా ఉంటాయి.
అర్హతగల డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు పదోన్నతి, బదిలీ లేదా ప్రత్యక్ష నియామకం ద్వారా అందుబాటులోకి రాగానే, డిప్యుటేషన్‌పై ఉన్న అధికారులను వారి మూల శాఖకు తిరిగి పంపుతారు. డిప్యుటేషన్‌పై భర్తీ చేయబడిన ఖాళీలను భవిష్యత్తు నియామక ప్రణాళికలో పరిగణనలోకి తీసుకుంటారు, తద్వారా డిపార్ట్‌మెంటల్ పదోన్నతులు మరియు నియామకాలకు ఆటంకం కలగకుండా చూస్తారు.
సంస్కరణ ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ పాలనను నిర్వహించే విధానంలో ఒక నమూనా మార్పును సూచిస్తుంది. అర్హత మరియు శిక్షణ పొందిన అధికారులను మాత్రమే మున్సిపల్ నాయకత్వ పదవులలో నియమించడం ద్వారా, ప్రభుత్వం అన్ని గ్రేడ్‌ల మున్సిపాలిటీలు, నగర పంచాయతీల నుండి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీల వరకు - జవాబుదారీతనం, ప్రతిస్పందన మరియు సేవా నైపుణ్యాన్నిప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందని సురేష్ కుమార్ పేర్కొన్నారు.
వృత్తిపరంగా నిర్వహించబడే పట్టణ స్థానిక సంస్థల ద్వారా మెరుగైన పౌర సేవలను అందించడానికి మా నిబద్ధతను ఈ సంస్కరణ తెలియజేస్తుంది. ఈ మార్గదర్శకాలు డిప్యుటేషన్ ప్రక్రియకు ఎక్కువపారదర్శకత, సామర్థం మరియు జవాబుదారీతనాన్నితీసుకువస్తాయి" అని మున్సిపల్ పరిపాలనపట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ అన్నారు. ఈ మార్గదర్శకాలను తక్షణమే అమలు చేయాలని భవిష్యత్ డిప్యుటేషన్లన్నీ కొత్త నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు.

# వేణు, నవీన్‌పై సస్పెన్షన్ వేటు

>> అదేవిధంగా ఆమె భర్త పార్టీ బి బ్లాక్ కన్వీనర్ సిఎన్పి నాగరాజు పై వేటు పడింది. వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న దీపికా వేణురెడ్డికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణలపై ఈ చర్య తీసుకుంది. దీపికా వేణు రెడ్డి పై కొందరు నాయకులు కొంతకాలంగా అంతర్గతంగా వ్యూహం పన్నుతూ అసంతృప్తులను కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నట్టు అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్ ఒకవైపు, మరోవైపు మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి వేడుకలను వేరుగా నిర్వహించారు. అదే రోజు దీపిక వేణురెడ్డి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న పార్లమెంట్ పార్టీ పరిశీలకులు రమేష్ రెడ్డి కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నియామవళిని ఉల్లంఘిస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై పార్టీ చర్యలు తీసుకుంటుందని ఆ రోజే ఆయన వార్నింగ్ ఇచ్చారు.

## సమస్యలు పరిష్కరిస్తా..

>> గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్‌ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపిస్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఎపిఐఐసి ఇండస్ట్రియల్ కారిడార్‌కోసం2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించారు. రోజు కూలీగా జీవనం సాగించే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

17-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
సప్తమి రా.7.07
రేవతి రా.3.38
వర్జ్యం : రా.10.27-11.57
దు.ఉ.10.04-10.56, 2) మ.3.16-4.08
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహ కరంగా వుంటాయి. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్ల భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** సంఘంలో గౌరవం పొందుతారు. కళలు, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారు సన్మాన యోగాలు పొందుతారు.

**కర్కాటకం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. సోదరుల నుండి ఆస్తిలాభాలు పొందుతారు.

**సింహం:** వాహనాలు, ఆరోగ్య విషయాలలో కాస్త మెలకువ అవసరం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు పొందుతారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** అందరిని ఆకట్టుకుని, ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**కుంభం:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**మీనం :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'సాస్కి' కింద ఎపికి అదనంగా 10 వేల కోట్లు ఇవ్వండి

## రాష్ట్ర ఆర్థికపురోభివృద్ధికి సహకరించండి

## కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన సిఎం చంద్రబాబు



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఆర్థికంగా పురో భివృద్ధి సాధించేందుకు సహకరించాలని సిఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి వినతి పత్రం సమర్పిం చారు. సాస్కి కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండోరోజు ఢిల్లీపర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికు ఆర్థిక లోటును ఎదుర్కొంటుందని నిర్మలమ్మ దృష్టి చంద్రబాబు తీసుకుని వచ్చారు., 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఎపి ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజనకారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. ఇదే సందర్భంలో అమరావతి,పోలవరం నిర్మాణానికి సహకరిస్తుందన్నందుకు సీతారామన్‌కు సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెకు ఎపి ప్రభుత్వం తరపున అరకు కాఫీ,గణపతి ప్రతిమను కానుకగా అందజేపారు
అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించినట్టు వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబు అరాచకాలకు వడ్డీతో చెల్లిస్తాం

>> మాట వినని పోలీసుల పరిస్థితి. రాష్ట్రంలో ఎంతటి దుర్మార్గపు పాలన నడుస్తోందని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. కేవలం తన మోచేతి నీళ్లు తాగే అధికారులను మాత్రమే పెట్టుకుని వారిని అవినీతిలో భాగస్వాములను చేసుకుంటున్నారు.
ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా? అని అన్నారు. తాడిపత్రిలో ఓ మాజీ ఎమ్మెల్యే (కేతిరెడ్డి పెద్దారెడ్డి) తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించారని, బీహార్‌లో ఉన్నామా? ఆటవిక రాజ్యంలో ఉన్నామా? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా? అని అడిగారు. చంద్రబాబు భజన పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. గుడివాడలో దాడిని రాష్ట్రం మొత్తం చూసిందని, మహిళా జెడ్పీ చైర్‌పర్సన్‌పై దాడి చేశారని, బిసి మహిళ ఉప్పాల హారికపై దాడి దుర్మార్గం అని ధ్వజమెత్తారు. తన సోదరి హారిక మీద టిడిపి సైకోలు దాడి చేశారని ఆరోపించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటే.. పోలీసుల సమక్షంలో ఇది జరిగింది అని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. ఒక బిసి మహిళకు ఆత్మగౌరవం లేదా ?.. ఇంతమంది సైకోలుగా, శాడిస్టులుగా ప్రవర్తిస్తారా ? అని ప్రశ్నించారు. హారికను అనకూడని మాటలు అన్నారనీ, మళ్లీ మహానటి అంటూ ఆమెనే ఎద్దేవా చేస్తున్నారనీ నిప్పులు చెరిగారు. దానవీరశూరకర్ణ కంటే గొప్పగా నటించేంది చంద్రబాబేనన్నారు. స్పష్టంగా ఆధారాలు ఉంటే ఎంత మంది మీద కేసు పెట్టారు? అని అడిగారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా? అని అడిగారు." చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా?" అని జగన్ ప్రశ్నలు సంధించారు.


# పెట్టుబడులు ఆకర్షించాం..

>> కలో టాస్క్‌ఫోర్సు పలు సూచనలను చేసింది. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్సు నివేదిక స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 చంద్రబాబు టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఇప్పటి రోజుల్లో సాంకేతిక అనేది గేమ్ చేంజర్ అన్నారు. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటుంది. రాష్ట్రంలో ఆగస్టు15 నుంచి వాట్సాప్‌లో మరిన్ని పౌరసేవలు అందుబాటులోకి వస్తాయి. కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతామన్నారు. ఏపీలో చాలా అవకాశాలు ఉన్నాయి. విజయవాడ, విశాఖ, తిరుపతి వ్యాపారానికి అనుకూల నగరాలు అన్నారు. విశాఖకు గూగుల్ రాబోతుంది, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-పాలసీ తీసుకొచ్చాం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయని ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పని చేస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులు వచ్చేలా పాలసీలు తెస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ ఇండస్ట్రీస్, ఏరో స్పేస్ రంగాలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి. అలాగే విశాఖ కేంద్రంగా సీ కేబుల్ వేయనున్నారు. సింగపూర్‌విశాఖకు సీకేబుల్ వేస్తున్నారు. ఇక ఈ ప్రాంతంలో కెమికల్, ఫార్మా, టూరిజం, స్టీల్‌కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉంటుంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు అవకాశం ఉంటుంది. అమరావతి, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎఐ, క్వాంటం వ్యాలీ.. ఇన్నోవేషన్స్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీకు అనువైన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టండి. రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయండి.. మీరు అభివృద్ధి చెందండి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వానికి సంపద సృష్టి మీద్వారా జరుగుతుంది. ఆసంపదను పేదలకు సంక్షేమ రూపంలోఅందిస్తాం. ప్రభుత్వాధినేతగా పేదరికంలేని సమాజాన్ని భావితరాలకు అందించడం నాముందున్న ఏకైక లక్ష్యం"అని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకుని ఐటీని ప్రమోట్ చేశానని.. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఎఐ వంటి రంగాలపై ఫోకస్ పెట్టానని సీఎం చంద్రబాబు వివరించారు. గతంలో ఐటీ కేంద్రంగా అభివృద్ధి ఆలోచనలు చేసేవాళ్లం.. ఇప్పుడు క్వాంటం వ్యాలీ మీద ఫోకస్ పెడుతున్నాం. టెక్నాలజీ ద్వారా సామాన్యునికి కూడా సేవలు అందించడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. టెక్నాలజీతో నేరాలను కట్టడి చేయవచ్చు. మన ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి టెక్నాలజీని ఉపయోగించుకోవచ్చు. ప్రజారోగ్యం విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషనుతో కలిసి పనిచేస్తున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై కసరత్తు చేస్తున్నాం. ఈ విషయంలో ఏపీని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నాం. డేటా లింక్ చేస్తున్నాం. దాదాపు 50 అంశాలకు సంబంధించిన విషయాల్లో డేటాను పూర్తి స్థాయిలో అందుబాటులోకి ఉంచుకునేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నాం. ఆ మేరకు రియల్ టైంలో సేవలు.. నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది టెక్నాలజీని వినియోగించుకుని ఏడాది కాలంలో ఆన్ లైన్ సేవలు అందిస్తున్నాం. అపోహ ఒకప్పుడు ఉండేది. గతంలో పారిశ్రామిక సదస్సుల్లో కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎవ్వరూ పాల్గొనే వారు కాదు. దావోస్ పెట్టుబడుల సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిని నేనే. గతంలో ఎవ్వరూ విజన్ డాక్యుమెంట్లు రూపొందించేవారు కాదు. నేను 2020 విజన్ డాక్యుమెంట్ రూపొందించాను. విజన్ 2020 నిజమైంది. ఇప్పుడు రూపొందించిన 2047 విజన్ కూడా కచ్చితంగా సక్సెస్ అయి తీరుతుంది. నేను నిర్మించిన సైబరాబాద్ సిటీని బిల్ క్లింటన్ ప్రారంభించారు. ఇప్పుడు అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నాం. ఇది భవిష్యత్ నగరం. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో దేశం ఆర్థికంగా పరుగులు పెడుతోందన్నారు.

# వరుణుడి ఛత్రంలో

## పుష్పపల్లకిలో పరమాత్ముడు

**తిరుమల,జూలై 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఆణివార ఆస్థానంరోజు బుధవారం సాయంత్రం వరుణదేవుడు పలకరింపుతో భారీ వర్షంలో పరమాత్ముడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్పపల్లని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. ఆద్యంతం పుష్పపల్లకిసేవ మొదలైనప్పటినుండి ముగిసేవరకు వర్షం కురవడం విశేషం. సాక్షాత్తు భగవంతుడు వేసవితాపం నుండి సేదదీరినట్లు వర్షం కురవడం భక్తులను పులకింపజేసింది. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి పూలంటే మహాప్రీతి. అందుకే ప్రతి గురువారం మధ్యాహ్నం మూలవిరాట్టుకు పూలంగిసేవ వైభవంగా నిర్వహిస్తారు.ఇప్పుడు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరునికి ఆణివార ఆస్థానం రోజు సాయంత్రం పుష్పప్రియుడు మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి పుష్పపల్లకిపై ఊరేగాడు. తిరుమలగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయంలోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. సువాసనలు వెదజల్లే పుష్పపల్లకిని వాహనంగా చేసుకుని భగవంతుడు ఆపదమొక్కులవాడుభక్తులను ముగ్ధమనోహరుల్ని చేశాడు. వాహనమండపం వద్ద నుండి సాయంత్రం 6గంటలకు జోరువానలోనే మొదలైన పుష్పపల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో



ఊరేగింది. దాతలు ఇచ్చిన సహకారంతో తమిళనాడుచెన్నై,బెంగుళూరు ప్రాంతాలనుండి పంపిన పలురకాల సువాసనల పుష్పాలతో పుష్పపల్లకిని అందంగా తయారుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజియ్యంగారు,చిన్నజియ్యంగారు. ,టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డు సభ్యులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు. పుష్పపల్లకిని సకల దేవతాస్వరూపాలతో రూపొందించారు.



# డిజిటల్ స్క్రీన్ల ద్వారా శ్రీవాణి టిక్కెట్ల సమాచారం

- సౌకర్యవంతంగా క్యూలైన్లు ఏర్పాటు
- టిటిడి ఇఒ,అదనపు ఇఒ

**తిరుమల, జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఆఫ్‌లైన్‌లోరోజువారీగా జారీచేసే శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల సమాచారాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలిసేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు.శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కేంద్రంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈ కౌంటర్‌ల వద్ద ఉదయం నుండి భక్తులు వేచి ఉంటారు కావున ఇబ్బంది పడకుండా టీ,కాఫీ, పాలు,తాగునీరు, అల్పాహారం పంపిణీ చేయాలని సూచించారు. తిరుమలలో శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కార్యాలయం కౌంటర్లను బుధవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో కలసి తనిఖీ చేశారు. ఇక్కడ అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 22వతేదీ నుండి ఈ కౌంటర్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. అక్కడ నుండి ఏఎన్‌సి,హెచ్‌విసి విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, డిఇ చంద్రశేఖర్, ఇఇ సుబ్రమణ్యం,ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యుడికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

- ఢిల్లీలో కేంద్రమంత్రి ప్రదానం



**తిరుపతి,జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి చెందిన ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ భాస్కర్‌రావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లబించింది. ఈ అవార్డును 14వతేదీ న్యూఢిల్లీలో కేంద్ర ఆయుష్‌శాఖమంత్రి ప్రతాప్‌రావు జావేద్ నుండి అందుకున్నారు. గత 35సంవత్సరాలుగా ఆయన ఆర్స మొలలు, ఫిస్టులాలు క్షామసూత్ర విధానం ద్వారా దాదాపు 15వేలకుపైగా శస్త్రచికిత్సలు చేశారు. డాక్టర్ భాస్కర్‌రావు ఆంగ్లంలో రాసిన ఐదు ఆయుర్వేదం పుస్తకాలు ప్రజా బాహుళ్యంపొందాయి. వెయ్యికిపైగా జాతీయఅంతర్జాతీయ సమ్మేళ్ళనాల్లో పాల్గొని ఆయుర్వేదంపై పరిశోధన పత్రాలను సమర్పించారు.

## నడకమార్గంలో అవ్వాచారికోనలో దూకిన ఓ భక్తుడు

- కాపాడి పైకితెచ్చిన భద్రత సిబ్బంది

**తిరుమల,జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** కాలినడకన తిరుమలకు వచ్చే అలిపిరి మార్గంలో మొదటిఘాట్‌రోడ్డుప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఓ భక్తుడు అవ్వాచారికోన లోయలోనికి అచేతనంగా దూకేశాడు. అసలు అతను ఎందుకు అలా దూకాడు, కారణం తెలియకున్నా వెంటనే కాలినడకన వస్తున్న తోటి భక్తులు గమనించి అక్కడి భద్రత సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన విజిలెన్స్ సిబ్బంది, అగ్నిమాపక, అటవీశాఖ సిబ్బంది అవ్వాచారికోనలోయలోనికి త్రాళ్ళతో దిగి అడవిలో పడివున్న అతనిని అతికష్టంపై పైకి లాక్కువచ్చారు. దూకేసిన అతడ్ని త్రాళ్ళసాయంతో సురక్షితంగా తీసుకువచ్చి తదుపరి చికిత్సకోసం తిరుమల అశ్వనీ ఆస్పత్రికి తరలించారు. ప్రాధమిక చికిత్స అందించారు.

# పట్టణ ఎస్‌హెచ్‌జిలకు ఆడిట్ నిర్వహణ

- 'స్టార్ రేటింగ్' పొందిన వాటికి రూ.2 కోట్ల వరకూ రుణాలు

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ)కు ఆడిట్ నిర్వహించనున్నారు. వాటి పనితీరు ఆధారంగా 'స్టార్ రేటింగ్' ఇచ్చి బ్యాంకుల ద్వారా రూ.2 కోట్ల వరకు రుణం అందిస్తారు. ఫలితంగా ఎస్‌హెచ్‌జీలు స్వయం ఉపాధి రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. విశాఖపట్నం, విజయవాడ,తిరుపతిలో ఇప్పటికే ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఇప్పుడు దీన్ని మరో 14 నగరాలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థల్లో 2.47 లక్షల స్వయం సహాయక సంఘాలున్నాయి. వీటిలో 22 లక్షల మంది సభ్యులు ఉన్నారు. సంఘాల అధ్వర్యంలో స్వయం ఉపాధి కొత్త యూనిట్ల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణకు బ్యాంకుల నుంచి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఏటా కోట్ల రూపాయల రుణాలు అందిస్తోంది. ఈ విషయంలో ఇప్పటి వరకు సరైన విధానం లేని కారణంగా రుణాలు దుర్వినియోగం అవుతున్నాయన్న విమర్శలూ ఉన్నాయి. వీటిని అధిగమించే క్రమంలో సంఘాల పనితీరుపై ఆటిట్ నిర్వహించి రేటింగ్ ఆధారంగా రుణాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఎన్‌హెచ్-16పై ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్

## రూ.46.49 కోట్లతో టెండర్లు

**విజయవాడ,జులై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి-16 నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు సాగించేందుకు వీలుగా ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్ నిర్మాణానికి జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) శ్రీకారం చుట్టింది. సవరవిల్లికి సమీపంలో విమానాశ్రయ రహదారి కలిసేచోట ఈ నిర్మాణాన్ని చేపట్టేందుకు టెండర్లు ఆహ్వానించింది. దీనిని ఈపీసీ విధానంలో రూ.46.49 కోట్ల అంచనా విలువతో నిర్మించనున్నారు. బిడ్లు దాఖలు చేసేందుకు సెప్టెంబరు ఒకటి వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబరు 2న టెండర్లు తెవం నున్నారు. బిడ్లు ఖరారయ్యాక 8 నెలల్లో గుత్తేదారు నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

# తిరుమల సమాచారం

## ఆణివార ఆస్థానాన 'లచ్చన' తాళపు చెవి గుత్తి

- 'రూపాయి' హారతి చందనం, తాంబూలం, శఠారి మర్యాద



**తిరుమల, జూలై 16ప్రభాతవార ప్రతినిధి:** ఆపదమొక్కులవాడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం రోజు బుధవారం ఉదయం పెద్దజీయర్,చిన్నజీయర్,టిటిడి ఇఒ చేతులకు "లచ్చన"తాళపు చెవిగుత్తిని వరుసక్రమంగాలో కుడి చేతికి తగిలించారు. "రూపాయి" హారతి చందనం, తాంబూలం,తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం తాళపు చెవిగుత్తిని మూలవిరాట్టు వేంకటేశ్వరస్వామి పాదాలచెంత ఉచడంతో ఆస్థానం ముగిసింది. అంతకుముందు బుధవారం ఉదయం ఆనందనిలయంలోని బంగారువాకిలిలో ఘంటామండపంలో ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సర్వభూపాల వాహనంలో శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్పస్వామి గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేశారు. మరోపీఠంపై స్వామివారి సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపుచేశారు. మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు నివేదించారు. స్వామివారిద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి ఏడుకొండలస్వామినే "నిత్యైశ్వర్యోభవ:"అని ఆశీర్వదించారు. వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు జరిగే తిరుమల వెంకన్న ఆలయంలో ఆణివార ఆస్థానం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతిరోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరిరోజు నిర్వహించే కొలువును ఆణివార ఆస్థానంగా పురాణాల్లో పేర్కొన్నారు. పూర్వం మహంతులు ఆలయ పరిపాలనను స్వీకరించిన రోజు కాడంతో టిటిడి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యాయని శాసనాలద్వారా తెలుస్తోంది,. టిటిడి ధర్మకర్తలమండలి ఏర్పడిన తరువాత మార్చినెలకు బడ్జెట్ రూపకల్పన మారింది. ఈ ఆస్థానం సందర్భంగా పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్దపట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ భక్తితో ఆలయంలోనికి చేరుకున్నారు. నాలుగు పట్టువస్త్రాలు వెంకన్న మూలవిరాట్టుకు, ఒకటి మలయప్పస్వామికి, మరొకటి విశ్వక్సేనులవారికి అలంకరించారు. కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామల రావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డు సభ్యులు భాను ప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, నరేశ్‌కుమార్, శాంతారాం, జానకిదేవి, మహేందర్‌రెడ్డి, సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ బోయిన వెంకట రమణ మూర్తి, తండ్రి: శ్రీ అప్పల స్వామి, డోర్ నెం.# 2-1471, ఏకాంబేశ్వర గుడి వీధి, ఉదయపురం గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా. వేరొక చిరునామా: శ్రీ బోయిన వెంకట రమణ మూర్తి, తండ్రి : శ్రీ అప్పల స్వామి, సమీప డి.నెం.21-2/40, వార్డు నెం.21, ఏకాంబేశ్వర గుడి వీధి, ఉదయపురం గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.01-06-2018న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.01-06-2018 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.15,93,204/- (అక్షరాల పదిహేను లక్షల తొంభై మూడు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.02.06.2018 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.03.08.2018న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 09-08-2018న (ఈనాడు : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు డెక్కన్ క్రానికల్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.01-06-2018 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

సేల్ డీడ్ నెం.2295/2014, తేది.30.07.2014, కాశీబుగ్గ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ బోయిన వెంకట రమణ మూర్తి, తండ్రి : శ్రీ అప్పల స్వామి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, ఉదయపురం గ్రామం, ఏకాంబేశ్వర గుడి వీధి, వార్డు నెం.21, సమీప డోర్ నెం.21-2-840, సర్వే నెం.310/6 లోని 106.66 చ॥గ॥ల స్థలం అందు నిర్మించిన క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ బోయిన వెంకట రమణ మూర్తి, తండ్రి: అప్పలస్వామి గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.2295/2014, తేది.30.07.2014 ప్రకారం) హద్దులు: తూర్పు: బోయిన కృష్ణారావు గారి ఇల్లు, పడమర: మల్లా రాఘవులు గారి స్థలం, దక్షిణం: మల్లా వేణు గోపాల్ గారి ఇల్లు, ఉత్తరం: వీధి రోడ్డు.

తేది: 09-07-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం

- ఇంటర్న్‌షిప్‌లో 20 క్రెడిట్ల నుండి నాలుగు క్రెడిట్లకు తగ్గింపు

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానం అమలుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఉన్న సింగిల్ మేజర్‌లో కొన్ని మార్పులు చేసింది. సింగిల్ మేనేజర్ సబ్జెక్టుకు ప్రస్తుతం 60 క్రెడిట్లు ఉండగా...దీన్ని మేజర్ కోర్,ఎలెక్టివ్‌గా పేర్కొంటూ 60 క్రెడిట్లు కేటాయించింది. మూడేళ్ళ డిగ్రీలో ప్రస్తుతం 136 క్రెడిట్లు ఉండగా...దీన్ని 126 క్రెడిట్లకు కుందించింది. మూడేళ్ళలో 10 నెలల ఇటర్న్‌షిప్‌నకు 20 క్రెడిట్లు ఉండగా...వాటిని నాలుగు క్రెడిట్లకు తగ్గించింది.ప్రస్తుతం మొదటి ఏడాది వేసవి సెలవుల్లో రెండు నెలల కమ్యూనిటీ ప్రాజెక్ట్ వర్క్,రెండో ఏడాది సెలవుల్లో రెండు నెలల స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్‌నకు నాలుగేసి చొప్పున మొత్తం 8 క్రెడిట్లు ఇస్తున్నారు. మూడో ఏడాది సెమిస్టర్ ఇంటర్న్‌షిప్‌నకు 12 క్రెడిట్లు ఉన్నాయి. ఇప్పుడు దీని వెయిటేజి నాలుగు క్రెడిట్లకు తగ్గించారు. మేజర్ కోర్ సబ్జెక్టుకు 44 క్రెడిట్లు,మేజర్ ఎలెక్టివ్‌కు 16 క్రెడిట్ల చొప్పున కేటాయించింది. మూడు సెమిస్టర్ల పాటు ఆంగ్లం,మాతృభాష సబ్జెక్టులు ఉంటాయి. వీటికి సెమిస్టర్‌కు మూడు క్రెడిట్ల చొప్పున 18 క్రెడిట్లు కేటాయించింది. ప్రస్తుతం నాలుగేళ్ళ డిగ్రీ అమలెఓల్ల ఉండగా..మూడో ఏడాదిలో బయటకు వెళ్ళే ఐచ్చికం ఉంది. ప్రస్తుతం జారీ చేసిన క్రెడిట్ ప్రేమ్‌లో మూడేళ్ళ డిగ్రీ మాత్రమే ఉంది. నాలుగో ఏడాది ఉంటుందా? లేదా అనే దానిపై కొంత సందిగ్ధత నెలకొంది.

# రామాయపట్నం పోర్టు నిర్మాణ గడువు పెంపు

- ప్రతిపాదనపై మంత్రివర్గ ఉపసంఘం
- డ్రాఫ్ట్ పెంపు అంశంపైనా సిఫార్సులు చేయనున్న కమిటీ

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రామాయపట్నం పోర్టు తొలి దశ నిర్మాణ గడువు పెంపు,పోర్టు డ్రాఫ్టని 16 మీటర్ల నుంచి 18.5 మీటర్లకు పెంపు ప్రతిపాదనల్ని పరిశీలించి సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి,పర్యాటక శాఖ మంత్రి కందుల దర్గేష్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. రామాయపట్నం పోర్టు పనుల్ని నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ (ఎన్ఈసీఎల్),అరబిందో రియల్టీ లిమిటెడ్ సంస్థల భాగస్వామ్యంతో ఏర్పడిన సంస్థ(జేవీ) దక్కించుకుంది.మొదట నిర్దేశించిన గడువు ప్రకారం రూ.4,929.39 కోట్లతో చేపట్టే తొలి దశ పనుల్ని 2025 జూన్ 23కు పూర్తి చేయాలి. కానీ పనులు నిలిచిపోవడం,గుత్తేదారు సంస్థకు భూమి అప్పగించడంలో జాప్యం,ఇతర అంశాల్ని పరిగణనలోకి తీసుకొని గడువు పొడిగించాలని ఈ నెల నాలుగో తేదీన జరిగిన ఈపీసీ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దాని ఆధారంగా 2026 ఏప్రిల్ 27వ తేదీ వరకు గడువు పొడిగించాలని ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ ప్రభుత్వానికి లేఖ రాశారు. మరో పక్క పోర్టు లోకి కేప్ సైజ్,సూపర్ కేప్ సైజ్ నౌకలు వచ్చేందుకు వీలుగా ప్రతిపాదిత డ్రాఫ్టని 16 మీటర్ల నుంచి 18.5 మీటర్లకు పెంచేందుకు అనుమతివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీని కోసం అప్రోచ్ ఛానల్,బెర్త్ పాకెట్స్‌లో అదనపు డ్రెడ్జింగ్,ప్రతిపాదిత బ్యాకప్ యార్డ్ వరకు అదనపు రైల్వే లైన్ల నిర్మాణం,కార్గో నిల్వ,ట్రక్‌ల రాకపోకలు,

మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాల కోసం బ్యాకప్ యార్డ్ సదుపాయాల అభివృద్ధి,అదనపు రోడ్డు కనెక్టివిటీ,పోర్టు లోపల అంతర్గత రోడ్డు కనెక్టివిటీ వంటి పనులు చేపట్టాల్సి ఉంటుందని, దానికి అవసరమైన మార్గదర్శనం చేయాలని మారిటైమ్ బోర్డు సీఈఓ ప్రభుత్వాన్ని కోరారు. దానిపై ప్రభుత్వం మంత్రుల కమిటీని నియమించింది. వీలైనంత త్వరగా నివేదిక అందచేయాలని సూచించింది.

# విజయవాడలో జంట హత్యలు

- రద్దీ రోడ్డులో కలకలం

**విజయవాడ క్రైం,జులై 16,ప్రభాతవార్త** బెజవాడలో రద్దీ రోడ్డులో బుధవారం జరిగిన జంట హత్యలు నగరవ్యాప్తంగా కలకలం రేపాయి. ఒకే రూంలో ఉన్న ముగ్గురిలో ఒకరు ఇద్దరిపై కత్తితో దాడి చేయడంతో ఆ ఇద్దరు అశువులు బాసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లాకు చెందిన ఎం.రాజు,గాదె వెంకట్రావులు క్యాటరింగ్ పనుల నిమిత్తం నగరానికి వచ్చారు. వీరు అన్నపూర్ణ థియేటర్‌కు సమీపంలోని గదుల్లో అద్దెకు ఉంటున్నారు. వీరితో పాటు జమ్ము కిషోర్ కూడ వీరితో పాటే రూంలో ఉంటూ క్యాటరింగ్ పనిని వారితో పాటు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం రూంలో మద్యం సేవించిన ముగ్గురికి మధ్య స్వల్ప వివాదాన్ని పురస్కరించుకొని తాగిన మత్తులో చిల్లర డబ్బుల నిమిత్తం వీరి మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తిన నేపథ్యంలో వీరితో జమ్ము కిషోర్‌తో ఘర్షణ పడ్డారు.ఈ నేపథ్యంలో జమ్ము కిషోర్ కత్తితో ఇరువురిపై దాడి చేయడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు.అయితే వీరిలో జమ్ము కిషోర్‌కి నగరం లోని ఒక పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటు ఉన్నట్లు సమాచారం ఉందని దీనిపై వివరాలు సేకరిస్తున్నామని సిఐ తెలిపారు.సమాచారం మేరకు గవర్నర్‌పేట పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు నమోదు చేసుకొని కేసు నమోదు చేశారు. హత్యకు గల కారణాల గురించి కూలంకుషంగా దర్యాప్తు జరుపుతున్నట్లు గవర్నర్‌పేట సిఐ తెలిపారు.

# ఒక టూర్ చేస్తే మూడు ప్రాణాలు బలి

- రచ్చబండలో జగన్ పై మంత్రి ఫైర్ - జై బాలయ్య నినాదాలు



రచ్చబండలో ప్రసంగిస్తున్న మంత్రి సత్యప్రసాద్

**హిందూపురం జూలై 16 ప్రభాతవార్త** 11 నాయకుడు టూర్ చేస్తే మూడు ప్రాణాలు పోతాయని.. అమాయకులపై కారును తొక్కించుకుంటూ పోతాడని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ అనగాని సత్యప్రసాద్ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఘాటుగా విమర్శించారు. హిందూపురం నియోజకవర్గం లోని చిలమత్తూర్, లేపాక్షి మండలాల్లో మంత్రి బుధవారం పర్యటించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ నేతృత్వంలో బిసిలమానేపల్లి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో వెళ్లి తన అనుచరులతో వాటిని తొక్కి వేశారని, మామిడి రైతును తమ ప్రభుత్వం ఆదుకున్నప్పటికీ సీజన్ ముగిసే సమయంలో వచ్చి యువకులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని జగన్ పై ధ్వజమెత్తారు. అతని పాలన ఉగ్రవాదం తలపించిందని ఆరోపించారు. అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని చురకలు అంటించారు. అతని ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని 40ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీలన్నీ త మ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. వెనుకబడిన హిందూపురం ప్రాంతాన్ని నందమూరి తారక రామారావు ఎంపిక చేసుకొని ఇక్కడ ప్రాతినిథ్యం వహించారని ఆయన కుమారులు కూడా ఇక్కడ ప్రాతినిథ్యం వహిస్తూ పారిశ్రామికంగా, విద్యారంగం ఇలా అనేక అంశాల్లో ఎక్కడా లేని రీతిలో హిందూపురాన్ని నెంబర్ వన్ చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో హిందూపురం ఎంపీగా పని చేసిన వ్యక్తి కియా పరిశ్రమకు వెళ్లి ఏ విధంగా బెదిరింపులకు పాల్పడ్డారో అందరికీ తెలిసిందేనని ఇంకా అతని గురించి చెప్పాలంటే ఎన్నో ఉన్నాయని పరోక్షంగా గోరంట్ల మాధవ్ ను ఉద్దేశించి విమర్శించారు. సమావేశం అనంతరం జై బాలయ్య అంటూ మంత్రి నినాదాలు చేశారు. అంతకుముందు చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లిలో మంత్రి, ఎంపీ తదితరులు ఇంటింటా తిరుగుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బ్రోచర్లను ప్రజలకు అందజేస్తూ పథకాలు సరిగా అందుతున్నాయా.. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. సమావేశంలో ఎంపీ పార్థసారథి, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజన ప్ప ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేష్ పాత్ర లేదు

## డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడి

**ప్రొద్దుటూరు జూలై 16 ప్రభాతవార్త** జమ్మల మడుగు నియోజకవర్గంలోని గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేష్ పాత్ర లేదని కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించారు. బుధవారం వైష్ణవి హత్య జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రియుడి లోకేష్ తో బైక్ లో గండికోటకు వచ్చిన వైష్ణవి, సీసీ ఫుటేజీ రికార్డు సమయం నుండి రెండు గంటల వ్యవధిలోనే ప్రియుడు లోకేష్ గండికోట నుండి ఒంటరిగా బయటకు వెళ్ళాడని, ఈ హత్య లో ప్రియుడి పాత్ర లేదని రాష్ట్ర డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడించారు. వైష్ణవి హత్య కేసును అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని, బుధవారం మధ్యాహ్నం తాము అనుమానిస్తున్నట్లుగానే ఆధారాలు కనుగొన్నామని, విచారణను మరింత వేగవంతం చేసి వివరాలు మీడియాకు వెల్లడిస్తారన్నారు.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.

రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది. చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లక్ష్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.

ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNPALLAP-07220025909 | 1. గురునాథరావు లాడి (రుణగ్రహీత) 2. సంధ్య అంబటి (సహ-రుణగ్రహీత) | రూ.3,22,160/- (రూపాయలు మూడు లక్షల ఇరవై రెండు వేల ఒక వంద అరవై మాత్రమే) తేదీ: 18-ఏప్రిల్-2025 | 14-07-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : శ్రీకాకుళం జిల్లా, కాశీ బుగ్గ సబ్ డివిజన్, వజ్రపు కొత్తూరు మండలం, అనంతగిరి గ్రామ పంచాయతీ, అనంతగిరి రెవెన్యూ గ్రామంలో ఉన్న S.C.No 1327270011000387, కొత్త Asst. నం.130, పాత Asst. నం.224, ఇ.నం.1-203 కలిగి, సర్వే నం.303లో పార్ట్ క్రింద కవర్, 35.83 చ.గ. లేదా 30.1 చ.మీ. యొక్క విస్తీర్ణం కొరకు ఖాళీ స్థలంలో నిర్మించబడిన 322.5 చ.అ. కొలత R.C.C స్లాబ్ ఇల్లు కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. మరియు దిగువ సరిహద్దులు: తూర్పు: ఉరిటి రాజన్న యొక్క స్లాబ్ ఇల్లు, పడమర: జనపన తేజశ్వరరావు యొక్క గోడౌన్, ఉత్తరం: C.C రోడ్, దక్షిణం: మామిడి వందన యొక్క స్లాబ్ ఇల్లు కొలత (ఖాళీ స్థలం & స్లాబ్ ఇల్లు కొరకు) తూర్పు నుంచి పడమర: 7.6 అ. లేదా 2.287 మీ. ఉత్తరం నుంచి దక్షిణం: 43 అ. లేదా 13.11 మీ.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNSRKLAP-06210017286 | 1. రమణయ్య గొర్లె (రుణగ్రహీత) 2. తెరిస్సా గొర్లె (సహ-రుణగ్రహీత) | రూ.3,91,281/- (రూపాయలు మూడు లక్షల తొంభై ఒక్క వేల రెండు వందల ఎనభై ఒక్కటి మాత్రమే) తేదీ: 18-జనవరి-2024 | 14-07-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : శ్రీకాకుళం, నరసన్నపేట సబ్ డివిజన్, పోలాక్ మండలం, దీర్గాసి పంచాయతీ, దీర్గాసి రెవెన్యూ గ్రామం, పశ్చిమవారి వీధికు తూర్పు వైపు ఉన్న S.C నం. As. 044/2017, ఇ.నం.1-34, సర్వే నం.92/10లో పార్ట్ క్రింద కవర్, ఉత్తరం నుంచి దక్షిణం: 12.50 అ.) మరియు 18 అ. (తూర్పు నుంచి పడమర) 225 చ.అ. లేదా 21 చ.మీ. కొలత గ్రౌండ్ ఫ్లోర్‌పై మొదటి అంతస్తు, ఉత్తరం నుంచి దక్షిణం: 12.50 అ. మరియు (తూర్పు నుంచి పడమర: 18 అ. 225 చ.అ. లేదా 21 చ.మీ. కొలత గ్రౌండ్ ఫ్లోర్‌పై మొదటి అంతస్తు 12.50 అ. (తూర్పు నుంచి పడమర: 20.5 అ. మరియు ఉత్తరం నుంచి దక్షిణం: 12.50 అ. గ్రౌండ్ ఫ్లోర్ కొలత 256.25 చ.అ. లేదా 23.91 చ.మీ.లో మరియు (తూర్పు నుంచి పడమర: 22.5 అ. ఉత్తరం నుంచి దక్షిణం: 12.5 అ. 31.25 చ.గ. లేదా 26.25 చ.మీ.లో ఖాళీ స్థలం అనుబంధాలతోసహా. (గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు) రెండు అంతస్తుల స్లాబ్ ఇల్లు యొక్క నిర్మాణం విస్తీర్ణం ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: మోంగా హరికృష్ణ యొక్క సరిహద్దు గోడ, పడమర: మోంగా గణేష్ యొక్క స్లాబ్ ఇల్లు, ఉత్తరం: మార్గం సదత్రోవ, దక్షిణం: గుడిసె మరియు రాజప్పుడు యొక్క ఖాళీ స్థలం అనుబంధాలు.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNSRK0HL-08230034572 | 1. శ్రీనివాస రావు కోరాడ (రుణగ్రహీత) 2. ఈశ్వరమ్మ కోరాడ (సహ-రుణగ్రహీత) | రూ.7,30,067/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై వేల అరవై ఏడు మాత్రమే) తేదీ: 18-ఏప్రిల్-2025 | 14-07-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్ డివిజన్, పొందూరు మండలం, కొంచాడ గ్రామ పంచాయతీ, కొంచాడ రెవెన్యూ గ్రామంలో ఉన్న RCC 582 చ.అ.లో 385 చ.గ లేదా 321.91 చ.మీ. యొక్క విస్తీర్ణం కొరకు ఖాళీ స్థలంలో నిర్మించనున్న ప్రతిపాదిత RCC గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ ఇల్లు, సర్వే నం.44-25 కలిగి వున్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. కొలత: తూర్పు నుంచి పడమర: 38.5 అ. లేదా 11.47 మీ. ఉత్తరం నుంచి దక్షిణం: 90 అ. లేదా 27.45 మీ. సరిహద్దులు: తూర్పు: కోరాడ అదమ్మ ఖాళీ స్థలం, పడమర: కోరాడ వెంకటరావు ఖాళీ స్థలం, ఉత్తరం: దేవర పెంటమ్మ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్.

ప్రదేశం : శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ సం/ అధీకృత అధికారి
తేదీ : 17.07.2025 నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

17-7Pg6exHMNWJQE.qxd:17-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1



# బందరును ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతాం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:**మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని,ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు బుధవారం ఉదయం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీలో తాను కూడా సభ్యులుగా ఉన్నానని, ప్రతి మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత తాము నైపుణ్యాల అభివృద్ధి ఏ విధంగా చేయాలి, ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే అంశాల పైన చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 1994లో ఒక విజన్ డాక్యుమెంట్ 2020 తయారుచేసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సంస్థతో అనుసంధానమై హైదరాబాదులో హైటెక్ సిటీ ని నిర్మించారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మనవాళ్లు ఐటి నిపుణులుగా ఉన్నారన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి 201419 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు. ఇకపై మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న ఉద్యోగాలు లేదా వ్యాపారాలని మానుకోకుండా అందులో చేరి మెలకువలు నేర్చుకుని పెద్ద అవకాశాలు పొందాలన్నారు. నేడు ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఆహారానికి సంబంధించిన ఆర్డర్ పెట్టుకోవాలంటే స్విగ్గి ని ఆశ్రయిస్తున్నారని, దాని రూపకర్త మన ఉయ్యూరు నివాసి హర్ష అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు మైక్రోసాఫ్ట్ సంస్థ క్వాంటం లేబరేటరీ నెలకొల్పేందుకు ముందుకు వచ్చిందన్నారు. మచిలీపట్నం నగరాన్ని ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు 2026 జూన్‌డిసెంబర్ నాటికి మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తయి రవాణా రాకపోకలు మొదలవుతాయన్నారు. ఓడరేవు అనుబంధంగా పలు ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు.యువత ఖాళీగా ఉండి సమయం వృథా చేయరాదని తెలియజేశారు. గోవా షిప్పింగ్ కంపెనీ వారు ఓడల నిర్మాణానికి స్థలం కావాలని కోరుతూ ముఖ్యమంత్రితో ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. సింహాద్రి టిఎంటి, వైజాగ్ వారు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 1000 ఎకరాల స్థలం కావాలని కోరారన్నారు. మచిలీపట్నం ఓడరేవు, మంగినపూడి బీచ్, జాతీయ రహదారులు, విమానాశ్రయం వంటి పలు రకాల సదుపాయాలు ఉన్నందున రానున్న రోజుల్లో మచిలీపట్నానికి మంచి భవిష్యత్తు రాబోతుందన్నారు. అక్టోబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర జాతీయ కళాశాలకు వచ్చారని ఆ సమయంలో సమీపంలో చెత్తాచెదారాలను తొలగించి చెత్త లేకుండా చేయాలని సూచించారన్నారు. రానున్న అక్టోబర్ 2 తేదీ నాటికి ఈ ప్రాంతంలో చెత్తాచెదారం లేకుండా తొలగించి మంచి పార్కు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్ర జాతీయ కళాశాలకు పూర్వవైభవం రాబోతోందని, ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు రీసెర్చ్ సెంటర్ ను నెలకొల్పేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుందన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని ప్రపంచానికి తెలిసిందన్నారు పర్యాటక రంగ అభివృద్ధికి ఒక సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారుచేసి స్వదేశీ దర్శన్ నిధులు పొందుట కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. గనుల శాఖలో కూడా చాలా పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఒక క్రిటికల్ మినరల్ పార్క్ మచిలీపట్నంలో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఖనిజాలను ప్రాసెస్ చేసి విదేశాలకు పంపడం, విదేశాల నుండి ముడి సరుకులు తెప్పించడం వంటి ప్రక్రియను 20 నుంచి 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్నామని తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

# రాయలసీమను సుభిక్షం చేసేందుకే హంద్రీ-నీవా ప్రాజెక్టు

## - రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## అక్టోబర్ నాటికి కుప్పానికి కృష్ణా జలాలు!

## - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జూలై 16 ప్రభాతవార్త** రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకే సిఎం చంద్రబాబునాయుడు హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేయిస్తున్నారని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.దాదాపు 60లక్షల మంది రైతులు, ప్రజల కోసమే సిఎం చంద్రబాబు హంద్రీ-నీవా కాలువల పనులు పూర్తి చేయిస్తున్నట్లు పేరొఇన్నారు. దివంగత ఎన్టీఆర్ ప్రారంభించిన ఈ పథకంతో నేడు రైతులకు లబ్ది కలుగుతోందన్నారు. వైఎస్ఆర్ పాలనలో జలయజ్ఞం పేరిట ధనయజ్ఞం జరగ్గా వైఎస్ జగన్ పాలనలో రాయలసీమ రైతులకు తీరని అన్యాయంజరిగిందన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే అక్టోబర్ నాటికి కుప్పానికి కృష్ణా జలాలు వచ్చేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు.2019నాటికే కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 87శాతం పూర్తయ్యాయని అనంతరం వైఎస్ జగన్ కుప్పానికి నీళ్లు ఇచ్చినట్లు సెట్టింగ్‌లు వేసిన విషయం ప్రజలు, రైతులు ఇంకా మరచిపోలేదన్నారు. కుప్పానికి పరిశ్రమలు వస్తున్న తరుణంలో 3వేల కోట్లతో గండికోట నుంచి సైతం కుప్పానికి నీరు తెచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయన్నారు. సిఎం చంద్రబాబు 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ సైతం పూర్తి చేయిస్తారన్నారు. వైఎస్సార్సీ మంత్రులకు అప్పట్లో డయాఫ్రంవాల్ అంటే కూడా తెలియని దుస్థితి ఏర్పడిందన్నారు. వర్షాభావంలో రైతుల పంటలు దెబ్బతినకుండా రెయిన్ గన్లతో కాపాడిన వ్యక్తి సిఎం చంద్రబాబు అన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ వైఎస్ జగన్ తన పాలనలో రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టుల్ని నిర్వీర్యం చేశారన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు దివంగత ఎన్టీఆర్ మానసపుత్రిక అన్నారు. కృష్ణాజలాలతో కప్పం ప్రాంతంలోని అన్ని చెరువులను అనుసంధానం చేయడంతో పాటు చెక్‌డ్యాములను 53కోట్లతో మరమ్మత్తులు చేయనున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు ముందుచూపుతో రైతులను ఆదుకుంటున్నారన్నారు. కడ సభ్యుడు డా॥ బిఆర్.సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం చంద్రబాబు అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించరాదన్నారు. సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కడ సభ్యులు సుగుణమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ హుండీ లో రూ.4కోట్ల 37లక్షలు



**ఇంద్రకీలాద్రి, జూలై 16, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం ఈఓ వికె శీనా నాయక్ పర్యవేక్షణలో లెక్కింపులు జరిపారు. ఈ లెక్కింపుల్లో రు.4కోట్ల 37 లక్షల 16వేల 326ల నగదు, 395 గ్రాముల బంగారం, 9కెజిల 614 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ తెలిపారు. - ఎండకి కాళ్ళు కాలకుండా మ్యాట్లు ఏర్పాటు: దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు ఎండవేడిమి నుండి కాళ్ళు కాలకుండా నడవడానికి వీలుగా నూతన రాజగోపురం, ప్రధాన ఆలయం ముందు, మహామండపం, ఘాట్‌రోడ్డు సహా పలు ప్రాంతాల్లో కొబ్బరిపీచు మ్యాట్లు పరిచారు. వాటిపై కనకదుర్గానగర్ నుండి మహామండపం వరకు నీళ్ళు చిమ్మించే ఏర్పాటు చేశారు. అలాగే క్యూలైన్లలో త్రాగునీరు అందించే ఏర్పాటు ను కూడా చేశారు.

# ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులను కించపరచవద్దని ఆదేశాలివ్వాలి

## రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు

**విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారులపై ప్రజా ప్రతినిధులు ప్రజలముందు కించపరుస్తూ మాట్లాడకుండా హుందాగా వ్యవహరించేలా ఆదేశాలిచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటి మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు తెలిపారు. నిన్న కడప జిల్లాలో జరిగిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో ప్రచారమవుతోందని, అక్కడ ఎమ్మెల్యే మాధవిరెడ్డి అక్కడున్న మున్సిపల్ కౌన్సెలర్ పేరుతో అక్కడ పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారిపై నెపం మోపుతూ మున్సిపల్ కౌన్సెలర్‌కి బ్రోకర్‌గా పనిచేస్తున్నావా అని అందరి సమక్షంలో ఆ ఎమ్మెల్యే మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని తీవ్రంగా ఖండించారు. ఒమ మహిళకు రేషన్‌కార్డు విషయంలో విఆర్ఓ చెప్పేది వినకుండా అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి విఆర్ఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్‌కు పంపుతారని అది మాత్రమే విఆర్ఓ బాధ్యత అన్నారు. కొంతమంది పెన్షన్ల కోసం వారి కార్డుల్లో వున్న వారిని విడదీయాలని అడగడంతో పలు టెక్నికల్ ప్రాబ్లం వుండడం వల్ల దానిపై ప్రజాప్రతినిధులకు ఆయా కార్డు లబ్దిదారులు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలన్నీ ఆప్షన్లు సరిగా వుంటే వెంటనే రేషన్ కార్డు ఎవరి రికమండేషన్ లేకుండానే మంజూరు అవుతుందన్నారు. దీంతో విఆర్ఓ పాత్ర ఏమిటి అనేది ఆలోచించకుండా ప్రజలకు సేవలందిస్తున్న విఆర్ఓలను చులకనగా మాట్లాడితే వారి మనోభావాలు దెబ్బతింటాయి అన్నారు.

# వైకుంఠం కంపార్టుమెంట్ గ్రిల్ దూకిన ఒడిశా భక్తుడికి తీవ్రగాయాలు

**తిరుమల,జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** ఒరిస్సాకు చెందిన నలుగురు భక్తుల్లో ఒకడు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 5వనంబర్ కంపార్టుమెంట్ గ్రిల్‌దూకి క్రిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. అతని రెండు కాళ్ళకు బలమైన గాయాలయ్యాయి. 15వతేదీ అర్ధరాత్రి జరిగిన సంఘటనతో బుధవారం ఉదయం స్నేహితులు గుర్తించారు. ఒరిస్సా గంజాంకు చెందిన ఎస్.ఆలయరెడ్డిఅనే ఎల్లయ్యరెడ్డి(42), ముగ్గరు స్నేహితులతో తిరుమలకు వచ్చారు. వైకుంఠమ్‌లో రద్దీ ఎక్కువగా ఉండటంతో కంపార్టుమెంట్లలో వేచివున్నారు. ఆ సమయంలో ఆలయరెడ్డి విచిత్రంగా ప్రవర్తించాడని, గ్రిల్ దూకేశాడు.క్రిందపడి కాళ్ళకు, ఒంటిపై బలమైన గాయాలయ్యాయి. తోటి స్నేహితులు, బంధువులు ముగ్గరూ తెల్లవారుజామున వైకుంఠంనుండి వెలుపలకు వచ్చి వెదికారు. ఉదయం అతను వైకుంఠమ్ 1 వెనుకభాగంలో రక్తపుమడుగులో పడిఉండటాన్ని గుర్తించారు తిరుమల 1టౌన్ పోలీసుల సహకారంతో అతనిని తిరుపతి స్విమ్స్ కు తరలించారు.

# రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## - 9పోస్టులకు 20మంది పోటీ

**గుంతకల్లు రైల్వే, జూలై 16,ప్రభాతవార్త** రానున్న రెండేళ్ల కాలవ్యవధికిగాను దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలికి ఈ నెల 18న శుక్రవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల ప్రక్రియను స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు దాదాపు 30మందిని సిబ్బందిని నియమించారు. పోలింగ్‌ను ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తుండగా కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం 5గంటలకు ప్రారంభించి తుది ఫలితాలు వెలువడే వరకు ఏకధాటిగా కొనసాగుతుందన్నారు. రైల్వే ఇన్స్టిట్యూట్‌లో మొత్తం 943మంది సభ్యులు ఉండగా, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి వంటి కీలక పదవులతో పాటు అకౌంట్స్,జనరల్ అడ్మినిస్ట్రేషన్,ఇంజనీరింగ్, పర్సనల్ విభాగాలకు కలిపి ఒకటి,కమర్షియల్, ఆర్‌పిఎఫ్, స్టోర్స్ లకు-1,ఎలక్ట్రికల్,ఎస్అండ్ టి-1, మెడికల్,ఆపరేటింగ్-1,మెకానికల్ విభాగానికి రెండు చొప్పున మొత్తం ఆరుగురు కమిటీ మెంబర్ పోస్టులను సభ్యులు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నుకున్నారు. కార్యదర్శి పదవికి రెండు, సంయుక్త కార్యదర్శి పదవికి మూడు,కోశాధికారి పదవికి ఇద్దరు అభ్యర్థులు చొప్పున పోటీచేస్తుండగా, విభాగాల వారిగా కమిటీ మెంబర్ పోస్టులకు మరో 13మంది ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్మిక సంఘం నుంచి 9మంది, రైల్వే మజ్దూర్ యూనియన్ నుండి మరో 9మందితో పాటు మరో ఇద్దరు ఔత్సాహికులు తమ తమ అదృష్టాన్ని పరిరక్షించుకోనున్నారు. రెండు కార్మిక సంఘాలు కూడా తమ తమ ఉనికిని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. ఏప్యానెల్‌కు కూడా సంపూర్ణ మెజారిటీ రావడం కష్టమేనని, ఈ దఫా కూడా మిశ్రమ ఫలితాలు వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

# ఎంఎస్ఎంఇ మంత్రి జితిన్‌రాం మాంజిని కలిసిన దాసరి సువర్ణరాజు కమిటీ

**విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త :** ఢిల్లీ హోం పార్టీ వ్యవస్థాపకులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి ఎంఎస్ఎంఇ మంత్రి జితిన్‌రాం మాంజిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు కమిటీ బుధవారం కలిసింది. ఈ సందర్భంగా సువర్ణరాజు ఎంఎస్ఎంఇ సేవలు బడుగు బలహీన వర్గాలకు చేరుకోడానికి కొన్ని ప్రతిపాదనలు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వైజాగ్‌లో ఇప్పటికే వున్న ఎంఎస్ఎంఇ కేంద్రంతో పాటు విజయవాడ, తిరుపతిలో కూడా ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి ఆమోదించారు. ఎంఎస్ఎంఇ స్కీంతోపాటు కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్లస్టర్, స్ఫూర్తి పథకాలు ప్రజలకు చేరుకోడానికి ఎంఎస్ఎంఇ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి అంగీకరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జితిన్‌రాం మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు మరియు ప్రతి ఒక్కరు కూడా ఎంఎస్ఎంఇ ద్వారా వ్యాపార పరిశ్రమ రంగాల్లోకి వచ్చేలా చూడాలని, దాంట్లో ఆంధ్రప్రదేశ్ హం పార్టీ చురుకుగా పాల్గొంటూ ముందుకెళ్ళాలన్నారు. బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపడమే ఉద్దేశ్యంతో ఆగస్టులో రాయచోటి, ఆంధ్రప్రదేశ్ కేంద్రంగాపార్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సభను పెట్టబోతుందని సువర్ణరాజు తెలిపారు. కార్యక్రమంలో బోనామల ఖాదర్ వలీ, జాతీయ ఛీఫ్ సెక్రటరి రాజేష్ పాండే, సౌత్‌ఇన్చార్జ్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



కేంద్రమంత్రి జితిన్‌రామ్‌తో దాసరి సువర్ణరాజు

# మెట్టప్రాంత యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్‌మేళా

## - హాజరు కానున్న 50 జాతీయ స్థాయి సంస్థలు :దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**మర్రిపాడు (నెల్లూరు), జూలై 16, ప్రభాతవార్త :**మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవరానగల్లోని నిరుద్యోగ యువత బంగారుభవిష్యత్తు కోసం మెగా జాబ్‌మేళాను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం మర్రిపాడు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిస సుమారు 5కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. తొలుతమర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ కొర్రపాటి ప్రియ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన శంకర్‌నేత్రాలయ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని , మొబైల్ సర్జికల్‌యూనిట్ బస్సులను మంత్రి ఆనం ఎమ్మెల్యే సురేష్‌తో కలిసి ప్రారంభించారు. పదిరోజుల పాటు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే సురేష్ తెలిపారు. ఈ శిబిరాన్ని సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటిచూపును పొందాలన్నారు. మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తోకలిస ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95లక్షలతో జలజీవన్ మిషన్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. 8సిమెంటు రోడ్లుకు ప్రారంభోత్సవాలు , శంఖుస్థాపనలు చేశారు. మర్రిపాడులోని కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో 2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌళిక వసతుల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజ్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1,2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే సుమారు 30జాతీయ స్థాయి కంపెనీలుజాబ్‌మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నారన్నారు. మరో 20కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వెబ్‌సైట్‌లో ఉన్న క్యు ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంనరతి తెలిపారు. జాబ్‌మేళా లో అభ్యర్థుల అర్హత మేరకు తక్షణమే సుమారు 1400వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఐటిఐ , పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వధ్యేయం:ఎమ్మెల్యే దగుమాటి



**కావలిరూరల్ (నెల్లూరు), జూలై 16, ప్రభాతవార్త :** ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభత్వధ్యేయమని ఆ లక్ష్యం దిశగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి ఆర్డీఓ కార్యాలయం నందు బుధవారం స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంపై ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో దారిద్ర్యరేఖకు దిగువన దాదాపు తొమ్మిదివేల కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పి4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కావలి నియోజకవర్గంలో దాదాపు తొమ్మిదివేల కుటుంబాలు దారిద్ర్య దిగువరేఖన ఉన్నందున మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువలన వారందరిని ధనవంతులను చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. గ్రామాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించినవారు ఆ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థికస్థోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుని గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే ఆ దేవుడు హర్షించే నిజమైన విషయమని తెలిపారు. ప్రజలందరూ కూడా మానవసేవకు అంకితం కావాలని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, ఎంపిడిఒ చేవూరి శ్రీదేవి, తహాశీల్దారు శ్రావణ్‌కుమార్, నియోజకవర్గంలోని తహాశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యు ఉన్నారు.

# కృష్ణ, గోదావరి నదీ జలాల పై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు సఫలం: మంత్రి నిమ్మల

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతిధి:**కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఫలప్రదమైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖామంత్రులు, సి డబ్ల్యూ సి అధికారులు, ఇంజనీర్లు, అలాగే ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో మూడు ముఖ్యాంశాలపై నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందులో మొదటి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నుంచి కాలువలకు వెళ్లే అవుట్ ఫ్లో కు సంబంధించి టెలిమీటర్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. రెండవది తెలుగు జాతి సంపద అయిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలసి కాపాడుకోవాలి. ఈ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలోనూ, ప్లంజ్ పూల్ రక్షణ విషయంలోనూ సిడబ్ల్యూసి సిఫార్సులు, నిపుణుల సూచనలు సత్వరమే పాటించి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి అంగీకారం తెలిపాయి. మూడో అంశమైన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ ( కె ఆర్ ఎం బి ) అమరావతి లోను, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్( జి ఆర్ ఎం బి ) హైదరాబాదులోను ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు.

# జిల్లా జైలు నుంచి ఖైదీ పరార్

## - వెంకటాచలంలో కేసు నమోదు

**వెంకటాచలం (నెల్లూరు), జూలై 16, ప్రభాతవార్త :** నెల్లూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ ఎట్టకేలకు మంగళవారం సాయింత్రం జైలు అధికారుల కల్లు కప్పి పరారైనాడు.దీంతో విషయం తెలుసుకున్న జైలు అధికారులు వెంకటాచలం పోలీస్ స్టేషన్లో ఖైదీ పరారైన విషయంపై ఫిర్యాదు చేశారు.వివరాలు సంఘం మండలం గాంధీ జన సంఘానికి చెందిన ఇండ్ల సురేష్ నెల్లూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు.ఐదు సంవత్సరాల నుండి జైలు వద్ద ఉన్న గేదలకు మేత పని చేస్తూ ఐదు సంవత్సరాలు నమ్మకంగా జైలు వద్దనే ఉన్నాడు.దీంతో మంగళవారం సాయింత్రం జైలు నుండి పరారు కావడంతో అటు జైలు అధికారులు ఇటు వెంకటాచలం పోలీసులు పరారైన ఖైదీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఇప్పటివరకు ఖైదీ ఆచూకి లబ్యం కాలేదు.

# రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించండి : కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని 1520 శాతం వరకు తగ్గించాలని, పీఎం ప్రణమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎరువుల వినియోగంపై మంగళ, బుధవారాల్లో జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో యూరియా 12,737 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,729 మెట్రిక్ టన్నులు.. ఇలా మొత్తం 33,479 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించగా.. అవసరం మేరకు, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా విచక్షణతో ఎరువులను వినియోగించాలే తప్ప ఇష్టానుసారం ఉపయోగించవద్దని, దీనివల్ల భూసారం దెబ్బతింటుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని వివరించారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, డ్రోన్లతో పిచికారీ చేసే విధానంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నానో యూరియాపై ఉన్న అపోహలను తొలగించాలని, డీలర్లకు కూడా అవగాహన కల్పించాలన్నారు. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విస్తృతంగా తనికీ చేయాలని, అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అగ్రి కనెక్ట్ ప్లస్ ద్వారా విద్యార్థులను పొలం సందర్శనలకు తీసుకెళ్లి భూసారం, ప్రకృతి సేద్యం, పర్యావరణ పరిరక్షణ తదితరాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# 21 నుంచి వర్షాకాల పార్లమెంటు



## 8 కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

### పహల్గాం, ఆపరేషన్ సిందూర్, ఓటర్ల సవరణలపై విపక్షాల ఫోకస్

**న్యూఢిల్లీ, జూలై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 21వ తేదీనుంచి ప్రారంభం కానున్న తరుణంలో వచ్చే ఆదివారం రోజున అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి తెలిపారు. ఈనెల 21వ తేదీనుంచి వచ్చేనెల 21వ తేదీవరకూ వర్షాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదింప చేసుకో వాలని అధికార పక్షం చూస్తోంది. మొత్తం 21 సార్లు సమావేశాలు జరుగు తాయని అంచనా. అధికార విపక్షాల మధ్య ఈసారి సమావేశంలో కూడా వాదోపవాదాలు వాడివేడిగానే జరిగే అవకాశాలున్నాయి. ఎన్నికల సంఘం బీహార్ ఎన్నికల తరుణంలో ప్రత్యేక సవరణలకు ఆదేశించడాన్ని కాంగ్రెస్, ఆర్జేడీలు వ్యతిరేకిసున్నాయి. అయితే ఎన్నికల సంఘం వీటిని పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కోసమే చేస్తున్నట్లు ప్రకటించింది.ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలోఉంది. అలాగే ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్‌వర్మ పదవీచ్యుతిపైనా చర్చలుజరిపే అవకాశం ఉంది. ఆయన ఇంట్లో నోట్లకట్టలు లభించిన కేసుకు సంబంధించి సుప్రీం చీఫ్‌జస్టిస్ గతంలోనే నివేదిక ఇచ్చారు. ఇక పహల్గాంవ్ ఉగ్రదాడిపైనా, ఆపరేషన్ సిందూర్‌పైనా ప్రత్యేక చర్చలు జరపాలని ప్రతి పక్షాలు పట్టుబడుతున్నాయి. ఇక అధికారపక్షం పరంగా కొత్త ఆదాయపు పన్నుసవరణబిల్లును ఈసమావేశంలో ప్రవేశ పెట్టాలనిచూస్తోంది. గత సమావేశాల్లో ఈ బిల్లును జెపిసి పరిశీలనకు పంపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ సమావేశాల్లోనే పాతచట్టం స్థానంలో సవరణ లతో కొత్తచట్టం ఉంటుందని, సరళీకృత విధానంలో ఐటిఆర్ దాఖలుకు వీలుకల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో బిల్లు పాస్ అయితే 2026 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుకు వస్తుంది. అలాగే ఆర్థిక సంవత్సరం స్థానంలో పన్ను సంవత్సరంగా వినియోగించాలన్న ప్రతి పాద నలు. వంటివి ఈ బిల్లులో ఉన్నాయి. ట్యాక్స్ ఇయర్ అంటే ఆ యేడాది ఆర్జించిన ఆదాయంపై పన్నుఅని అర్థం వస్తుంది. అలాగే జాతీయ క్రీడా విధానం, సుపరిపాలన బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లు మైన్స్ అండ్‌మినరల్స్ సవరణ బిల్లులు వంటివి ఈ సమావేశాల్లో ప్రవేశపెడుతున్నారు. మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ బిల్లు, జన్‌విశ్వాస్ సవరణ కేటాయింపుల బిల్లు, ఐఐఎం సవరణ బిల్లు, పన్నులవ్యవస్థ సవరణ బిల్లులు మొత్తం ఈ సమావేశాల్లోనే ఆమోదింప చేసుకోవాలని ఎన్డీయే పక్షాలు యోచిస్తున్నాయి. మొత్తంగాచూస్తే ఎన్డీయే పక్షం ఈ సమావేశాల్లో 8 కీలక బిల్లులను ఆమోదింప చేసుకోవాలనిచూస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా జెపిసికి నివేదించిన కొత్త ఆదాయపు పన్నుచట్టం పైనే ఎన్డీయే ఫోకస్ పెంచింది.



## వారానికి 100 గంటలు పనిచేసే ప్రధాని మోడీ

### ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి

**న్యూఢిల్లీ, జూలై 16:** పనిగంటలపై కొంతకాలంగా దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వారంలో 100 గంటలు పనిచేసే వ్యక్తి ప్రధాని మోడీ మాత్రమేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. ఎంపి తేజస్వి సూర్య ఈ విషయాన్ని వెల్లడించారు. నారాయణమూర్తితో కలిసి విమానంలో ప్రయాణించగా తమ మధ్య పని గంటలపై చర్చ జరిగినట్లు వెల్లడించారు. ముంబయి నుంచి బెంగళూరుకు తిరిగి వెళుతుండగా నారాయణ మూర్తితో కలిసి విమానంలో ప్రయాణించినట్లు తేజస్వి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ మధ్య ఎంతో స్ఫూర్తిదాయకమైన సంభాషణ జరిగిందన్నారు. భారత ఐటి సేవల రంగానికి నారాయణ మూర్తి మార్గదర్శకత్వం వహించి దానిని ప్రపంచశక్తి కేంద్రంగా మార్చారన్నారు. ఇన్ఫోసిస్ లక్షలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కారణమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఎఐ, నైతిక విలువలు తదితర అంశాల గురించి కూడా తమ మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. కాగా మీరు చెప్పిన వారానికి 70 గంటలు పని చేయడానికి ప్రయత్నిస్తున్నా అని నారాయణమూర్తితో సరదాగా చెప్పానని తేజస్వి పేర్కొన్నారు. అందుకు నాకు తెలిసి వారానికి 100 గంటలు పనిచేసే వ్యక్తి ఒక్క ప్రధాని నరేంద్రమోడీ మాత్రమే అని ఆయన బదులిచ్చారని తెలిపారు. ప్రపంచదేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటలపాటు పనిచేయాలని నారాణమూర్తి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కొందరు దీన్ని సమర్థించగా మరికొందరు వ్యతిరేకించారు. వారానికి 90 గంటల పాటు పని చేయాలంటూ ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.



## ఇస్లామిక్ విద్యా బోధనలో తప్పేముంది? సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూలై 16:** ఎంఐఎం పార్టీ గుర్తింపును రద్దు చేయాలన్న ఓ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. తిరుపతి నరసింహ మురారి అనే వ్యక్తి తరఫున దాఖలైన ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫున విష్ణుశంకర్‌జైన్ అనే న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఎంఐఎం పార్టీ ముస్లింలలో ఇస్లామిక్ విద్యను పెంపొందిస్తామని, షరియా చట్టం పట్ల అవగాహన పెంచుతామని చెబుతోందని అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ 'దీంట్లో తప్పేముంది? ఇస్లామిక్ విద్యను బోధించటం తప్పేమీకాదు. మరిన్ని రాజకీయపార్టీలు ఇలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తే మేంస్వాగతిస్తాం' అని వ్యాఖ్యానించింది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ.. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలను నేర్పించటానికి హిందూ పేరుతో తాను ఒక రాజకీయ పార్టీ పెడతానంటే ఎన్నికల సంఘం అంగీకరించదని, ఇది వివక్షేనని అన్నారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. 'వేదాలు, ఉపనిషత్తులు బోధించటానికి ఇసి అభ్యంతరం చెబితే సంబధిత వేదికలపై ఫిర్యాదు చేయండి. చట్టం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుంది' అని స్పష్టం చేసింది. ఒక మతపరమైన చట్టానికి రాజ్యాంగం రక్షణ కల్పిస్తున్నప్పుడు ఆ మతపరమైన చట్టాన్ని తాము బోధిస్తామని ఏదైనా రాజకీయపార్టీ చెబితే అందులో అభ్యంతరాలు ఉండక్కర్లేదని తెలిపింది. ఇక, దేశంలోని మైనారిటీల హక్కులకు రాజ్యాంగం కొన్ని రక్షణలు కల్పించిందని, ఆ రక్షణల అమలుకోసం పనిచేస్తామని ఎంఐఎం రాజ్యాంగం స్పష్టం చేస్తోందని పేర్కొంది. సమాజం శ్రేయస్సు కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చినప్పటికీ సమాజంలో మతపరమైన చిచ్చు రేపే పనులు చేసేపార్టీలు, అభ్యర్థులు ఉండే అవకాశం ఉందని ధర్మాసనం పేర్కొంది. కొన్ని పార్టీలు కులంపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నాయని, ఇది సమాజానికి ప్రమాదకరమని తెలిపింది.

## భారత్ నౌకాదళ అమ్ములపొదిలో కొత్త అస్త్రాలు!



**న్యూఢిల్లీ, జూలై 15:** భారత నౌకాదళం అమ్ముల పొదిలో అణు, జీవ, రసాయన ప్రమాదాలను సైతం గుర్తించి, అరికట్టే వ్యవస్థలు వచ్చి చేరాయి. స్వదేశీ పరిజ్ఞానంతో అత్యంత ఆధునిక సాంకేతికతను వినియోగించి రూపొందించిన ఆరు రక్షణ వ్యవస్థలను నౌకాదళానికి డిఆర్‌డివో అందించింది. వీటిలో అణు, జీవ, రసాయన రక్షణ వ్యవస్థలు ఉన్నాయని, ఇవి వ్యూహాత్మక జాతీయ భద్రతలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని డిఆర్‌డివో వెల్లడించింది. అదే విధంగా నౌకాదళ సిబ్బంది గుణాత్మక అవసరాలకు ఇవి ఎంతగానో తోడ్పడనున్నాయని తెలిపింది. ఈ వ్యవస్థలను నౌకాదళ ప్రధాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అడ్మిరల్ శ్రీరాం అముర్‌కు డిఆర్‌డివో చైర్మన్, డిడిఆర్‌డి సెక్రటరీలు అందించారు. గామా రేడియేషన్ ఏరియల్ సర్వైవలెన్స్ సిస్టమ్‌లో తేలికపాటి గామా రేడియేషన్ మాడ్యూల్‌ను వినియోగించి రూపొందించిన ఈ వ్యవస్థ అణు స్థావరాలు, రేడియేషన్ ఉన్న ప్రాంతాల్లో సైతం వైమానిక రేడియలాజికల్ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. ఎన్విరాన్‌మెంటల్ సర్వైవలెన్స్ వెహికల్ ప్రమాదకర వాతావరణాల్లో కూడా అణు, జీవ, రసాయన ఆయుధాలను, దాడులను గుర్తిస్తుంది. వెహికల్ రేడియలాజికల్ కంటామినేషన్ మానిటరింగ్ సిస్టమ్ (వీఆర్‌సీఎంఎస్) అయితే అణుకలుషిత, రేడియలాజికల్‌గా ప్రమాదకరమైన వాతావరణ పరిస్థితుల్లో పనిచేసే వాహనాలు, సిబ్బందిపై రేడియేషన్ ప్రభావాన్ని గుర్తిస్తుంది. అదేవిధంగా సర్వే చేసేందుకు ఉపయోగపడుతుంది.

అండర్ వాటర్ గామా రేడియేషన్ మానిటరింగ్ సిస్టమ్‌తో నీటి అడుగున గామా రేడియేషన్ స్థాయిలను అంచనా వేసి, డేటా బేస్ స్టేషన్‌కు చేరవేస్తుంది. పోర్టులు, తీరప్రాంతాలు, నేవీ కార్యకలాపాల్లో భద్రతకు దోహదపడుతుంది. ఇక డర్ట్ ఎక్స్‌ట్రాక్టర్ అండ్ క్రాస్ కంటామినేషన్ మానిటర్ సాయంతో ప్రమాదకర పదార్థాలను బదిలీ చేసే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జీవ, రసాయన, రేడియాలజీ ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఇది ఉపయోగపడుతుంది. పాదరక్షల నుంచి కూడా కలుషితాలను సంగ్రహిస్తుంది. చివరిగా ఆర్గాన్ రేడియాక్టివిటీ డిటెక్షన్ సిస్టమ్‌ను ఏర్పాటుచేయడంవల్ల మానవ అవయవాలలో రేడియోధార్మికత స్థాయిలను గుర్తిస్తుందని డిఆర్‌డిఒ విశ్లేషించింది.

## క్షమాబిక్ష ప్రశ్నేలేదు.. శిక్షపడాల్సిందే!



### మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ

### కేరళ నర్సు నిమిషప్రియ కేసు రోజుకో మలుపు

**న్యూఢిల్లీ, జూలై 16 :**యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని, చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు.

మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడిచేసినా మేం అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తేలేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని స్పష్టం చేశారు. భారతీయ మీడియా దోషిగా నిరూపితమైన నిమిషను బాధితురాలిగా చిత్రీకరిస్తోందని మండిపడ్డారు.

యెమెన్ ప్రభుత్వం నిమిష ప్రియ మరణశిక్షను తాత్కాలికంగా వాయిదా వేయడంపై మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. డబ్బుతో పోయిన ప్రాణానికి వెలకట్టలేరని మాకు న్యాయం కావాలని పట్టుబడుతోంది. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఎపి అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటుంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కోట్ల) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

## బస్సులోనే ప్రసవం.. బిడ్డను బయటికి విసిరేసిన తల్లి

**ముంబయి,జూలై 16:** మహారాష్ట్రలో అత్యంత అమానవీయ ఘటన చోటుచేసుకుంది. బస్సు ప్రయాణంలో ఓ బిడ్డకు జన్మనిచ్చిన యువతి.. ఆ పసికందును కిటికీలో నుంచి బయటకు విసిరేసింది. దీంతో గాయాలపాలైన ఆ పసికందు అక్కడికక్కడే చనిపోయింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు బస్సును ఆపి తనిఖీ చేశారు. పందొమ్మిదేళ్ల యువతిని, ఆమెతో పాటు ఉన్న యువకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్భణికి చెందిన రితిక ధీరే, అల్తాఫ్ షేక్‌లు కొంతకాలంగా పూణేలో జీవిస్తున్నారు. ఈ క్రమంలో రితిక గర్భం దాల్చింది. తాజాగా సోమవారం రాత్రి నిండు గర్భిణి రితికతో అల్తాఫ్ పర్భణి బయలుదేరాడు. స్లీపర్‌కోచ్‌లో రాత్రంతా ప్రయాణించారు. తెల్లవారుజామున రితికకు పురుటి నొప్పులు ప్రారంభమయ్యాయి. పత్రి సేలురోడ్డులో ప్రయాణిస్తుండగా బస్సులోనే బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డను అల్తాఫ్ ఓ గుడ్డలో చుట్టి కిటికీలో నుంచి బయటకు విసిరేశాడు. బస్సులో నుంచి ఏదో వస్తువు పడడం చూసిన స్థానికుడు దగ్గరికి వెళ్లి పరిశీలించాడు. అందులో పసిబిడ్డను చూసి వెంటనే పోలీసులకు ఫోన్ చేశాడు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన పోలీసులు ఆ బస్సును ఆపి రితిక, అల్తాఫ్ లను అదుపులోకి తీసుకున్నారు.తాము భార్యాభర్తలమని, బిడ్డను పెంచే స్తోమత లేకపోవడం వల్లే ఈ పని చేశామని అల్తాఫ్ చెప్పుకొచ్చాడు. అయితే, వారిద్దరూ భార్యాభర్తలు అనేందుకు ఎలాంటి ఆధారం చూపలేకపోయాడని పోలీసులు తెలిపారు.

## సంక్షిప్తంగా

### సిరియా సైనిక కేంద్ర కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి



**డమాస్కస్,జూలై 16:** సిరియా రాజధాని డమాస్కస్‌లోని సైనిక ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు నిర్వహించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ రక్షణ శాఖ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడి చేసిందని సిరియన్ సైనిక వర్గాలుకూడా ధృవీకరించాయి. సిరియాలోని స్వెయిదా ప్రాంతంలో స్థానిక మిలీషియాల మధ్య జరిగిన సాయుధ ఘర్షణలో 100 మంది ప్రాణాలు కోల్పోయారు. మైనార్టీ షియా తెగకు చెందిన డ్రూజ్ మిలీషియాకు, సున్ని బెడ్విన్ తెగలకు మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. డ్రూజ్ జాతికి చెందిన ఒక కూరగాయల వ్యాపారిని కొందరు సాయుధులు దోచుకోవడంతో సమస్య ప్రారంభమైందని అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10లక్షల మంది డ్రూజ్ జాతీయులు ఉన్నారు. అందులో సగంమంది సిరియాలో ఉన్నారు. మిగిలినవారు ఇజ్రాయెల్, లెబనాన్ దేశాల్లో నివసిస్తున్నారు.

### ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని చైనా పర్యటన

**న్యూఢిల్లీ,జూలై 16:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ త్వరలో చైనాలో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. వచ్చే నెలలో జరుగనున్న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సుకు మోడీ హాజరవుతారని విశ్వసనీయ వర్గాల కథనం. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో సైనికుల మధ్య ఘర్షణతో చైనాభారత్ మధ్య దౌత్య సంబంధాలు స్తంభించిన అనంతరం చైనాలో మోడీ పర్యటించనుండటం ఇదే ప్రథమం. అయితే మోడీపర్యటనను అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు ఆగస్టు 31సెప్టెంబర్ 1 తేదీల్లో జరుగనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతన్, ఎస్‌సిఒ సభ్య దేశాల నేతలు కూడా ఈ సదస్సుకు హాజరుకానున్నారు. కాగా, చైనా పర్యటనలో భాగంగా దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది.

### గాజాపై ఇజ్రాయెల్ దాడిలో 93 మంది మృతి

**గాజా, జూలై 16:** గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో కుటుంబాలకు కుటుంబాలే హతమయ్యాయి. పాలస్తీనా లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడితో పాటు మరో కుటుంబంలోని 19 మంది మరణించారు. ఈ దాడుల్లో మొత్తం 93 మంది మృతి చెందారు. 278 మందికి గాయాలయ్యాయి. వీరిలో పిల్లలు, మహిళలే అధికంగా ఉన్నారు. ఉత్తర షాటీ శరణార్థ శిబిరంపై జరిగిన దాడిలో 68 ఏళ్ల హమాస్ సభ్యుడు, పాలస్తీనా లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు అయిన మహ్మద్ ఫరాజ్ అల్ గౌల్ మృతి చెందారు. ఆయనతోపాటు అక్కడే ఉన్న భార్యాభర్తలతో పాటు వారి ఆరుగురు పిల్లలు మరణించారు. గాజా సిటీ టెల్‌అల్ హవాలోని ఒక ఇంటిపై జరిగిన భీకర దాడిలో ఒకే కుటుంబానికి చెందిన 19 మంది మృతి చెందారు. ఇందులో 8 మంది మహిళలు, ఆరుగురు చిన్నారులున్నారు. ఇదే ప్రాంతంలోని మరో టెంట్ ఆవాసంపై జరిగిన దాడిలో భార్యాభర్తలు, వారి ఇద్దరు పిల్లలు మరణించారు.

### పార్లమెంటు కేంటీన్‌లో ఎంపిలకు పసందైన రుచులు

**న్యూఢిల్లీ,జూలై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎంపీలకు కొత్త ఆహార మెనూ అందుబాటులోకి రానుంది. ఎంపీలకు రాగి మిల్లెట్ ఇడ్లీ, జవార్ ఉప్మా, పెసర పప్పు దోశ, చేపల వేపుడు, ఇతరత్రా ప్రత్యేక వంటకాలను అందించనున్నారు. తక్కువ కార్బోహైడ్రేట్లు, సోడియం, కేలరీలు, ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లతో రుచికరంగా, పోషకాలతో కూడిన ఫుడ్‌ను ఎంపీలకు వడ్డించేందుకు పార్లమెంటు క్యాంటీన్ రెడీ అవుతోంది. ఆగస్టు 12 వరకు దాదాపు 21 రోజుల పాటు ఉభయసభలు సమావేశం కానున్నాయి. ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్, స్వాతంత్ర్య దినోత్సవ విరామం ఉంటుంది. ఎంపీల మెనూలో మార్పులుచేసారు. ఈ సారి సెషన్ వేళ ఎంపీలకు రుచికరమైన, పోషకాహారమైన వంటకాలను అందించాలని పార్లమెంటు క్యాంటీన్‌కు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సూచనలు చేశారు. ఎంపీల సౌకర్యార్థం పలు రకాల వంటకాల తయారీని పునరుద్ధరించాలని ఆయన నిర్దేశించారు. అందుకే ఉభయ సభల ఎంపీల కోసం పార్లమెంటు క్యాంటీన్ కొత్త మెనూను తయారు చేసింది. నోరూరించే కూరలు, వీలైనన్ని ఎక్కువ వెరైటీలతో కూడిన థాలీలు, మిల్లెట్‌లతో కూడిన వంటకాలు, ఫైబర్ పుష్కలంగా ఉండే సలాడ్‌లు, ప్రొటీన్లతో కూడిన సూప్‌లను ఎంపీలకు అందించనున్నారు.

## ఐదేళ్లు దాటిన పసిపిల్లల ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి




**న్యూఢిల్లీ,జూలై 16:** భారతీయులకు యూఐడిఎఐ కీలక సూచన చేసింది. పిల్లలకు ఏడేళ్ల వయసొచ్చినా ఆధార్ బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయని తల్లిదండ్రులు వీలైనంత త్వరగా ఈ అప్‌డేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తాజా ప్రకటన ప్రకారం, తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల బయోమెట్రిక్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. పిల్లల తాజా ఫోటోతో పాటు పేరు, వయసు, పుట్టిన తేదీ, అడ్రస్ వివరాలను తగిన ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాలి. అయితే, ఐదు ఏళ్ల లోపు వయసున్న పిల్లల చేతి వేలిముద్రలు, ఐరిస్ వివరాలను యూఐడిఎఐ సేకరించదు. చిన్నారుల్లో ఇవి పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోకపోవడమే ఇందుకు కారణం. కేవలం పేరు, పుట్టిన తేదీ, అడ్రస్ తదితరాలతోనే ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు జారీ చేస్తారు.

ఇక ఐదేళ్ల దాటిన తరువాత తొలిసారిగా పిల్లల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్ వివరాలను తీసుకుంటారు. దీన్ని ఫస్ట్ మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎమ్‌బీయూ) అని అంటారు. ఇక ఐదు నుంచి ఏడేళ్ల లోపు ఉన్న చిన్నారుల ఎమ్‌బియూ పూర్తిగా ఉచితం. ఏడేళ్లు దాటితే మాత్రం బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం రూ.100 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఆధార్ నిబంధనల ప్రకారం, పిల్లలకు ఏడేళ్ల వయసొచ్చినా ఎమ్‌బియూ పూర్తికాకపోతే వారి కార్డు డీయాక్టివేట్ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ఎమ్‌బియూ పూర్తికానీ పిల్లల తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ యూఐడిఎఐ మెసేజీలు పంపించడం కూడా ప్రారంభించింది. స్కూల్ అడ్మిషన్లు మొదలు ఎంట్రన్స్ పరీక్షల రిజిస్ట్రేషన్ వరకూ పిల్లలు ఎన్నో సేవలు పొందేందుకు ప్రస్తుతం ఆధార్ అవసరం. ఈ ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఆధార్ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోంది.

## నిన్నటితరం ఆయుధాలతో ఆధునిక యుద్ధాలు చేయలేం..

### సిడిఎస్ అనిల్‌చౌహాన్

**న్యూఢిల్లీ:** భారతదేశం తన రక్షణ సామర్థ్యాలను తక్షణం ఆధునీకరించాల్సిన అవసరం ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. రేపటి టెక్నాలజీని ఉపయోగించి ఈరోజు యుద్ధం చేయాల్సి ఉంటుందని, నిన్నటి ఆయుధాలతో నేడు యుద్ధం చేసి గెలవలేమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో బుధవారంనాడు జరిగిన యూఏవీ, కౌంటర్‌అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (సియూఏఎస్) స్వదేశీకరణ వర్క్‌షాప్‌లో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ, ఇవాల్టి అధునాతన యుద్ధంలో అత్యాధునిక సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందని చెప్పారు. నిన్నటి ఆయుధాలతో ఇవాళ యుద్ధంలో గెలవలేమన్నారు.

మన వ్యూహాత్మక మిషన్లకు కీలకమైన సాంకేతికత కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గించుకోవాలని సూచించారు. దిగుమతి చేసుకున్న టెక్నాలజీపై ఆధారపడితే మన సంసిద్ధత దెబ్బతింటుదన్నారు. ఇందువల్ల స్వదేశీ సాంకేతికతను త్వరితగతిన అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంటుదని చెప్పారు. మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, సరిహద్దుల వెంబడి నిరాయుధ డ్రోన్లు, మందుగుండు సామగ్రిని పాకిస్థాన్ మోహరించిందని, దాదాపు అన్నింటినీ సమర్థవంతంగా నిర్వీర్యం చేశామని అనిల్ చౌహాన్ చెప్పారు. యూఎఐల వల్ల భారత సైన్యానికి కానీ, పౌరుల మౌలికి సదుపాయలకు కానీ ఎలాంటి నష్టం జరగలేదని వివరించారు.

## జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించండి



### ప్రధాని మోడీకి ఖర్గే, రాహుల్ లేఖలు

**న్యూఢిల్లీ,జూలై 16:** జమ్మూకాశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానికి లేఖ రాశారు. ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా కూడా ఉన్నారు. రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను మంజూరు చేస్తూ చట్టాన్ని కేంద్రాన్ని మేము కోరుతున్నాం. లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆ లేఖలో రాహుల్, ఖర్గే పేర్కొన్నారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని గత ఐదేళ్లుగా అక్కడి ప్రజలు కోరుతున్నారని ఆ లేఖలో కాంగ్రెస్ అగ్రనేతలు ఇరువురు కోరారు. దీనితో పాటు లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఈ రెండు డిమాండ్లు చట్టబద్ధమైనవని, అవి రాజ్యాంగపరంగా, ప్రజాస్వామ్యపరంగా ప్రజలకున్న హక్కులని సూచించారు. కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర పతిపత్తి కల్పించిన ఉదాహరణలు గతంలో ఉన్నాయని, అయితే జమ్మూకశ్మీర్ విషయంలో ఇందుకు భిన్నంగా జరిగిందని, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతానికి తగ్గించి విభజించడం మొదటిసారిగా జరిగిందని ఆ లేఖలో ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యక్తిగతంగా మీరు పలుమార్లు చెప్పారు. 2024 మే 19న భువనేశ్వర్ ఇంటర్వ్యూలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టు కుంటామని మీరు చెప్పారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదానుపునరుద్ధరిస్తామని పార్లమెంటులో చెప్పినట్టు కూడా శ్రీనగర్‌లో 2024 సెప్టెంబర్ 19న జరిగిన ర్యాలీలో మీరు పునరుద్ఘాటించారు అని కాంగ్రెస్ అగ్రనేతలిరువురు ప్రధానికి గుర్తుచేశారు. 370వ అధికరణ సమయంలోనూ సాధ్యమైనంత త్వరగా జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశంలో కేంద్రపాలిత జమ్మూకాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్రహోదా కల్పించేచట్టాన్ని తీసుకురావాలని ప్రధానికి వారు విజ్ఞప్తి చేశారు.

## కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు విఫలం

### - వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్

**కశింకోట,జూలై 16, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు విఫలమయ్యాయని నియోజవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ కూటమి ప్రభుత్వ తీరుపై విమర్శించారు. మండలం లోని తాళ్లపాలెం గ్రామం అరబిందో ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వై ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ముందుగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సరకాల పాలనలోనే రాష్ట్రంలో వారి పాలనా తీరుపై సర్వత్ర వ్యతిరేకత వ్యాపించింది అన్నారు. అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందటం లేదని విమర్శించారు. గ్రామాల్లో కమిటీలు వేయడం జరుగుతుంది అన్నారు, పింఛన్ అర్హత వున్నా ఇవ్వలేదు అని పలువురు అంటున్నారు, ప్రతి కార్యకర్త కు న్యాయము చేయడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ తీరు అవినీతి మయం అయ్యింది అన్నారు. రాష్ట్రం రోజు రోజుకు అప్పుల్లో కూరుకు పోతుందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం అవినీతి రాష్ట్రంగా మారిందన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మలసాల కుమార్ రాజా, ఎంపిపి కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపి లు పెంట కోట జ్యోతి శ్రీను, నమ్మి మీణా గణేష్, గొల్లవిల్లి శ్రీను, కరక సోము నాయుడు, ఎంపీటీసీ లగిశెట్టి భవాని గణేష్, వైఎస్ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తగరం పూడి నూక రత్నం, మండల యువజన విభాగం అధ్యక్షులు నీటి పల్లి దివాకర్, చిన్ని వల్లభ నారాయణ రావు, ఇందల ముసిలి నాయుడు, వియ్యపు బూలోక నాయుడు సర్పంచ్‌లు, ఎం.పి.టిసిలు, వై ఎస్ ఆర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మండలాల అభివృద్ధికి అధికారులు బాధ్యతగా పనిచేయాలి..

### - పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే పి4 లక్ష్యం
### - ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, జులై 16, ప్రభాతవార్త**



గ్రామాల్లో అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాల ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు.నియోజకవర్గ కేంద్రం పట్టణంలో గల జెడ్పి అతిథి గృహంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్య లైన సీసీరోడ్లు, తాగునీరు, మురుగు కాలువలు, వీధిలైట్ల పరిష్కారానికి నాయకుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షించి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అని అన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో విజన్ 2047 పై సమీక్ష జరిపారు. అనంతరం అభివృద్ధి,సంక్షేమ పథకాలు వంటి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పి 4 సర్వే స్టేటస్ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 18న విద్యుత్ అంతరాయం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్

**గొలుగొండ జులై 16, ప్రభాతవార్త**

విద్యుత్ లైన్ల క్రమబద్ధీకరణ లో భాగంగా ఈనెల 18న శుక్రవారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని నర్సీపట్నం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గొలుగొండ 33 కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల్లో భాగంగా గొలుగొండ,చీడిగుమ్మల, కృష్ణా దేవి పేట పరిధిలో ఉన్న 11 కె. వి విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకుగాను ఆరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండని గ్రామాలైన,గొలుగొండ,జోగంపేట, సాలికమల్లవరం,పాత మల్లంపేట, జానకిరామపురం,పప్పుశెట్టి పాలెం,ఎర్రవరం,శ్రీరాంపురం,నర్సిoగబెల్లి, చిన్నయ్యపాలెం,అనంతసాగరం, కొత్తమల్లంపేట, అమ్మపేట,రేఖపల్లి,గింజర్తి,చోద్యం, విప్పలపాలెం, గాధంపాలెం, గైరంపేట, లింగంపేట, లింగందొరపాలెం,రామచంద్రపురం, తాళ్లచీడికాడ,గుజ్జమనిపాకాల,గోకిరి పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగును కావున సదరు విద్యుత్ వినియోగదారులందరూ గమనించి విద్యుత్ వినియోగంపై అత్యవసర పనులు ఏమైనా ఉంటే వాయిదా వేసుకుని సహకరించాలని కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై మంత్రి నారాయణకు వినతి


**ఎలమంచిలి, జూలై 16, ప్రభాతవార్త**



మున్సిపల్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ శాఖ మంత్రి కొంగూరు నారాయణకు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటిసి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలన్నీ ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ప్రధానంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ,ప్రభుత్వం సంక్షేమ పథకాలు మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు అందరికీ అమలు చేయాలని ,కాంట్రాక్టు కార్మికులందరికీ కూడా స్కిల్ అండ్ సెమీస్కిల్ అమలు చేసి వేతనాలు పెంచాలని ,కాంటాక్ట్ కార్మికులందరినిపర్మినెంట్ చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు, నాయకులు పి సూరిబాబు, టి సోంబాబు, టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కలిసిన ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మీ

**ఎలమంచిలి, జూలై 16, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి, ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిరాదేవి, ఏసీడీపీఓ ఎంవి కుమారి. అనంతరం జనవాని కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దపల్లి, లైన్ కొత్తూరు గ్రామాలలో అంగన్వాడీ కేంద్రములను ఆకస్మికంగా సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి. ఈ సందర్భంగా ప్రీస్కూల్లో హాజరు, పౌష్టికాహారం ప్రాధాన్యత, బరువు తక్కువ పిల్లలపై తీసుకోవలసిన అంశాలపై కార్యకర్తలకు తెగిన సూచనలను ఇచ్చి అనంతరం కార్యాలయంలోని సూపర్వైజర్లు సిబ్బందితో రివ్యూ నిర్వహించి లబ్ధిదారులపై ముఖ ఆధారిత ఆధార్తో కూడిన ఈకేవైసీ 100 పూర్తి వెంటనే చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

## ప్రతి బుధవారం జనవాణి కార్యక్రమం

**రాంబిల్లి ప్రభాతవార్త**



ఎలమంచిలి జడ్పీ గెస్ట్ హౌస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రతి బుధవారం జనవాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ అన్నారు, ప్రజలు ఎటువంటి సమస్య వచ్చినా పార్టీలతో సంబంధం లేకుండా అర్జీలను అందించాలని వాటిని వీలైనంత తొందరలో సమస్యలను సంబంధిత అధికారులతో పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తానని అన్నారు, రాంబిల్లి మండల కార్యకర్తలు ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రతి బుధవారం నా దృష్టికి తీసుకురావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లా జనసేన సమన్వయకర్త సుందరపు సతీష్ కుమార్, రాంబిల్లి జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి మార్చుకోవాలి

### - రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**పాయకరావుపేట, జూలై 16, ప్రభాతవార్త**



మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి మార్చుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఇక్కడి చేనేత సహకార సంఘం కార్యాలయానికి విచ్చేసిన ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ వ్యవహార శైలిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రప్పా రప్పా అని వైసీపీ నేతలు అనడాన్ని జగన్ సమర్థించడం పట్ల ఫైరయ్యారు. దీన్ని బట్టి చూస్తుంటే మాజీ సీఎం జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఎద్దేవా చేశారు. 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యల పట్ల ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. వైసీపీ శ్రేణుల వ్యవహార శైలి, ఆ వ్యాఖ్యలు జగన్ రెడ్డికి తప్పుల్లా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తుంటే ప్రసన్నకుమార్ రెడ్డి జగన్ దగ్గరే నేర్చుకున్నట్లు కనిపిస్తోందని చురకలు అంటించారు.రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని దుయ్యబట్టారు. రౌడీషీటర్లు ,బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగట్టుకోని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తుండడం విచారకరమన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ చేస్తున్న కార్యక్రమాలపై కూడా ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలని రాష్ట్ర హోంమంత్రి అనిత హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు),పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు,ఆ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ రమకుమారి,వేంపాడు పిఎసిఎస్ చైర్ పర్సన్ వెలగా శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణరావు,చేనేత సహకార సంఘం ప్రతినిధులు,చేనేత కార్మికులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## నాగులాపల్లిలో విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

**అనకాపల్లి, జూలై 16, ప్రభాతవార్త**



నాగులాపల్లి గ్రామంలో విలువైన పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైంది. స్థానిక కూటమి నాయకుని కనుసన్నల్లో పంచాయతీ కార్యదర్శి సారథ్యంలో దర్జాగా భూ దందా సాగడం విశేషం. గతంలో నాగులాపల్లి పాలకవర్గం పంచాయతీ స్థలంలో షాపుల నిర్మాణం చేపట్టింది. ఈ షాపుల ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. ఈ షాపుల వెనుక గ్రామానికి సంబంధించి ప్రధాన డ్రైనేజీ ఉంది. గ్రామంలో మురుగు నీరు అంతా ఈ కాలువ గుండా ప్రవహించి సాగునీటి కాలువలో కలుస్తుంది. ఈ కాలువ నిర్వహణ కోసం మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కర్ కొంత స్థలాన్ని విడిచి పెట్టడం జరిగింది. ఈ స్థలంపై కూటమి నాయకుని కన్ను పడింది. అంతే అక్కడ రాత్రికి రాత్రే పునాదులు లేచిపోయాయి. కాలువ నిర్వహణ కోసం వదిలేసిన స్థలంలో నిర్మాణం ఏంటి అంటూ మాజీ సర్పంచ్‌తో పాటు ప్రస్తుత సర్పంచ్ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువ శుభ్రం చేయాలంటే జెసీబీ వెళ్లడానికి లేదా కాలువ మరమ్మతులు చేయడానికి అవకాశం లేకుండా పంచాయతీ స్థలాన్ని పాలకవర్గం కాని అధికారుల అనుమతి లేకుండా ఆక్రమణదారునికి దారాదత్తం చేయడం విశేషం. పంచాయతీ ఆదాయం పెంచుకోవాలంటే పాలకవర్గం తీర్మానంతో చేయాలి. షాపులు నిర్మించి బహిరంగ వేలం వేయాలి. ఇవేం లేకుండా లక్షలాది రూపాయల విలువైన స్థలంలో దొడ్డిదారిన దర్జాగా నిర్మాణం చేస్తున్నారంటే ఈ బరితెగింపు వెనుక కూటమి నాయకుని హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా వ్యవహరిస్తున్న ఈ నాయకుని వైఖరిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి పై కూడా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి పంచాయతీ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు.



## మంత్రి నారాయణ కలిసిన క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్

**ఎలమంచిలి, జూలై 16, ప్రభాతవార్త**



సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలోని పాల్గొనేందుకు ఎలమంచిలి వచ్చిన మంత్రి నారాయణ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ప్రభుత్వం ఈ సంవత్సరకాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను పూర్తిస్థాయిలో వివరించాలని సూచించారు.

## ఐటీడీఏ వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇవ్వాలి

**చింతపల్లి, జూలై 16, ప్రభాతవార్త**



వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వము సబ్సిడీతో ఇవ్వకపోవడంతో ప్రైవేట్ షాపుల నుంచి ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్న గిరి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గిరిజన ప్రాంతంలో ప్రతి సంవత్సరం వ్యవసాయ పనిముట్లు గిరి రైతులకు సబ్సిడీతో ఇస్తామని ఆశలు చూపించడం తప్ప ఇచ్చేది కనిపించడం లేదని పలువురు గిరిజన రైతులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇస్తామని చెప్పి మోసం చేశారు తప్ప ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ కూటమి ప్రభుత్వంలో అయినా ఇస్తారని ఎన్నో ఆశలతో ఎదురు చూశామని పలువురి రైతులు చెప్పారు. ఈ మధ్యకాలంలో పాడేరు ఐటీడీఏ జిల్లా కలెక్టర్ ప్రకటనలు కూడా చేశారని ఇప్పుడు కూడా ఆశలు నిరాశలు అయ్యే సూచనలు కనిపిస్తున్నాయని. ఈ సీజన్ లో ఇవ్వకపోతే ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చే సూచనలు కనిపించక పోవడంతో ప్రైవేట్ షాపుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి అప్పులు చేసి తీసుకోవలసి వస్తుందని గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పనిముట్లు టిల్లర్లు ఎక్కువ మంది గిరి రైతు కొనుగోలుచేస్తున్నారని ప్రభుత్వము ఐటిడిఏ తక్షణమే స్పందించి సబ్సిడీతో రైతులకు పనిముట్లు ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## జోరుగా తెదేపా గ్రామకమిటీలు

**అనంతగిరి ప్రభాతవార్త**




తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు మండలంలో జోరుగా సాగుతున్నాయి పార్టీ అబ్జర్వర్ డి వెంకటరమణ సమక్షంలో కొత్తూరు కాశీపట్నం ఎన్ ఆర్ పురం చిలకలగెడ్డ భీంపోలు పంచాయతీ లలో ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకున్నారు. అబ్జర్వర్ వెంకట రమణ మాట్లాడుతూ ఎన్నికైన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబు ఆనంద్ జోగులు సుబ్బారావు బి లక్ష్మణ రావు, నరేంద్ర సుందరరావు నిర్మల తదితరులు పాల్గొన్నారు

## ఏడిఎంహెచ్ ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - ఐటిడిఏ ఇన్చార్జి పిఓ జె.సి డాక్టర్ ఎం. జె .అభిషేక్ గౌడ

**పాడేరు,జూలై16, ప్రభాతవార్త**

ఐటీడీఏ భవనంలో జ్వరాల పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఐటిడిఎ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సీజనల్ జ్వరాలు, మలేరియా జ్వరాలపై ఫిర్యాదులు స్వీకరించి తగిన వైద్య సహాయం అందిస్తారని పేర్కొన్నారు. గ్రామాలలో జ్వర బాధితులు ఉంటే 08935 251737 లేదా 63039 21374 ఫోన్ చేసి సమాచారం అందిస్తే వైద్య సేవలు అందిస్తారని చెప్పారు.

## మొబైల్ టవర్ల నిర్మాణానికి జాయింట్ సర్వే

### - జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జూలై 16, ప్రభాతవార్త**



మొబైల్ టవర్ల నిర్మాణానికి రెవెన్యూ, ఫారెస్టు, నెట్వర్క్ అధికారులు జాయింట్ సర్వే చేసి భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సెల్ టవర్ల నిర్మాణాలు ఎట్టి పరిస్థితిలోను పూర్తి చేయాలని అన్నారు. సెల్ టవర్ల నిర్మాణాలకు ప్రభత్వం నుండి ఒత్తిడి ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి అటవీ శాఖ రెవెన్యూ, బి ఎస్ ఎన్ ఎల్, ఎయిర్ టెల్, జియో, గిరిజన సంక్షేమ ,పంచాయతీరాజ్ (పి ఐ యు) విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ సర్వే నివేధికలు సమర్పించాలని ఆదేశించారు. సెల్ టవర్ల నిర్మాణాలకు గుర్తించిన భూములపై గ్రామ సభలు తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. నిర్మాణంలో ఉన్న టవర్లను వేగంగా పూర్తి చేసి సమాచార వ్యవస్థను మారుమూల గ్రామాలకు అందించాలని అన్నారు. అటవీ ప్రాంతాలలో జియో 7, బి ఎస్ ఎన్ ఎల్ 5, అటవీ అనుమతులు ఇవ్వాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ అరకు డివిజన్పరిధిలో 30 రహదారులకు, 36 రీచ్ లకు అటవీ శాఖకు ఫారం ఎ పంపించడం జరిగిందన్నారు. 13 పనులకు జాయింట్ సర్వే పూర్తి చేసారని చెప్పారు. అటవీ శాఖ ఫారం బి లో అనుమతులిచ్చారని పేర్కొన్నారు. పాడేరు, నర్సీపట్నం డివిజన్ల పరిధిలో అటవీశాఖ అనుమతులకు 15 ప్రతిపాదనలు వచ్చాయని అన్నారు. వాటికి జాయింట్ సర్వే పూర్తి చేసారని అన్నారు. వెంటనే రహదారి నిర్మాణాలు ప్రారంభించాలని చెప్పారు. అనుతులు జారీ చేసిన పనులు జాప్యం చేయకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు చురుగ్గా పని చేసి రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు డి ఎఫ్ ఓ పి. వి. సందీప్ రెడ్డి, అరకు గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణు గోపాల్, పాడేరు ఎ ఇ దుర్గా ప్రసాద్, జియో, ఎయిర్టెల్, బి ఎస్ ఎన్ ఎల్ పి ఐ యు అధికారులు విసిలో పాల్గొన్నారు.

## 18న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు, జూలై 16, ప్రభాతవార్త**

ఈ నెల 18 వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు డివిజన్ లోని చింతపల్లి సెక్షన్ లో 33 కేవీ చింతపల్లి ఫీడర్ మరమత్తులు నిమిత్తం దారకొండ, చింతపల్లి, మరియు జి.కే వీధి మండలాలులో అన్ని గ్రామాలకు, కొయ్యూరు సెక్షన్ 33 కేవీ గొలుగొండ ఫీడర్ మరమత్తులు నిమిత్తం కొయ్యూరు మండలంలో అన్ని గ్రామాలకు జి.మాడుగుల సెక్షన్ లో 11 కేవీ కొక్కిరపల్లి ఫీడర్ మరమత్తులు నిమిత్తం కొక్కిరాపల్లి, పాలమామిడి, గెమ్మెలి, వంజరి, లువ్వసింగి గ్రామాలకు మరియు పాడేరు సెక్షన్ లో 11కేవీ బాకూరు(అడ్డుమండ) ఫీడర్ మరమత్తులు నిమిత్తం అడ్డుమండ, కొంతలి, ములియాపుట్టు, బారాపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వేణుగోపాల్ బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఈ నెల 18 వ తేదీన శుక్రవారం ఉదయం 10గంటలు నుండి సాయంత్రం 4గంటలు వరకు పాడేరు డివిజన్ లో పెదబయలు సబ్ స్టేషన్ లో కొత్త బ్రేకర్ పెట్టుట నిమిత్తం పెదబయలు మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాల్ కోరారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దంపతులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్: జహంగీర్

**చింతూరు జూలై 16 ప్రభాతవార్త**




రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి,ఆమె భర్త మఠం విజయ భాస్కర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమని చింతూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏండి జహంగీర్ హెచ్చరించారు. బుధవారం చింతూరులో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రంపచోడవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే శిరీష దేవి మఠం విజయభాస్కర్లు అనునిత్యం శ్రమిస్తున్నారని, చిన్న సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి వాటిని పరిష్కారం చేయటంతో పాటు తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గతానికి భిన్నంగా రంపచోడవరం ప్రజల సౌకర్యార్థం తమ సొంత వాహనాన్ని అంబులెన్స్‌గా మార్చిన ఘనత ఎమ్మెల్యే శిరీష దేవికి ఆమె భర్త మఠం విజయభాస్కర్ కే దక్కుతుందని అన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైసిపికి మాత్రమే ఉందనీ ఆయన విమర్శించారు. రంపచోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసిన ఏడాదిలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని,గతంలో గోతుల మయంగా ఉన్న రోడ్లను ఏడాది కాలంలోనే మరమ్మతులు చేశారని అనేక గ్రామాలకు రహదారులు మంజూరి అయినాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే శిరీష దేవి జీతం డబ్బులతో అనేక పిహెచ్ సి లకు ఇన్వర్టర్ లను అందించి చరిత్ర సృష్టించారని గతంలో రంపచోడవరం నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దిక్కు లేదని ఇప్పుడు ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీ స్పీకర్ వద్ద ప్రత్యేక అనుమతి తీసుకొని రంప చోడవరం నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘంగా మాట్లాడిన విషయం సుదీర్ఘంగా చర్చించిన విషయం అనేక టీవీ ఛానల్ లో పత్రికల్లో వచ్చింది చదవలేదా, లేక మీకు తెలియదా అని ప్రశ్నించారు? ప్రశ్నించారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా మేము ఉన్నాం అని మనో స్థైర్యం కల్పించి న గొప్పతనం మఠం విజయభాస్కర్ కే సాధ్యమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన షాక్ తో బుద్ధి తెచ్చుకొని మెలగాలని, తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బొక్కిలి రాంబాబు, కుంజ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవనం శిథిలం... భయం భయంగా విద్యాభ్యాసం...!

### - చీడిపల్లి ఎంపీపీ పాఠశాల భవన మరమ్మతులు చేపట్టండి


**కొయ్యూరు, జూలై 16, ప్రభాతవార్త**



పూర్తిగా శిథిలమైన పాఠశాల భవనంలో దినదినం భయం భయంగా విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్న వైనం మండలంలోని బూదరాళ్ల పంచాయతీ, చీడిపల్లి ఎంపీపీ పాఠశాలలో నెలకొంది. అతి మారుమూల చీడిపల్లి గ్రామంలో సుమారు 100 కుటుంబాలున్నాయి. గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో 46 మంది విద్యార్థులు విద్యానభ్యశిస్తున్నారు. గతంలో 2014 ఫిబ్రవరి నెలలో ఎంపీపీ పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేశారు. అయితే సరిగ్గా ఏడాది రాకమునుపే అప్పట్లో కురిసిన భారీ వర్షాలకు 2015 ఫిబ్రవరి నెలలోపే రేకులు నేలకూలాయి. అప్పటి నుండి నేటి వరకు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు స్పందించి చీడిపల్లి గ్రామం ఎంపీపీ పాఠశాల భవనానికి మరమ్మత్తులు చేపట్టడం గానీ, లేదా నూతనంగా అదనపు తరగతి గదిని మంజూరు చేయాలనీ పాఠశాల విద్య కమిటీ చైర్మన్ బోనంగి హరిమూర్తి, గ్రామ పెద్దలు కొరవంగి బుజ్జిబాబు, పలాసి రాంబాబు, కొరవంగి లక్ష్మణరావు స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్‌లు కోరుతున్నారు.

## మంచి, చెడు స్పర్శలు, పోక్సో చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి:ఎస్ఐ వెంకటేశ్వరరావు

**చింతపల్లి జూలై 16 ప్రభాతవార్త**



మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో మంచి స్పర్శ, చెడు స్పర్శ స్పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టాలపై అవగాహన కలిగించడంతో పాటు విద్యలో ఏ విధంగా రాణించాలి, విద్య వలన కలిగే ఉపయోగాలు, చెడు మార్గాల వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ ఎస్ ఎన్ రాజు, వసతి గృహ అధికారిని నూకరత్నం, ఉపాధ్యాయులు వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


8లో

## గోవా గవర్నర్‌గా అశోక్ నియామకం ఎంతో ఆనందకరం : స్పీకర్ అయ్యన్న

ఉత్తరాంధ్రకు గర్వ కారణం - సీఎంఆర్ అధినేత మావూరి

ఆక్రమణల క్రమబద్ధీకరణపై

## ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాఖ, భీమిలి డివిజన్ల రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్


9లో

సుపరిపాలనలో తొలి అడుగు..

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

పట్టణంలోని ఏడో వార్డులో పర్యటించిన మంత్రినారాయణ.. 107 కోట్లతో మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి.. రెండు కోట్లు డ్రైనేజీకి తక్షణ నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి..


8లో

రాష్ట్రంలో చేనేత రంగం

# అభివృద్ధికి పెద్దపీట

రాష్ట్ర హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత -చేనేత కార్మికులకు అండగా ఉంటా -చేనేత కార్మికుల కష్టం ఎక్కడికీ పోదు -పాయకరావుపేట జమదాని చేనేత చీరలకు జాతీయ స్థాయిలో గుర్తింపునకు కృషి చేస్తా



పాయకరావుపేట,జూలై 16 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేనేత రంగం అభివృద్ధికి కృతనిశ్చయంతో ఉన్నట్లు రాష్ట్ర హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత తెలిపారు.సుపరిపాలన తొలి అడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం ఆమె టిడిపి శ్రేణులతో కలిసి పట్టణంలోని చేనేత సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జమదాని చీర్లు తయారుచేసే చేనేత కార్మికులతో 8వ పేజీలో

## గంగవరం పోర్టు లింక్ రోడ్ త్వరలో పూర్తి

ఎంపీ శ్రీ భారత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా


8లో



## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల


8లో

## బృహత్ ప్రణాళికపై సలహాలు, సూచనల స్వీకరణకి అనూహ్య స్పందన

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 16, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎ రూపొందించిన బృహత్ ప్రణాళిక - 2041పై సలహాలు సూచనల స్వీకరణకి అనూహ్య స్పందన లభించింది. బుధవారం ఉదయం విఎం ఆర్‌డిఎ కార్యాలయంలో మూడవ అంతస్తు సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో విఎం ఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్ స్వయంగా వినతులు స్వీకరించారు. నగర ఎమ్మెల్యేలు విష్ణు కుమార్ రాజు, వంశీ కృష్ణ శ్రీనివాస్, విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతి రాజు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జీవీఎంసీ కార్పొరేటర్లు ఎస్.పద్మారెడ్డి, స్టాలిన్ తదితరులు పాల్గొని తమ 8వ పేజీలో



## సైబర్ నేరాల కేంద్రాలపై విశాఖ సీపీ ఉక్కుపాదం

సౌత్ ఈస్ట్ ఆసియా దేశాలకు మానవ రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్ -నలుగురు యువతి యువకులను రక్షించిన వైనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



8లో

పార్టీ మారిన

## వైసీపీ కార్పొరేటర్లకు బిగ్ షాక్..

కూటమి పార్టీలో చేరిన వైసిపి కార్పొరేటర్లకు ఎన్నికల అధికారి నోటీసులు జారీ -7 రోజులలో వివరణ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశం -సందిగ్ధంలో వైసీపీ కార్పొరేటర్లు



9లో

## అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచ రికార్డులు

గీతంలో ఇస్రో చైర్మన్ నారాయణన్




8లో

# గోవా గవర్నర్‌గా అశోక్ నియామకం

విశాఖపట్నం ప్రతినిధి, జులై16, ప్రభాతవార్త

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతి రాజుని నియమించిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షపూర్వకంగా స్వాగతించారు. బుధవారం విజయనగరంలో గవర్నర్ అశోక్ గజపతి రాజుని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ "పూసపాటి అశోక్ గజపతి రాజుని గోవా గవర్నర్‌గా నియమించిన ఈ శుభవార్తతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా పండగ వాతావరణం నెలకొందని అన్నారు. 1983 నుంచి ఆయనతో కలిసి పనిచేశామని, నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుండే అశోక్ మాకు మార్గదర్శకులుగా, సహోదరులుగా ముందుండి నడిపించారని అన్నారు. అంకితభావం కూడా ఇబ్బంది పరిస్థితుల్లో అన్ని పార్టీల నాయకులు అశోక్‌ని గౌరవించడం ఆయన న్యాయబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు ప్రతిరూపంగా నిలుస్తుంది," అని అన్నారు. అటువంటి మహనీయుడికి గోవా గవర్నర్ పదవిని కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "గత ఐదేళ్లుగా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ ఆయనకు అండగా నిలిచిన విజయనగరం జిల్లావాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ రాజవంశీయులు, ఉత్తరాంధ్ర ప్రజలకు చిరపరిచితులైన అశోక్ గజపతి రాజుని నియమించడం ఉత్తరాంధ్రకు గర్వ కారణమని అన్నారు.

# అంతరిక్ష రంగంలో..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 16, ప్రభాతవార్త

అంతరిక్ష రంగంలో గడచిన 63 సంవత్సరాలలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) గణనీయమైన ప్రగతిని సాధించిందని ఇతర దేశాలకు సహితం ఉపగ్రహ సాంకేతికతను అందించే స్థాయికి చేరుకుందని ముఖ్యంగా అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించి 9 అంశాలలో ప్రపంచ రికార్డులు నెలకొల్పామని ఇస్రో చైర్మన్, అంతరిక్ష విభాగం కార్యదర్శి డాక్టర్ వి.నారాయణన్ వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇస్రో ఇప్పటి వరకు 101 అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేసిందని అలాగే 35 దేశాలకు సంబంధించి 434కు పైగా ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించిందని ఆయన తెలిపారు. జి-20 దేశాలకు ప్రత్యేక ఉపగ్రహాన్ని 70 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అంతరిక్ష ప్రయోగాలు ఇస్రోకు ఇప్పుడు మంచినీళ్లప్రాయంగా మారాయని ఆయన తెలిపారు. భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్ల అంతరిక్షంలోకి వెళ్ళి సురక్షితంగా తిరిగి రావడానికి తీసుకున్న జాగ్రత్తలను ఆయన వివరించారు. అంతరిక్ష ప్రయోగాలు మానవాళి శ్రేయస్సు కోసం ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఇస్రో పరిజ్ఞానంతో దేశంలో వివిధ రంగాలకు, ప్రజలకు ఉపయోగపడే దాదాపు 50 పైగా సాంకేతిక అంశాలను అందించామని వాటి విలువ కోట్లలో ఉంటుందని ఆయన తెలిపారు. ఇస్రో సహకారంతో వాతావరణం, ఆహార భద్రత, దేశరక్షణ, మత్స్య సంపద ఉనికి, అడవుల పరిరక్షణ, టెలి ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్‌కు సహితం ఇస్రో సహకారం అందించిందని ఆయన వెల్లడించారు. ఇస్రో, నాసా సంయుక్తంగా పనిచేస్తున్నాయని ఇతర దేశాలు సహితం అంతరిక్ష సాంకేతిక సహకారాన్ని ఆశిస్తున్నాయని ఆయన తెలిపారు. చంద్రయాన్ 3 ప్రాజెక్టును విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలిపారు. విద్యా సంస్థలతో కలిసి పనిచేయడానికి ఇస్రో సిద్ధంగా ఉందని ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల ద్వారా ఆసక్తి గల పరిశోధకులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ ఇస్రో సాధిస్తున్న ప్రగతి దేశానికి గర్వకారణం అన్నారు. ఇస్రో సాంకేతిక పరిజ్ఞానం అంతరిక్ష ప్రయోగాలకే కాకుండా వరద నిర్వహణ, వైకల్యం ఉన్నవారికి కృత్రిమ అవయవాల తయారీ వంటి ప్రయోజనాలను అందిస్తోందన్నారు. అంతరిక్ష విజ్ఞానం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఇస్రో కొత్త రూపును ఇవ్వగలదన్నారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ, గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, వివిధ కళాశాలల డీన్‌లు, ప్రిన్సిపాల్స్, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు..

ఎలమంచిలి, జూలై 16, ప్రభాతవార్త



పట్టణంలోని ఏడో వార్డులోని సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్ర మంలో పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి పాలన అందించడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఏడవ వార్డులోని ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలతో పాటు ఏ ఏ పథకాలు ప్రభుత్వ అందిస్తుందో వివరించారు. అనంతరం స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టడానికి ఎన్నో కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఈ కంపెనీలు ముందుకు రాడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. కంపెనీలు వస్తే నిరుద్యోగ సమస్య కూడా తగ్గుతుందని అన్నారు. మున్సిపాలిటీ స్వయం ప్రతిపత్తి తో కూడుకున్నదని మున్సిపాలిటీలో వచ్చే పన్నులన్నీ మున్సిపల్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని అందులో తీర్మానం చేసి ఆ నిధులు ఖర్చు చేయవచ్చని కానీ గత ప్రభుత్వం అన్ని శాఖలను నిర్వీర్యం చేసిందని ఒక్క పైసా కూడా లేదని అన్నారు. నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మరికొందరు నాయకులు మున్సిపాలిటీలోని డ్రైనేజీ మంచినీటి గురించి తన దృష్టికి తీసుకు వచ్చారని తక్షణమే మంచినీటికి సంబంధించి 107 కోట్లు , డ్రైనేజీ కి రెండు కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కొంతమంది కార్యకర్తలు సమస్యలు ఉన్నాయని తన దృష్టికి తీసుకు వచ్చారని వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకుడు నారా లోకేష్ , ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా టిడిపి అధ్యక్షులు తాతయ్య బాబు, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కొలుకులూరి విజయబాబు, కరణం రవికుమార్, గొర్లి బాబురావు, దంట్ల వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 16, ప్రభాతవార్త



పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తయినా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. బుధవారం పినగాడి పంచాయితీ పరిధిలో 1 కోటి 50 లక్షల రూపాయలతో రోడ్లు, కాలువలు, మంచినీటి పథకం ప్రారంభించినా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ప్రారంభోత్సవం చేశారు. పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ గతంలో శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పినగాడి పంచాయతీ పరిధిలో 1కోటి 50 లక్షల రూపాయలతో చేసిన పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి వీధుల్లో రోడ్లు, కాలువలు, మంచినీటి పథకం, ప్రారంభించడంతో స్థానిక ప్రజలలో ఆనందం కనిపించింది. సంవత్సరకాలంలో పెందుర్తి నియోజకవర్గంలో 229కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. 229 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలపై బుక్ రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. కూటమి నాయకులు మధ్యన మనస్పర్థలు ఉన్నాయని కొంతమంది ప్రచారం చేస్తున్నారు అలాంటివారికి ఈ పినగాడి పంచాయితీ వేదికగా చెప్తున్నాను తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు ఎవరిని దూరం చేసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. పినగాడి టిడిపి నాయకులు బైలపూడి హరి గోపాల్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామంటే కూటమి నాయకులతో కలిసి పనిచేస్తున్నట్లు కాదా అని అడుగుతున్నా..టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులంతా నాకు సమానమే ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే పరిస్థితి లేదని అన్నారు. కూటమి నాయకులు అందరూ కలిసి పనిచేస్తేనే నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారని, ఏ పార్టీ కార్యకర్త అయినా నాయకుడైన మా ఊరిలో ప్రధాన సమస్య ఉందని తెలియజేస్తే ఖచ్చితంగా ఆ పనులను పూర్తిచేసే బాధ్యత ఒక ఎమ్మెల్యేగా నేను చేసి చూపిస్తున్నానని అన్నారు. రాష్ట్రానికి ఆర్థికంగా ఎంత ఇబ్బందులు ఉన్నా ఒక్క నియోజకవర్గానికి 229 కోట్ల రూపాయలు పనులు జరిగాయంటే అది ఎన్డీఏ కూటమి పనితనమని తెలియజేస్తున్నానని అన్నారు. పెందుర్తి మండలం ఎంపీడీవో అప్పల రాజు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిఇ పివి రమణమూర్తి, ఏఈ లక్ష్మణ్, ఎంపీపీ నాగమణి , నియోజవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గొర్లి రాము నాయుడు, సరిపిల్లి ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, జెర్రిపోతుల పాలెం గ్రామ సర్పంచ్ మడక అప్పల రాజు, ఆసకపల్లి గ్రామ సర్పంచ్ కర్రి నర్సింగరావు, నారపాడు పంచాయతీ గ్రామ సర్పంచ్ మామిడి శంకర్రావు, సబ్బవరం వైస్ ఎంపీపీ మామిడి కొండాజి, జంగాలపాలెం సర్పంచ్ గొరపిల్లి నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు కొరుపోలు రామ నాయుడు, కరకదేవుడు, కర్రీ కనకరాజు రావు, బొడ్డపు శ్రీనివాసరావు, పినగాడి గ్రామం సీనియర్ నాయకులు బైలపూడి హరి గోపాల్,ఇందుల రమణ, సింహాచలం నాయుడు, పిల్లా జగన్మోహన్, బిగిడి రామ గోవింద్, కరణం నరసింహ రావు, వార్డు అధ్యక్షులు కాకి బాబు, పిన్నింటి పార్వతి, డిబిఎల్ నాయుడు, కంచిపాటి మధు, రాపర్తి కృష్ణమోహన్, పినగాడి గ్రామ పంచాయతీ నాయకులు వనం కనకరాజు, బయలుపూడి ఉమా మహేశ్వరరావు, సింహాద్రి అప్పుడు, వెన్నెల సత్తిబాబు, అమర పిన్ని రాజేష్, రామ్ కుమార్, ఆకుల ధర్మారావు, కోట్ని మోహన్ రావు, బంతి కోళ్ల పద్మా, కంచిపాటి రాంబాబు, శేఖర్, గండి దుర్గాప్రసాద్, కుమారస్వామి, కాళ్ల శ్రీను, ఎడారి వెంకట, రాపర్తి కిషోర్, గొర్ల అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, మడక బంగార్రాజు, హాస్పిటల్ మెంబర్ వరూధిని, మంత వాగసుధ,లక్కి గోవింద్, హైమావతి, కోరుకొండ వరాహ, అక్కిరెడ్డి నరసింహమూర్తి, ఉగ్గిన అచ్చి బాబు, జై కుమార్ పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కులో రెండవ విడత విఆర్ఎస్‌కు విశేష స్పందన

## 1152 మంది ఉద్యోగులు దరఖాస్తు

గాజువాక,జులై 16,ప్రభాతవార్త




విశాఖ ఉక్కు కర్మాగారంలో రెండవ విడత విఆర్ ఎస్(స్వచ్ఛంద ఉద్యోగ విరమణ)కు ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఆఖరి రోజైన మంగళవారం సాయంత్రానికి అందిన సమాచారం మేరకు ఎగ్జిక్యూటివ్‌లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు కలిపి మొత్తం సుమారు 1152 మంది వరకూ దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ నెల 18 వతేదీ లోగా తమ దరఖాస్తులను ఉపసంహరించుకునే అవకాశం యాజమాన్యం కల్పించింది. అయినా ఈ సంఖ్యలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని ఉద్యోగ వర్గాలు భావిస్తున్నాయి.

### మొదటి విఆర్ఎస్ కన్నా రెండొవ స్పందన అధికమే....

2025 జనవరి నెలలో ఉక్కులో మొట్టమొదటి సారిగా విఆర్ఎస్ ప్రకటించడంతో అప్పట్లో ఎగ్జిక్యూటివ్‌లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు కలిపి మొత్తం సుమారు 1600 మంది వరకూ ధరఖాస్తు చేయగా, యాజమాన్యం సుమారు 1140 మందికి విఆర్ఎస్‌కు ఆమోదం తెలిపింది. ఆతరువాత ఈ మూడునెలల్లో సుమారు 400 మంది వరకూ అధికారులు, కార్మికులు ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఉక్కులో మళ్ళీ రెండవ విడత విఆర్ఎస్‌ను జూన్ నెలలో ప్రకటించారు.

### ఉక్కు పరిస్థితుల్లో మార్పు కారణంగా వెల్లువెత్తిన దరఖాస్తులు..

ప్రస్తుతం ఉక్కులో పరిస్థితులు చాలా త్వరగా మారిపోయాయి. మేన్ పవర్ తగ్గిపోవడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరిగిపోయింది. క్రమశిక్షణా చర్యలు కూడా భయపెడుతున్నాయనే చెప్పాలి. చాలామంది సీనియర్ ఉద్యోగులు సర్వీస్ చివరికి వచ్చేసారు. నెలవారీ జీతాలు సమయానికి ఇవ్వకపోవడంతో బాటు,పూర్తిగా కూడా ఇవ్వటం లేదు. హెచ్ ఆర్ ఏ వంటి అలవెన్సులు ఆపివేయడమే కాకుండా, ఉక్కునగరం లో నివసించే కార్మికులకు విద్యుత్ చార్జీలను దారుణంగా పెంచివేసారనే విమర్శ ఉంది. మరోవైపు ఉక్కులోని కీలక విభాగాలను ఒక ప్రణాళిక ప్రకారం ప్రయివేటు వారికి అప్పగించేస్తున్నారు. దాంతో భవిష్యత్తులో తమ భవిష్యత్తుపై ఉక్కు ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందని అంటున్నారు. ఈ పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంలో చాలామంది సీనియర్ అధికారులు, కార్మికులు ప్లాంట్ నుండి విఆర్ ఎస్ తీసుకుని వెళ్లిపోవడమే మంచిదని అనుకోవడంతోనే రెండవ విఆర్ఎస్‌కు ఎక్కువమంది దరఖాస్తు చేసారని అంటున్నారు. అయితే ఈ రెండవ విడత విఆర్ ఎస్ లో ఉక్కు యాజమాన్యం ఎంత మంది ఉద్యోగుల దరఖాస్తులను అమోదిస్తుంది అనేది తెలియాల్సి ఉంది. అందుతున్న సమాచారం ప్రకారం మొదటి విడత కన్నా తక్కువ మందికే విఆర్ఎస్‌కు ఆమోదిస్తారని తెలుస్తోంది.

# సైబర్ నేరాల కేంద్రాలపై విశాఖ సీపీ ఉక్కుపాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

నిరుద్యోగులే టార్గెట్.. అమాయకులను కాంబోడియా, మయన్మార్, థాయిలాండ్, లావోస్ లాంటి సౌత్ ఈస్ట్ ఆసియా దేశాలకు ఉద్యోగం పేరుతో వల వేసి సైబర్ నేరాలను చేయిస్తున్న సైబర్ నేరాల కేంద్రాలపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఉక్కుపాదం మోపారు. డేటా ఎంట్రీ ఉద్యోగాల యువకులను కంబోడియాకు హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠాను అరెస్ట్ చేసారు .. బుధవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ బాగ్చి వివరాలను వెల్లడించారు. మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలలో పనిచేస్తున్న చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీలకి తరలిస్తున్న ఏజెంట్లను , అక్కడ పనిచేసి తిరిగి మళ్ళీ అదే నేరాలు చేయట కొరకు వెళ్ళటానికి ప్రయత్నం చేస్తున్న వారిని గుర్తించి 9 కేసులలో 22 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు ఆయా ముఠా చేతుల్లో మోసపోయిన 85 మంది అమాయకుల్ని స్వదేశానికి రప్పించి రక్షించడం జరిగిందన్నారు. తాజాగా ఈ నెల 14వ తేదీన కంబోడియా సంబంధించిన దేశాలకు నలుగురు యువతి యువకలను డేటా ఎంట్రీ ఉద్యోగాలని చెప్పి పంపించడానికి ప్రయత్నించిన ముఠాను గుర్తించారు. ఈ మేరకు గాజువాకకి చెందిన ఏజెంట్ సురేష్ , ఆదిలక్ష్మి అలియాస్ అను లను విశాఖ విమానాశ్రయం వద్ద అరెస్ట్ చేసి అమాయకులను రక్షించడమే కాకుండా చైనా సంబంధిత నేరాల్ని అంటుకట్ట వేసినట్టు సీపీ తెలిపారు. సురేష్ ఇంతకీ ముందే కంబోడియా వెళ్లి అక్కడ చైనా స్కామం కంపెనీలో పనిచేసాడనీ సీపీ తెలిపారు. అలానే అక్కడ విజయ్ కుమార్ అలియాస్ సన్నీ అనే వ్యక్తితో పరిచయం పెంచుకొని ఇటీవల ఇండియాకి వచ్చి సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో కంబోడియాలో ఉన్నవారికి ఏజెంట్‌గా మారి నిరుద్యోగ యువతని మాయమాటలు చెప్పి ఆదిలక్ష్మి సాయంతో విజయ్ కుమార్ సూచనలతో కంబోడియాకి పంపిస్తున్నట్టు పోలీసుల విచారణలో బయటపడింది. ఈ ముఠా ఇప్పటి వరకు 12 మంది అమాయకులను పంపించినట్టు విచారణలో తేలింది. నిందితుల నుండి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్,రూ. 50 వేలు, 2000 డాలర్లు, 20 సిమ్ కార్డ్స్ స్వాధీనపరుచుకున్నారు. కేసు దర్యాప్తులో ఉత్తరాంధ్ర నుంచి సుమారు 500 మంది వరకు కంబోడియా దేశంలో సైబర్ స్కాం కంపెనీలో పని చేస్తున్నట్టు తెలిసిందనీ, వారందరూ కూడా తిరిగి వారి సదేశానికి రావాలని తెలియజేస్తున్నామన్నారు. ఒకవేళ అలా చేయని పక్షాన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. నకిలీ రిక్రూట్మెంట్ ఏజెంట్లు/కన్సల్టెన్సీల ద్వారా ఎవరైనా మోసపోయినా , మీకు సంబంధించిన వాళ్ళు ఎటువంటి నేరాల్లో విదేశాల్లో చిక్కుకుపోయిన, సంబంధిత పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేయాలన్నారు.. లేదా పోలీస్ కమిషనర్ ఫోన్ నెంబర్ 7995095799 కి ఫిర్యాదు చేసినా తక్షణం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంధన్నార్రు.

# బృహత్ ప్రణాళికపై సలహాలు, సూచనల స్వీకరణకి అనూహ్య స్పందన

7వ తరువాయి ..

పరిధిలోని, తమ దృష్టికి వచ్చిన మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. మాస్టర్ ప్లాన్ లోని లోపాలను సరిచేయాలని సూచిస్తూ వినతులు అందజేశారు. వీరితో పాటు విఎంఆర్‌డిఎ పరిధిలోని ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులు, పలు రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని వినతులు అందజేశారు. వినతులను పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ తెలిపారు.

### వచ్చిన ముఖ్యమైన వినతులు

రుషికొండ సర్వే నెంబర్ 25లో ఎ1 గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ప్రతిపాదిత 60 మీటర్ల రహదారిని విభాగిని నుండి ఇరువైపులా 30 మీటర్లు ఉండేవిధంగా మాత్రమే అలైన్మెంట్ ఉండాలని స్థానిక స్థల యజమానులు కోరారు. దసపల్లా హిల్స్ సర్వే నెంబర్ 1196లో నౌరోజీ రోడ్ నుంచి వాల్తేరు మెయిన్ రోడ్డు కి కలిపే రహదారి విస్తరణ ప్రస్తుతం నిలిపివేయాలని దసపల్లా హిల్స్ లే అవుట్ స్థలాల యజమానులు కోరారు నిడిగట్టు గ్రామంలో ప్రతిపాదిత 24 మీటర్ల రహదారి నిర్మాణం వద్దని స్థానిక రైతులు మరియు గ్రామస్తులు కోరారు. నేరేళ్ళ వలస రెవెన్యూ గ్రామంలో ఎస్.వొ.ఎస్ వద్ద ప్రతిపాదిత 70 మీటర్ల రహదారి అలైన్మెంట్ను మార్పు చేయాలని స్థానిక మధ్యతరగతి స్థల యజమానులు కోరారు. సర్వే నెంబర్ 337/407 మధురవాడ గ్రామంలో రామానాయుడు స్టూడియో దరి జర్నలిస్టుల లే అవుట్ మీదుగా ప్రతిపాదించిన 18 మీటర్ల రహదారిని తొలగించాలని సంఘ ప్రతినిధులు కోరారు. సర్వే నెంబర్ 101(రుషికొండ)లో 33 అడుగుల ప్రతిపాదిత గ్రీన్ బెల్ట్ ను తొలగించాలని ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త విజ్ఞప్తి. మధురవాడ సర్వే నెంబర్ 374/1, ఎల్‌పి నెంబర్ 74/88లో ప్రతిపాదిత 60 అడుగులు రహదారి స్థానే 40 అడుగుల రహదారిని కొనసాగించా లని స్థానికులు వినతి. హనుమంతువాక నుంచి జోడుగుళ్లపాలెం వరకు ప్రతిపాదిత 100 అడుగుల రహదారిని 60 అడుగులకు పరిమితం చేయాలని స్థానిక గృహ యజమానులు కోరారు. అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు నుంచి రైల్వే న్యూ కాలని వరకు గల ప్రతిపాదిత 100 అడుగుల రహదారినీ 60 అడుగులకు పరిమితం చేయాలని పలువురు స్థానిక వ్యాపారులు నుంచి వినతి.సర్వే నెంబర్ 76/5 గుడిలోవ పరిధిని ఎకో జోన్ నుంచి నివాస జోన్‌గా మార్పు చేయాలని స్థానికులనుంచి విన్నపం. లంకలపాలెం నుంచి షీలా నగర్ వరకు ప్రతిపాదించిన 80.మీ రహదారి స్థానే 60.మీ రహదారిని కొనసాగించాలని కార్పొరేటర్ స్టాలిన్ వినతిపత్రం సమర్పించారు. స్థానిక భూలోకమాత ఆలయం వద్ద రహదారి విస్తరణ ప్రతిపాదనను విరమించుకోవాలని గ్రామ ప్రజలతో కలిసి కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి విజ్ఞప్తి చేసేరు. విజయనగరం, వి.టి.అగ్రహారం సర్వే నంబర్ 115,116 గుండా ప్రతిపాదించిన 60 అడుగుల రహదారి తొలగించాలని స్థానికులు విన్నవించుకున్నారు. మధురవాడ వైజాగ్ కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన ప్రస్తుతమున్న 60 అడుగుల రహదారిని 100 అడుగుల వెడల్పు రహదారిగా చేసిన ప్రతిపాదనలను పునః పరిశీలించాలని స్థానిక పోతినమల్లయ్యపాలెం గృహ యజమానులనుంచి విజ్ఞప్తి. వేపగుంట, పినగాడి రహదారిని నిర్మించేందుకు సత్వరమే వేగవంతమైన చర్యలు తీసుకున్న నేపథ్యంలో చైర్మన్ ప్రణవ్ గోపాల్‌ని, కమిషనర్ విశ్వనాధన్‌ని గ్రామస్తులు, మాజీ సర్పంచ్ బైలపూడి జయరామ్ అభినందించారు.

# పేటలో నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుతో భారీగా ఉద్యోగావకాశాలు

## రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత -సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి అనిత -సత్యవరంలో విస్తృత పర్యటన -రూ.16 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రహదారుల ప్రారంభం

పాయకరావుపేట జూలై 16, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఏపీఐఐసీ) జిల్లాలో చేపట్టిన విశాఖ-చెన్నై తీర ప్రాంత కారిడార్ అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా అతి త్వరలోనే పారిశ్రామికంగా అభివృద్ధి చెందనున్న పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం ఆమె మండలంలోని సత్యవరం గ్రామంలో టిడిపి నాయకులు సహా ఆ గ్రామ శాఖ పార్టీ శ్రేణులతో కలిసి గ్రామ ప్రజల సాధర స్వాగతం నడుమ విస్తృతస్థాయిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెూంమంత్రి అనితకు మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు. ముందుగా మంత్రి అనిత ఆ గ్రామంలో గల శ్రీగౌరీపరమేశ్వర ఆలయంలో కొలువైన శ్రీ లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత గ్రామంలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత మంత్రి అనిత సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి, ఎన్డియే ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నుంచి రూ 16 లక్షల తో నిర్మించిన మూడు సిసి రహదారులను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆమె సమీపంలో గల మా సాహెబ్ పేట లో గల పూర కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో గ్రామ పంచాయతీలకు నిధులు లేవని అంటూ సర్పంచ్‌లు బ్లీచింగ్ కోసం కూడా డబ్బుల్లేక ఇబ్బంది పడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలోనే సత్యవరం,మంగవరం, పెంటకోట గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు,ఆ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ రమకుమారి,వేంపాడు పిఏసిఎస్ చైర్ పర్సన్ వెలగా శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణరావు, గ్రామ శాఖ టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంగవరం పోర్టు లింక్ రోడ్ త్వరలో పూర్తి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పోర్ట్ లింక్ రోడ్డు త్వరలో పూర్తి అవుతుందని ఎంపీ శ్రీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వీరు న్యూఢిల్లీలో ఎన్.హెచ్.- 16 భవనంలో ఎన్.హెచ్.ఏ.ఐ. చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు కొత్త ఊపునిచ్చే కీలకమైన పరిణామాలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చాలా కాలంగా జాప్యం అవుతున్న గంగవరం పోర్టు-ఎన్‌హెచ్-16 కనెక్టివిటీ రోడ్డు మంజూరు కోసం ఒత్తిడి తెచ్చారు. పూర్తి చేసిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ఉన్నప్పటికీ, గత రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిస్సందేహంగా వదిలేసిందని, ఆ ప్రతిపాదనపై చర్య తీసుకోవడంలో లేదా కేంద్ర అనుమతి కోసం దానిని ముందుకు తీసుకెళ్లడంలో విఫలమైందని గట్టిగా ఎత్తి చూపారు. ఈ పరిపాలనా నిష్క్రియాత్మకత, భారతదేశంలోని కీలక ఓడరేవు నగరాల్లో ఒకదానిలో పెరుగుతున్న పట్టణ రద్దీ, రవాణా జాప్యాలు మరియు కీలకమైన ఆర్థిక ఊపును కోల్పోవడానికి దారితీసిందని వారు చెప్పారు. గంగవరం ఓడరేవులో సరుకు రవాణా గణనీయంగా పెరుగుతుందని అంచనా వేయబడిందని, రోజుకు 2,500 నుండి 6,000 కంటే ఎక్కువ ట్రక్కుల రవాణా జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న 4-లేన్ల గాజువాక కారిడార్ ఇప్పుడు తీవ్రంగా భారంగా మారిందని అన్నారు. ముఖ్యంగా ఇది జనసాంద్రత కలిగిన ప్రాంతాల గుండా వెళుతుందని, విస్తరణకు స్థలం కూడా లేదని అన్నారు. విస్తృతమైన డీపీఆర్ అధ్యయనాల ద్వారా గుర్తించబడిన ప్రతిపాదిత కొత్త అలైన్‌మెంట్, ప్రధానంగా పారిశ్రామిక మరియు రైల్వే భూముల ద్వారా ప్రత్యేక మార్గాన్ని అందిస్తుందని, దీర్ఘకాలిక మనుగడను నిర్ధారిస్తూ స్థానభ్రంశం ఆందోళనలను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ఈ రోడ్డు కేవలం ప్రాంతీయ అవసరం కాదని, ప్రధానమంత్రి గతి శక్తి మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా వ్యూహాత్మక జాతీయ ప్రాధాన్యత అని పల్లా శ్రీనివాసరావు ఈ విషయం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఇకపై సమయం వృధా కాకుండా చూసేందుకు, నిర్మాణాన్ని మంజూరు చేసి ప్రారంభించడానికి ఎన్.హెచ్.ఏ.ఐ. తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఎంపీ ఎం.శ్రీ భరత్ మాట్లాడుతూ ముందస్తు జోక్యం చాలా కాలంగా ఉందని, ముఖ్యంగా అనుమతులు మరియు అలైన్‌మెంట్‌లు ఇప్పటికే అమలులో ఉన్నాయని తెలిపారు. భారతదేశ తూర్పు తీరంలో లాజిస్టిక్స్ మరియు పారిశ్రామిక శక్తి కేంద్రంగా మారాలనే విశాఖపట్నం ఆకాంక్షలకు మెరుగైన పోర్ట్ కనెక్టివిటీ కేంద్రమని ఆయన అన్నారు. చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ జాప్యాలను అంగీకరించారు. ప్రాజెక్ట్‌ను ఇప్పుడు ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపడతామని, త్వరలో మంజూరు చేయబడుతుందని టిడిపి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు ఒక మలుపుగా నిలుస్తుంది, నిలిచిపోయిన మౌలిక సదుపాయాలను అన్‌లాక్ చేయడం, ఆర్థిక వృద్ధిని నడిపించడం, భారతదేశ అభివృద్ధి పటంలో ఆంధ్రప్రదేశ్‌కు సరైన స్థానాన్ని పునరుద్ధరించడం పట్ల టిడిపి నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

# రాష్ట్రంలో చేనేత రంగం

7వ తరువాయి ..

హెూం మంత్రి అనిత కొద్దిసేపు ముచ్చటించి చేనేత కార్మికుల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ జమదాని చీరలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చేనేతరంగం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇప్పటికే అధికప్రాధాన్యత ఇస్తోందని అంటూ ఆమె నేతన్నల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో జమదాని చీరల నేయడం ఒక శుభపరిణామన్నారు. ఇది స్థానిక చేనేత కళాకారుల ప్రతిభకు నిదర్శనమన్నారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా చేయూతనివ్వడానికి భుత్వం కట్టుబడి ఉందన్నారు. పట్టణంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత రంగు అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు.మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు,ఆ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ రమకుమారి,వేంపాడు పిఏసిఎస్ చైర్ పర్సన్ వెలగా శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణరావు,చేనేత సహకార సంఘం ప్రతినిధులు, చేనేత కార్మికులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
రీజనల్ ఆఫీస్, 2వ అంతస్తు, లలిత టవర్స్, కలెక్టరేట్ జంక్షన్ దగ్గర, పవర్‌హౌస్ ఎదురుగా, ఎస్.కోట రోడ్డు, విజయనగరం-535003.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. తేది. 24.07.2025 లోపు వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకోవలసినదిగా కోరడమైనది. లేనిచో తేది. 25.07.2025 మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | కొత్తవలస ఫోన్: 9542104210 | సురిశెట్టి దివ్య, C/o. శివ సంతోష్, డి.నెం.12-20, దుర్గా నగర్, వేపగుంట, విశాఖపట్నం-530 047. | 317026540001017 | 29.11.2021 |
| 2 | అనకాపల్లి ఫోన్: 9885496156 | శ్రీ మద్దాల ఆదినారాయణ, హౌస్ నెం. 7-3-10, రామాలయం దగ్గర, వెలుపూరి వీధి, అనకాపల్లి-531 001 | 001230100124130 | 02.01.2021 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 16.07.2025, స్థలం: విజయనగరం సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (18241), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:

ఋణగ్రహీతలు : 1) శ్రీ రమేష్ కోమటి, తండ్రి: ఈశ్వరరావు, డి.నెం. 24-78-2, MIG-38, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, హితేష్ ఎన్‌క్లేవ్, ఉడా లే-అవుట్ ఫేజ్-3, సమతానగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044, మరొక చిరునామా : శ్రీ రమేష్ కోమటి, తండ్రి: ఈశ్వరరావు, డి.నెం.1-116, సరప గ్రామం, సరవ పేట, పెందుర్తి మండలం, విశాఖపట్నం, 2) శ్రీమతి కోమటి దేవి, భర్త: రమేష్ కోమటి, డి.నెం.24-78-2, MIG-38, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, హితేష్ ఎన్‌క్లేవ్, ఉడా లే-అవుట్ ఫేజ్-3, సమతానగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. మరొక చిరునామా :శ్రీమతి కోమటి దేవి, C/o గొన్నా మహేష్, డోర్ నెం. 7-11, సచివాలయం ప్రక్కన, సరప గ్రామం, పెందుర్తి, వైజాగ్-530027.

డియర్ సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 21.03.2025 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 21.03.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.18,22,029/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై రెండు వేల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది 17.06.2025 న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది 20.06.2025 న వార్త (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది. 21.03.2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:**

(సేల్ డీడ్ నెం. 859/19 ప్రకారం): విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ యస్.ఆర్.ఒ., పెదగంట్యాడ మండలం, జివియంసి పరిధి, పెదగంట్యాడ గ్రామం, సమతానగర్, ఫేజ్-III, ఉడా లే-అవుట్ లో ఫ్లాట్ నెం. MIG-38, అసెస్‌మెంట్ నెం. 1086301791, ఎలక్ట్రికల్ మీటర్ నెం. 111231252004266, డోర్ నెం. 24-78-2, సర్వే నెం. 11 నందు మొత్తం 267 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు 44.5 చ॥గ॥ లేదా 37.20 చ॥మీ వాటాతో "హితేష్ ఎన్‌క్లేవ్" స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 860 చ॥అ॥ల నిర్మాణపు ఏరియా (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) కలిగిన ఫ్లాట్ నెం. 102 యావత్తు, హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. HIG-15 & 16 ఫేజ్-III, దక్షిణం: ఫ్లాట్ నెం.MIG-37 లో ఫేజ్-III, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.MIG-39 లో ఫేజ్-III.

కొలతలు: తూర్పు వైపు: 40'-0" అ॥లు లేదా 12.2 మీ॥, దక్షిణం వైపు: 60'-0" అ॥లు లేదా 18.28 మీ॥, పడమర వైపు: 40'-0" అ॥లు లేదా 12.2 మీ॥, ఉత్తరం వైపు: 60'-0" అ॥లు లేదా 18.28 మీ॥.

గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెంబర్ 102 యొక్క హద్దులు: తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పడమర: మెట్లు మరియు ఫ్లాట్ నెం. 101, ఉత్తరం: బహిరంగ ప్రదేశం.

తేది : 16.07.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## బహిరంగ వేలం ద్వారా సింహాద్రి నాధునికి రెండు కోట్ల 84 లక్షలు ఆదాయం

### వివాహాలు, శుభకార్యములు టెండర్ వాయిదా



సింహాచలం, జులై 16, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము చెందిన వివిధ లైసెన్స్ హక్కుల ద్వారా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు రెండు కోట్ల 84 లక్షల 86వేల 15 రూపాయలు ఆదాయం సమకూరింది. బుధవారం ఉదయం ఏఈఓ జగ్గారావు, నరసింహ రాజు, సూపరింటెండెంట్ పాలూరి నర్సింగరావు, బి.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించగా కొండపైన ఐస్‌క్రీమ్ బండ్ల ద్వారా విక్రయించు కొనుటకు రెండు సంవత్సరముల కాల పరిమితికి 32 లక్షల అరవై వేలు, కొబ్బరి కాయలు పూజ సామాగ్రి 72 రెండు లక్షలు, పోలరాయిడ్ ఫొటోస్ ద్వారా 32 లక్షల 90 వేలు, కొండ పైన జోళ్ళు భద్రపరుచుటకు గాను 35 లక్షలు, కొండ పైన కొబ్బరి ముక్కలను ప్రోగు చేసికోనుటుకు గాను 91 లక్షలు, కొండపైన భక్తులు సమర్పించిన బెల్లం, పాలు, ఒడిబియ్యం, గాను 5 లక్షల 59,000, కొండ కింద గురువారం సంత 1,13,000, పెట్రోల్ బంకు వద్ద బుధవారం సంత రెండు లక్షల 50 వేలు, వరాహ పుష్కరిణి వద్ద భక్తులు కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, గాజులు గాను 5 లక్షల 50 వేలు, పైడితల్లి అమ్మవారి, బంగారమ్మ అమ్మవారి ఆలయాల వద్ద చీర జాకెట్టు, కొబ్బరి మొక్కలుగాను 5 లక్షల 6వేలు ద్వారా స్వామి వారికి ఆదాయం సమాకూరుంది. కొండపైన వివాహములు, శుభకార్యములు, సప్లయర్ సామాన్లు, లైటింగ్, డెక్రేషన్ వాయిదా వేశారు. గతంలో 6 నెలలు పొడుగుంచి ఇవ్వడం వలన పలు ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు వాయిదా పడడం వలన పలు ఆరోపణలు వస్తున్నాయి. ఎందుకు వాయిదా పడింది అని గుత్తేదారులు అడిగనా అధికారలు సమాధానం చెప్పక పోవడంతో గుత్తేదారులు నిరాశతో వెళ్లారు. గతంలో టెండర్ తీసుకొని వచ్చేన తరువాత టెండర్ రద్దు చేయడం, నేడుకూడా టెండర్లు తీసుకున్న తర్వాత రద్దు చేయడం వలన ఆర్థికంగా గుత్తేదారులు నష్టపోయాం అని పలువురు అన్నారు.

## రౌడీ షీటర్ ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



స్థానిక తుమ్మడపాలెంలో నివాసముంటున్న రౌడీ షీటర్ గుణశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కంచరపాలెం పరిధిలోని తుమ్మడపాలెం ప్రాంతా నికి చెందిన రౌడీ షీటర్ కోలాటి గుణశేఖర్ (28), పిడుగు వసంతతో సహ జీవనం చేస్తున్నాడు. వసంతపై కూడ కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉంది. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి గుణశేఖర్ 11:30 గంటల సమయంలో తుమ్మలపాలెంలోని ఇంటికి వచ్చి వసంతతో కొద్దిసేపు మాట్లాడుకున్న తర్వాత వేరొక గదిలో పడుకుంటానని చెప్పి వెళ్లి గడియ వేసుకున్నాడు. కొద్ది సమయం తర్వాత గదిలో నుండి శబ్దం వినిపించడంతో వేరే గదిలో ఉన్న వసంత వెళ్లి చూడగా గదికి గడియ పెట్టి ఫ్యాన్‌కి గుణశేఖర్ వేలాడుతున్నట్టు గుర్తించి పెద్దగా కేకలు వేసి చుట్టుపక్కల వారిని పిలిచింది. వెంటనే వారంతా గడియ విరగొట్టి లోపలికి వెళ్లి, ఫ్యాన్‌కు చున్నీతో వేలాడుతున్న గుణశేఖర్‌ను చూసి, చున్ని కట్ చేసి కిందకు దించి 108 అంబులెన్స్‌కి ఫోన్ చేశారు. 108 సిబ్బంది వచ్చి పరీక్షించి చూడగా అప్పటికే గుణశేఖర్ చనిపోయినట్లు గుర్తించారు. ఈ తరుణంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కి బుధవారం తెల్లవారుజామున 4:30 గంటలకు సమాచారం అందగా నైట్ రౌండ్స్‌లో ఉన్న ఎస్సై రవికుమార్ అక్కడకు చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురికి తరలించారు. గుణశేఖర్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. సీఐ కె రవికుమార్ నేతృత్వంలో కంచరపాలెం ఎస్సై రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడబోయిన వ్యక్తికి జైలు, జరిమానా..పోక్సో కోర్టు తీర్పు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




అభం శుభం తెలియని బాలికపై లైంగిక వేధింపుల కు పాల్పడబోయిన వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.6వేలు జరిమానా విధిస్తూ పోక్సోకోర్టు న్యాయమూర్తి మంగళవారం సాయంత్రం తీర్పు ఇచ్చారు. కేసుకు సంబంధించిన వివరాలు ప్రత్యేక పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శేఖర్ అందించిన మేరకు, అనకాపల్లి జిల్లాలోని శ్రీరాంపురం ప్రాంతానికి చెందిన బొడ్డేటి ఆనందకుమార్ పెయింటింగ్ పనులు చేస్తూ ఉండేవాడు. 2022 జూన్ 15న పదవ తరగతి చదువుతున్న బాలికపై రాత్రి సమయంలో ఆమె రూములోనికి చొరబడి ఆమెపై దౌర్జన్యంగా లైంగిక దాడికి ప్రయత్నించాడు. దీంతో ఆ బాలిక కేకలు వేయడంతో తల్లిదండ్రులు వచ్చి బాలికను అడగగా ఆనందకుమార్ తన రూములోకి వచ్చి తనపై దౌర్జన్యంగా లైంగిక దాడికి ప్రయత్నించాడని చెప్పింది. దీంతో బాలిక తల్లిదండ్రులు అనకాపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచారు. తర్వాత పోలీసులు సాక్షాధారాలు కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో పై విధంగా పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు కేసులను పరీక్షించుకోవచ్చు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు


(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు కేసులను పరీక్షించు కోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ దేశవ్యాప్తంగా 90 రోజుల "దేశం కోసం మధ్యవర్తిత్వం"లో భాగంగా ఈనెల 10 నుండి బుధవారం వరకు అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ తరుణంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ప్యానెల్ న్యాయవాదులు కలిసి జిల్లా కోర్టు నుండి సీఎంఆర్ ఎదురుగా గల కోర్టు గేటు నుండి జగదాంబ జంక్షన్ గంట స్తంభం వరకు ర్యాలీగా వెళ్లి, తిరిగి కోర్ట్ వద్దకు చేరుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో న్యాయమూర్తి రాజు మాట్లాడుతూ మధ్యవర్తిత్వంలో సమయం వృథా కాదని, ఎటువంటి డబ్బు పెట్టుబడి అవసరము లేదన్నారు. మధ్యవర్తిత్వం కక్షిదారులకు సమస్యా పరిష్కార ప్రక్రియలో భాగస్వామ్యం కల్పిస్తుందని తెలిపారు. న్యాయ స్థానాలలో పేరుకుపోయిన వ్యాజ్యాలను సామరస్య పూర్వకంగా సెక్షను 89 పౌరన్యాయ ప్రక్రియ సంహిత (సిపిసి) క్రింద పరిష్కరించుకోవాలని 2005లో భారత సర్వోన్నత న్యాయ స్థాన ప్రధాన న్యాయమూర్తి మధ్యవర్తిత్వ రాజీ మార్గ పథక సంఘం నెలకొల్పారని తెలిపారు. ఈ సంఘం న్యాయస్థాన సంఘటిత మధ్యవర్తిత్వ ప్రక్రియలను ప్రారంభించిన ఎన్నో విజయాలను చవిచూసిందని వివరించారు. ఈ ఫలితాలను దృష్టిలో పెట్టుకుని న్యాయమూర్తులు అవగాహనా సదస్సులను, మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా దాదాపుగా అన్ని రాష్ట్రాలలో, అనేక పట్టణాలలో నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 68వ వార్డులో నివాస గృహాలపై ఉన్న 33 కెవి విద్యుత్ తొలగించాలని వినతి


గాజువాక, జులై 16,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీలోని నివాస గృహాలపై ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ తొలగించాలని ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.శ్యాంబాబుకు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ విద్యుత్ లైన్లు వలన వర్షాకాల సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం, విద్యుత్ మీటర్లు కాలిపోవడం,గృహ సంబంధిత విద్యుత్ ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతింటున్నాయి. దీనివలన నివాసితులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. వారి ప్రాణాలకు కూడా ప్రమాదం ఉంది. గత వర్షాల్లో ఇలాంటి సంఘటనల సమయంలో నలుగురు వ్యక్తులు కూడా మరణించారు. ఇటీవల 15 తేదీ ఉదయం 7 గంటలకు కూడా ట్రాన్స్‌ఫార్మర్ పేలి, దాదాపు 8 లక్షల విలువైన విద్యుత్ మీటర్లు, టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర విద్యుత్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు కాలిపోవడంతో నివాసితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను నివారించడానికి దయచేసి ఈ 33 కెవి లైన్ ను తొలగించాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. శ్యాంబాబును కలిసి వినతి అందజేసినట్టు లతీష్ తెలిపారు. శ్యాంబాబు సానుకూలంగా స్పందిస్తూ విశాఖపట్నంలోని వివిధ ప్రదేశాలలో 33 కెవి భూగర్భ లైన్ ఇప్పటికే ప్రారంభమైంది, 33కెవి లైన్ తొలగింపు పనుల అప్పన్న కాలనీలో త్వరలో ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారని లతీష్ తెలిపారు.

## గ్రూప్ 1 అధికారిని కె.కృష్ణప్రసన్నకు ఐపీఎస్ హోదా కల్పన

జగదాంబ, జులై 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో 2010వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన గ్రూప్ 1 అధికారిని కె.కృష్ణప్రసన్నకు ఐపీఎస్ హోదా లభించింది. రాష్ట్రంలో గ్రూప్ 1 ద్వారా ఎన్నికైన 14మంది నాన్ క్యాడర్ ఎస్పీలకు ఐపీఎస్ హోదా ఇచ్చేందుకు యూపీఎస్సీ నిర్ణయించింది. ఈ విషయమై రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, చీఫ్ సెక్రటరీ విజయానంద్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ మంగళవారం యూపీఎస్సీ, డీఓపీటీ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన 14మంది నాన్ క్యాడర్ ఎస్పీలకు ఐపీఎస్ హోదా ఇచ్చేందుకు ఆమోదించారు. వీరిలో ప్రస్తుతం విజయవాడ సీఐడీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న కె.కృష్ణ ప్రసన్నకు ఐపీఎస్ హోదా లభించింది.

## మృతిని కుటుంబానికి నిత్యావసర వస్తువులు నగదు సహాయం



గాజువాక, జులై 16,ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంనకు గురై అకాలమరణం చెందిన ఫార్మసిటీ ఉద్యోగి ఎర్రి బాబు కుటుంబానికి బుధవారం స్థానిక అగనంపూడి, పెదమడక గ్రామం శ్రీ పద్మ మార్కండేయ సేవ సంఘం సభ్యులు ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, రూ.5000 నగదు సహాయం చేయుడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ పప్పు రాజారావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మార్కండేయ సేవ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కొలిపాక అప్పారావు, దొడ్డి దేముడు, బేతా హనుమంతు రావు, గుదే సుశీల గజేంద్ర రావు, గుదే గజేంద్ర రావు, గందోలి నరసింగా రావు, వానపల్లి జగ్గా రావు, గుదే రాజు, గందోలి నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## 12వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా మొల్లి హేమంత్

ఆరిలోవ, జులై 16, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక 12వ వార్డు వైయ స్సార్సీపీ అధ్యక్షులుగా మొల్లి హేమంత్‌ను పార్టీ నాయకులు, కార్య కర్తలు సమక్షంలో ఎన్నుకున్నారు. హేమంత్ మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు నన్ను గుర్తించి వార్డ్ అధ్యక్షుని పదవి ఇచ్చారని తెలిపారు. నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించిన వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ కు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వార్డు అధ్యక్షుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని, వార్డులో సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 12వ వార్డులో మరలా వైకాపా జెండా ఎగిరే వరకు కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..



పద్మనాభం, జులై 16, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో నెలకొన్న పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపర్చాలని జిల్లా పరిషత్ సిఈఒ పి.నారాయణమూర్తి, డిపిఒ ఎంవిఎ శ్రీనివాసరావు అధికారులను కోరారు. బుధవారం వారు కోరాడ గ్రామంలో పర్యటించి పారిశుధ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వారు ఇంటింటికి తరిగి చెత్తబండి ఇంటికి వచ్చిచెత్తను పారిశుధ్య కార్మికులు సేకరిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. పదిహేనవ ఆర్థిక సంఘ నిధుల గురించి తెలియని గ్రామ కార్యదర్శిపై వారు మండిపడ్డారు. పారిశుధ్య పనులను మొక్కుబడిగా నిర్వహిస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయకుమార్, ఈఒఆర్ డి మీనాకుమారి పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటాపురం కోదండ రామాలయ మూడవ వార్షికోత్సవం

పద్మనాభం, జులై 16, ప్రభాతవార్త



మండలంలో వెంకటాపురం గ్రామంలో ఉన్న కోదండ రామాలయ వార్షికోత్సవంను బుధవారం గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాంబాబు సీతారాముల వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కర్రి రమణ,మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు సీతారాములకి పూజలు చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన గంటా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేసారు. అలాగే గ్రామ నాయకులు గంటాను రాముల వారి చిత్రపటం, శాలువతో సన్మానించారు. అక్కడే ఏర్పాటు చేసిన బారీ అన్నదాన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమణ, నాయకులు దాము, ఎంపిటీసీ లక్ష్మి,సర్పంచ్ పావని, అప్పలనాయుడు, నందీష్, రామరాజు, లీలావతి, నాగు, రోబ్బు సూర్యనారాయణ, బుచ్చి పంతులు, ప్రసాదు, నందిని, పాల్గొన్నారు.

## అఖిల భారత స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు




జగదాంబ, జులై 16, ప్రభాతవార్త

నగరంలోని ప్రముఖ కామర్స్ కళాశాల సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ (సిపిఈ) జూనియర్ కాలేజీ 19వ వార్షికోత్సవేడుకలను నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా కళాశాల సహా వ్యవస్థాపకుడు అండ్ డైరెక్టర్, చార్టెడ్ అకౌంటెంట్ మంగిపూడి రామచంద్రం, సీఈవో బి. ఆదినారాయణ అతిధులుగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ బి.శ్యామల, సిఏ అండ్ సిఎంఏ అకాడమీ ప్రిన్సిపల్ పి.ఎన్.వి. ప్రసాద్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా సిఏ, సిఎంఎ లలో అఖిల భారత స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేసారు. విశాఖ నగరంలో కామర్స్ విద్యలో ఎంఇసి, సిఇసి గ్రూపులలో తమ కళాశాలలో ఉత్తమ విద్యనందిస్తున్నామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు.గత మూడు సంవత్సరాల నుండి ఐపిమ్యాట్,క్లాట్ కోర్సులలో శిక్షణనిస్తున్నామని తెలిపారు.

## ఆర్‌వి పురంలో విజయవంతంగా సుపరిపాలన, తొలిఅడుగు



పద్మనాభం, జులై 16, ప్రభాతవార్త

మండలంలో రేవిడి, వెంకటాపురం గ్రామాలలో మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ నాయకులు, అధికారులు ప్రభుత్వ అదేశాల మేరకు నిర్వహించిన సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమం విజయ వంతమైంది. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని రెండు గ్రామాలలో పలు ఇళ్లలకి వెళ్లి సమస్యలను, మండల,గ్రామ నాయకులు, ప్రభుత్వం, అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే సంక్షేమ పథకాలు ఇళ్లలకి, లబ్ధిదారులకి చేరుతున్నాయా లేదా అడిగారు. చంద్రబాబు వచ్చిన తరువాత తాము సంతోషంగా ఉన్నామని లబ్ధిదారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన

విశాఖపట్నం, జులై 16, ప్రభాతవార్త

విశాఖ వైసీపీలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఊహించ లేని విధంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన మేయర్ ఎన్నికల నుంచి కూటమి.. వైసీపీ పార్టీల రగడ కొనసాగుతునే ఉంది.గతంలో మేయర్‌గా పనిచేసిన వైసిపి అభ్యర్థి హరి వెంకట కుమారిని ఎలాగైనా మేయర్ పీఠం నుండి తప్పించి ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కూటమి పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. సంఖ్యాపరంగా చూస్తే కూటమి పక్షానికి అది అసాధ్యం, కానీ కొందరు వైసిపి కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకోవడం ద్వారా మేయర్ స్థానాన్ని కూటమి ప్రభుత్వం చేజిక్కించుకుంది.వైసిపి విప్ జారీ చేసినప్పటికీ కూడా కొందరు ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఆ విప్‌ను ధిక్కరించి గీత దాటి అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించడమే పెద్ద చర్చకు దారి తీసింది. మేయర్ స్థానాన్ని కోల్పోయిన వైసీపీ మాత్రం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. అక్కడితో ఆగకుండా హైకోర్టు వరకు కూడా వెళ్ళింది.విప్ దిక్కరించి పార్టీ ఫిరాయింపుకు పాల్పడినందుకు సదరు వైసీపీ కార్పొరేటర్ల పై అనర్హత వేటు వేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఆగ మేఘాల మీద 27 మంది వైసిపి కార్పొరేటర్లకు సోమవారం నోటీసులు జారీ చేశారు.పార్టీ ఫిరాయింపులపై వారం రోజులలోగా వివరణ ఇవ్వాలని ఆ నోటీసులకు పేర్కొనడం జరిగింది. అసమ్మతి కార్పొరేటర్లు ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కార్పొరేటర్ పదవి కోల్పోవలసి ఉంటుంది. దీంతో ఇప్పుడు విశాఖలో ఈ టాపిక్ పై పెద్ద చర్చ నడుస్తుంది. వైసీపీ నుంచి టిడిపి అలాగే జనసేన, బిజెపిలోకి చేరిన 27 మంది కార్పొరేటర్లకు విషమ పరీక్షగా మారింది. అయితే ఈ విషయమై ఇదివరకే పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని జిల్లా కలెక్టర్‌కు తైనాల విజయ్ కుమార్ లేఖ రాయడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్పందించకపోవడంతో ఆయన కోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. అయితే ఎట్టకేలకు కోర్టు స్పందించడంతో పార్టీ ఫిరాయించిన వైసీపీ కార్పొరేటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది. తక్షణమే వారిపై అనర్హత వేటు వేసి, వచ్చే ఎన్నికలలో వారు పోటీ చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ పిటిషన్‌లో కోరడం జరిగింది. ఒకవేళ అలా జరగని పక్షంలో కలెక్టర్ ను కూడా కేసులో ఇన్వాల్వ్ చేస్తామని ఆయన పేర్కొనడం జరిగింది. ఊహించని పరిణామంతో పార్టీ ఫిరాయించిన వైసిపి కార్పొరేటర్లు ఒక్కసారిగా షాక్‌కు గురవడం జరిగింది. తమకు అందిన నోటీసుల మేరకు వారం రోజులలోగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. అలా కాని పక్షంలో చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, జులై 16, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళు తున్నారని, కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొ న్నారు. ఈ మేరకు బుధవారం తొమ్మిదో వార్డులో వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు 'కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించి కరపత్రాలు అందజేశారు. వార్డులో సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టి కి తీసుకురావాలని కోరారు. తెదేపా నాయకులు అక్కరబోయిన రాంబాబు, బాదరు బాలరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీవేడుక




విశాఖపట్నం, జులై 16 ప్రభాతవార్త

రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక బుధవారం జరిగింది.ముఖ్య అతిధిగా పాల్గొన్న నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్సై వాణిశ్రీ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందించారు. నాయకత్వ ప్రాముఖ్యతను, నాయకత్వ లక్షణాలను విశిష్టతను ముఖ్యఅతిధి విద్యార్థులకు తెలియజేశారు. రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ యం.యెస్.మణి విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి, అంకితభావం శ్రేష్టత,నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేస్తూ,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నార్త్ఆంధ్ర జోనల్ ఇంఛార్జ్ యెన్ .వెంకటేష్ కార్యక్రమములో పాల్గొని నూతనంగా నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలోక్రమశిక్షణను,నైతిక విలువలను,బాధ్యతను పెంపొందింపజేయాలని అన్నారు. కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ కేబి వివెల్ శ్యామలువిద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూలై 23న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం జూలై 16 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, మెయిన్ ఆఫీ కాంటీన్ నకు జూలై 23వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయములలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 23-07-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

## ఏకగ్రీవంగా పద్మనాభం మండల ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పద్మనాభం, జూలై16, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో బుధవారం నిర్వ హించిన మండల ఎపిటిఎఫ్ నూతన కార్య వర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చిం చారు. గౌరవ అధ్యక్షుడు జి.ఎర్రయ్య, అధ్యక్షుడు ఆర్.మహేష్, ఉపాధ్యక్షులుగా ఎ.ఆదిబాబు, పి.విద్యామోహన్, ఎం.రామానాయుడు, ప్రధాన కార్యదర్శిగా కె.గౌరినాయుడు, కార్యదర్శులగా సుభాషిణి, మోహన్, మహేష్, శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.మహేష్, రామకృష్ణ, రమణ,రమేష్, సత్యం, సూర్యనారాయణ, గౌరినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఎపిటిఎఫ్ మాజీ అధ్యక్షుడు ఎం.అప్పలనాయుడు, తాజా అధ్యక్షుడు సి. హెచ్ కరుణాకర్, కార్యదర్శి చంద్రకళ పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య

### ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలో సీటు రాకపోవడంతో మనస్థాపం -దర్యాప్తు చేస్తున్న గోపాలపట్నం పోలీసులు



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఓ విద్యాకుసుమం ఆత్మహత్య చేసు కుంది.. ఇంజనీరింగ్‌లో తన ర్యాంకు సరిపడా ప్రభుత్వ కళాశాలలో సీటు రాకపోవడంతో తీవ్ర మనోవ్యథకు గురై ఉసురు తీసుకుంది.. ఈ విషాద ఘటన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది.. వివరాల్లోకెళితే వానపల్లి శృతి కీర్తన (18 ) అనే యువతి పాలిటెక్నిక్ పూర్తి చేసిన తరువాత ఏపీ ఈసెట్ పరీక్ష రాసింది. అయితే గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీలో సీటు రాకపోవడం, తన ర్యాంకుకు ఒక ప్రైవేట్ కాలేజీలో మాత్రమే సీటు రావడం, అందులోను అధిక ఫీజులు ఉండడం వల్ల ఆమె తీవ్ర మానసిక ఆందోళనకు లోనైంది.ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో, శృతి తన పడక గదిలోకి వెళ్లి, లోపల తాళం వేసుకుని, రేకుల షెడ్‌కు ఉన్న రాడుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఈ విషాద సంఘటనపై మృతురాలి తండ్రి గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉక్కు డిపిఎస్‌లో మొక్కు బడిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

గాజువాక,జులై16,ప్రభాతవార్త

ఉక్కునగరంలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ప్రవేశపెట్టిన పిటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) 2.0 పట్ల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ కార్యక్రమాన్ని సైతం అవమానించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులలో నైపుణ్యం,సృజనాత్మకతను పెంచడానికి, వారి భవిష్యత్తుకు బంగారుబాటను వేయడానికి ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ప్రతీ స్కూల్ మెనేజ్మెంట్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పిలిచి వారితో ముచ్చటించి, ఆటలు ఆడించి, ఉత్సాహంగా నిర్వహించాలి. కానీ, ఉక్కు డిపిఎస్‌లో మాత్రం ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహించారని పేరెంట్స్ విమర్శిస్తున్నారు. పేరెంట్స్ వాళ్ల పిల్లలు స్కూల్‌లో అనుభవిస్తున్న ఇబ్బందులను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు వెళ్తే పేరెంట్స్ ధరించే దుస్తులు బాగా లేవని వాళ్ళను అవమానించారని కూడా తెలుస్తోంది. ఈ పరిణామాలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటినుంచీ ఉక్కు డిపిఎస్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారని, విద్యార్థుల తల్లిదండ్రుల ను కూడా చులకనగా చూస్తారనే అపవాదు వుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించమన్న కార్యక్రమాన్ని కూడా తూ తూ మంత్రంగా నిర్వహించడమే కాకుండా, కనీసం విద్యార్థుల తల్లిదండ్రులను గౌరవించకపోవడం, వారిని లెక్కలేనితనంతో అవమానించడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారులు ఈ విషయమై విచారణ జరిపించాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఆక్రమణల క్రమబద్ధీకరణపై..

విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 16, ప్రభాతవార్త

అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. సచివాలయాల వారీగా జాబితాలను ప్రచురించాలని సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే, మ్యుటే షన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రద ర్శించాలని ఆదేశించారు. కోర్టు కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని, కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారీ పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి.శ్రీలేఖ, సంగీత్ మాధుర్, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/16/2025 11:30 PM Page 1






# సత్యవరంలో పర్యటించిన హోం మంత్రి అనిత

- మండే ఎండను సైతం లెక్క చేయకుండా స్థానికులతో మమేకం

**పాయకరావుపేట రూరల్, జులై 16, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం సత్యవరంలో బుధవారం హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలోని డాక్టర్ బి ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌరీపరమేశ్వర ఆలయం, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం మంత్రి అనిత"సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని సత్యవరంలో ఇంటింటికీ వెళ్లి ఎన్డీయే ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 16 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో గ్రామ పంచాయతీలకు నిధులు లేవని, సర్పంచ్‌లు బ్లీచింగ్ కోసం కూడా డబ్బుల్లేక ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలోనే సత్యవరం, మంగవరం, పెంటకోట గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మించామని చెప్పారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ,





చెప్పినవన్నీ చేస్తామని చెప్పారు. పిల్లలు ఎంతమంది ఉన్నా, తల్లికి వందనం ఇచ్చామని, గత ప్రభుత్వంలో ఫించన్ 1000 రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టినా, మేము ఒకేసారి పెంచామని స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభమవుతుందని వెల్లడించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. టాయ్ పరిశ్రమ వస్తే 25 వేల మంది మహిళలకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. వెంకటేశ్వరరావు గోల్డ్ స్కీమ్ మోసం కేసుపై స్పందిస్తూ ప్రజలను మోసం చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. చట్టపరంగా కఠినంగా శిక్షించి, ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. సత్యవరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి సుపరిపాలన తొలి అడుగులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గోడిచర్ల గ్రామంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయినరమణ ఆధ్వర్యంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ అభివృద్ధిని తెలియజేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు బొందాదరవికుమార్, కోనేటి నాగు, బొందా జగదీశ్వర రావు, కక్కల లోవరాజు, టెక్ రాజేష్, కక్కల తాతబాబు, కక్కల గోవిందు, కక్కల దుర్గారావు, దమ్ము దుర్గ, కోనేటి సంజయ్, కోనేటి బాబురావు, లావేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడిన ఎస్.రాయవరం ఎంపిపి ఎన్నిక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




యస్. రాయవరం మండలపరిషత్ అధ్యక్షుని ఎన్నిక బుధవారం కోరం లేక వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి, డిప్యూటీ కలెక్టర్ మనోరమ తెలిపారు. బుధవారం ఉదయం మండల పరిషత్ సమావేశమందిరంలోఎంపిపి ఎన్నిక ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం పది గంటల నుండి ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల అధికారి మనోరమ, ఎంపిడివో సత్య నారాయణ ఎంపిటీసీ సభ్యులకు సంబంధించి ఎవరికి వారికి సీట్లు ఏర్పాటు చేశారు సభ్యులు వస్తారని వారి కోసం ఎదురు చూసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వైకాపాకు చెందిన పదమూడు మంది, తెదెపాకు చెందిన వారు కూడ ఎన్నికకు హాజరు కాకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు రేపటికి వాయిదా వేసినట్లు ప్రత్యేక అధికారి మనోరమ విలేకరులకు తెలిపారు.

## గోకులపాడులో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం ఎస్ తిమ్మాపురం శివారు గోకులపాడు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు లింగంపల్లి జ్యోతిబకుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం గోకులపాడు గ్రామాలయం ఆవరణలో జనసేన డాక్టర్ల సెల్ విభాగం చైర్మన్ బొడ్డేపల్లి రఘు నేతృత్వంలో పేదలకు వివిధ రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు నూట యాభై మందికి వైద్యసేవలు అందించినట్లు రఘు తెలిపారు. అనంతరం జనసేన పాయకరావుపేట ఇంఛార్జ్ గెడ్డం బుజ్జి నేతృత్వంలో జనసైనికులు జ్యోతిబకుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివదత్, గ్రామ సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ మాలెం బాబ్జీ, అల్లు నర్సింహమూర్తి, మాలెం రాజు జనసైనికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఇంటి పనులు విషయంలో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిణ చేస్తూ మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పైన ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజుకు బుధవారం గ్రామానికి చెందిన కారే రాజు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెల్లవారితే చాలు గ్రామాల్లోకి ఎంపీడీవో దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని సచివాలయ వ్యవస్థలో అన్ని విభాగాలను సక్రమమైన రీతిలో పనిచేసేటట్లు ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించే విధంగా ప్రయత్నించే విభాగంలో భాగంగా ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు తెల్లవారితే చాలు ఆయా గ్రామాల్లోకి వెళుతూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మండలంలో ప్రతిరోజు చెత్త సంపద కేంద్రాలు నిర్వహణ వాటికి సంబంధించి ఇంటింటికి చెత్త సేకరణ సక్రమా నిర్వహిస్తున్నారా లేదా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా లేదా అనేది దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్ఛార్జ్ ఈఓ పి ఆర్డి మజ్జి శ్రీనివాసరావు వెంటబెట్టుకొని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నిర్లక్ష్యం వ్యవహరిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని గొడిచర్ల గ్రామంలో చెత్త సేకరణ విషయంలో ఇంటింటికి అవగాహన కల్పించడంతోపాటు సర్పంచ్ అల్లు పార్వతి ,వెంకటరమణ తో కలిసి గ్రామాల్లో పర్యటించారు. అనంతరం గ్రామంలో ఉన్న బీసీ హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు సంక్షేమం విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న క్షమించేది లేదని ,నిసినిండే రూములలో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు చదువు విషయంలో పలు సూచనలు చేశారు. తల్లిదండ్రులు నమ్మకంతో నైతే పంపిస్తున్నారు. ఆ నమ్మకంతో చదవాలని నిత్యం పర్యవేక్షణ ఉంటదని ఏ ఒక్క విద్యార్థి నిర్లక్ష్యంగా ఉన్న ఇంటికి పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## సమన్వయకర్త ధర్మశ్రీకి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు


**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ ఇంటిదగ్గర ఎలమంచిలి నియోజకవర్గానికి వైసీపీ తరఫున సమన్వయకర్తగా నియమించిన ధర్మశ్రీ ని మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఎస్ ఆర్ సి పి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, అర్హులైన ప్రతి పేదవాడికి జగన్మోహన్ రెడ్డి తోనే న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి మన నాయకున్ని ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మన లక్ష్యం అని అన్నారు, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యుడు ధూళి నాగరాజు, రాంబిల్లి మండల మాజీ సర్పంచ్ పిన్నమరాజు కిషోర్, మండల ఇంచార్జ్ శ్రీనుబాబు, కొవిరి రామకృష్ణ మరియు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ తెలిసిన 20వ వార్డు నాగేశ్వరరావు, దంట్ల వెంకటస్వామి

**ఎలమంచిలి, జూలై 16, ప్రభాతవార్త**



పురపాలక సంఘ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఎలమంచిలి పట్టణంలోని సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలోని పాల్గొనేందుకు వచ్చిన సందర్భముగా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొద్దపు నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ టౌన్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దంట్ల వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 20వ వార్డులోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు, మంత్రి సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## ఉపాధ్యాయుని అభినందించిన మంత్రి "లోకేష్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు వై చక్రవర్తిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయం వద్దవిద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందమైన తెలుగు చేతి వ్రాతను నేర్పుతున్న పరిస్థితులను ఆయనకు వివరించారు ఈ విషయాన్ని తెలుసుకున్న లోకేష్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఉప్పరాపల్లి, బయాలజీ ఉపాధ్యాయులు యర్ర చక్రవర్తి అందరికీ ఆదర్శ నిల వాలని మీలాంటి వారిసేవలు అవసరమని భుజం తట్టి ప్రోత్సహించారు.

## పట్టణ పోలీస్‌స్టేషన్ సందర్శించిన ఎస్పీ తుహిన్ సిన్హా

**ఎలమంచిలి, జులై 16, ప్రభాతవార్త**





జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం ఎలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు ప్రస్తుత దర్యాప్తు స్థాయిని తెలుసుకున్నారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు నమోదు నుండి కోర్టు డిస్పోజల్ వరకు ఫైళ్లను విస్తృతంగా పరిశీలించారు. చార్జిషీటు దాఖలు చేసిన కేసుల్లో ట్రయల్ తరగతి గదిలో పూర్తిచేసి నిందితులకు శిక్షపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గంజాయి, మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు ద్వారా నిఘా పెంచాలని ప్రజలలో అవగాహన పెంచి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కోసం ప్రోత్సహించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్ నుండి కోర్టు డిస్పోజల్ వరకు ప్రతి కేసును అప్డేటెడ్ చేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ అండ్ఫోర్స్మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై కేసులు నమోదు చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలకు భరోసా కల్పించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మమేకమై ప్రతి ఒక్కరూ నిబద్ధత క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామాలలో అనుమానితులు కదలికలను సేకరించి ఎందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సిబ్బందితో సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, టౌన్ ఎస్ఐ సావిత్రి, ట్రాఫిక్ ఎస్ఐ బి రామకృష్ణ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారుమళ్ళలో యాజమాన్య చర్యలు చేపట్టాలి :శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్

**నక్కపల్లి, ప్రభాతవార్త**




పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత నారుమళ్ళలో యాజమాన్య చర్యలను శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం జానకయ్యపేట, ఉద్దండపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు కే. ఉమా ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ లో రైతుల లబ్ధి దారులు జాబితాను ఆర్ ఎస్ కె లలో చూసుకోవాలి అని, అర్హత ఉండి జాబితా లో లేకపోతే తెలియజేయాలి అని కోరారు. బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం, సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కొబ్బరి, జీడి మామిడి వంటి పంటలలో ప్రకృతి వ్యవసాయ విధానాలను వివరించారు. సేంద్రీయ పద్ధతులలో ఎరువులు తయారు చేసుకునే పద్ధతులను తెలియజేశారు. నారుమళ్లను పరిశీలించి, గత రెండు వారాలుగా వర్షం లేనందువలన ఇప్పటికే మొలక వచ్చిన నారుమళ్ళను కాపాడుకోవడానికి 19 19 19 లేదా యూరియా ద్రావణాన్ని లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున పిచికారి చేయడం ద్వారా మరో వారం 10 రోజులపాటు నారుమడిని కాపాడుకోవచ్చని వివరించారు. రెండు రోజుల్లో వర్ష సూచన ఉన్నందున వేచి చూసి పిచికారి కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు సత్యనారాయణ, సాయి కుమారి, రైతు సేవా కేంద్రం సిబ్బంది కొండలరావు, ప్రశాంతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తాసుబాబు, అప్పారావు పాల్గొన్నారు.

## మేయర్ పిలాతో ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు భేటీ

- 85 వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

**అగనంపూడి, ప్రభాతవార్త**



పెందుర్తి జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు కార్యాలయం వద్ద 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, వార్డు సీనియర్ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవతో కప్పి అభినందించితిరి. అనంతరం ఇల్లపు ప్రసాద్ మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు అయినా రోడ్లు, డ్రైనేజెస్, వీధి దీపాలు, రోడ్డు విస్తరణ పనులు, వాకింగ్ ట్రాక్లు, పార్కులు ఆధునికరణ, జిమ్స్. సూది కొండ వాలు ప్రాంతం నివాసకులకు మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మేయరు తో చర్చించడం జరిగింది. ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కూర్మన్నపాలెం నుండి లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్ ని పొడిగించాలని, కొప్పాక వద్ద గ్రామములో నుండి మురికి నీరు మూలవిసర్జనలు ఏలేరు కాలువలో కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని, అగనంపూడి సిగ్నల్ నుండి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరడమైనది. పిలా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి వార్డ్లో వర్క్స్ ఈనెల 19వ తేదీన స్టాండింగ్ కమిటీలో పెట్టి కార్య చరణ చేపడతామని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్నును తొలగించడం జరిగిందని, సకాలంలో ఇంటి పన్ను, నీటి పన్ను, వీఎల్టి టాక్స్ కట్టి నగర అభివృద్ధికి కృషి చేసే విధంగా వార్డు ప్రజలకి తెలియజేయాలని అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరాన్ని మొదట స్థానం వచ్చే విధంగా నగర ప్రజలు సహకరించాలని కోరారు. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి కార్యదర్శి గంతకోరు అప్పారావు, 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ వార్డు సీనియర్ టిడిపి నాయకులు కొర్రయ్య జగదీష్, వడ్డాది శ్రీనివాసరావు, మూర్తి పాల్గొన్నారు,

## ఉపాధ్యాయుడికి ఘన సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఆ గ్రామస్తులు సాటి ఉపాధ్యాయులు బుధవారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు మండలంలోని చినదొడ్డిగల్లు ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల 2 లో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుడు పిన్నింటి సురేష్ కుమార్ కి ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆయన పాఠశాలకు చేసిన సేవలకు గాను అత్యధిక సంఖ్యలో విద్యార్థులు జాయిన్ అవ్వడం వలన ఫౌండేషన్ స్కూల్ లో ఉన్న స్కూల్ ప్రస్తుతం మోడల్ స్కూల్ గా మారడంలో ఆయన కృషిని కొనియాడారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, వేంపాడు శితిదిళీ చైర్మన్ వెలగా శ్రీనివాసరావు, చైర్మన్ అలబోయిన గోవిందు, నక్కపల్లి మండల జనసేన అధ్యక్షుడు వెలగా సుధాకరావు, వెలగా బాబ్జి, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఫాల్గుణరావు, కొండలరావు, అప్పారావు, రంగ బాబు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ, పాఠశాల సిబ్బంది, నాగేశ్వరరావు, రాజేష్, లక్ష్మీ అంజలి, మాట్లాడుతూ ఇలాంటి గొప్ప ఉపాధ్యాయుడు బదిలీ అవ్వడం బాధాకరం అని అన్నారు.

## డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగా నిమ్మగడ్డలో వైద్య శిబిరం

**గొలుగొండ, జులై 16, ప్రభాతవార్త**



ప్రస్తుత వాతావరణ మార్పుకు అనుగుణంగా ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా పాత మల్లంపేట శివారు నిమ్మగడ్డలో ర్యాలీ, మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రజా ఆరోగ్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వీటి నుంచి రక్షణ పొందేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి పాటించాలన్నారు. వేడి చేసిన మంచినీటినే ప్రస్తుతం తాగాలని వర్షాలకు కొత్తనీరు వస్తుందని వేడి చేయడం ద్వారా కొంత బ్యాక్టీరియా నశిస్తుందన్నారు. రోగ నిరోధక శక్తి పెంపొందే విధంగా పౌష్టికాహారం పిల్లలకు అధికంగా ఇవ్వాలని సూచించారు అనంతరం వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తం నమూనాలు సేకరించారు. రక్తహీనతపై కూడా అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలను ఈ శిబిరంలో తెలియజేశారు. అనంతరం వ్యాధి నిర్ధారణ బట్టి తగిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సూపర్వైజర్ సిహెచ్‌వి ఎస్ ప్రసాద్, సూపర్వైజర్ ఫకీరు నాయుడు, ఎఎన్ఎంలు ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# పరిహారం కోసం నిర్వాసితుల పాదయాత్రకు విశేష స్పందన

- ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీకి డిమాండ్.!
- నిర్వాసితులకు న్యాయం చేయండి:" వీసం, అప్పలరాజు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పరిశ్రమల కోసం ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం స్పందించి 25 లక్షల ప్యాకేజీ చెల్లించాలని కోరుతూ బుధవారం నిర్వాసితులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు లు మండుటెండలో సైతం లెక్కచేయకుండా పది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు ఈ పాదయాత్రకు విశేష స్పందన ఆయా గ్రామాల నుంచి లభించింది. ఈ పాదయాత్ర ప్రారంభించే ముందు వీసం రామకృష్ణ ఎం అప్పలరాజులు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ప్రభుత్వం వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు కొరకు భూములు, ఇల్లులు సేకరించడం జరిగిందని, ఇల్లు కోల్పోయిన కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారికి ఇరువై ఐదు లక్షలు ప్యాకేజీ చెల్లించాలని అందుకు ప్రభుత్వం దిగి రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఐదు సెంట్లు ఇంటి స్థలం, ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేలు రూపాయలు ప్యాకేజీ ఇస్తామని ప్రకటించడం దారుణమని, దీనిని నిర్వాసితులు ఎవరు అంగీకరించే ప్రసక్తే లేదని చెప్పారు అందుకే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరుతూ చందనాడ పంచాయతీ, తుమ్మల పేట నుండి చందనాడ, ఎన్.నర్సాపురం, ఉపమాక, మీదుగా నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర కు పిలుపునివ్వడం జరిగిందని నిర్వాసితుల నుంచి విశేష స్పందన లభించిందని వారు అన్నారు. అనంతరం పాదయాత్రగా చేరుకున్న నిర్వాసితులు వారితోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీల ఆధ్వర్యంలో తహశీల్దార్ నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,చందనాడ ఎం పిటిసి గంటా తిరుపతిరావు,చందనాడ సర్పంచ్ రోహిణి భార్గవ్ మాట్లాడుతూ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదు అందువలన మండుటెండలో సైతం ఈ పాదయాత్ర చేసామని, ఇప్పుడుకైనా ప్రభుత్వం స్పందించి






వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయాలని, ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ పెంచాలని లేని పక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించి ప్రభుత్వం నిర్వాసితులకు ద్రోహం చేస్తున్నారని భూములు, నివాసాలు త్యాగం చేసిన నిర్వాసితులు పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న దోరణి అత్యంత ఆక్షేపణీయమైన చర్య అని అన్నారు. అభివృద్ధి అని ప్రచారం చేస్తున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నిర్వాసితులు సమస్యలు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఈ విధంగా ధగా చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర హోం మంత్రి నిర్వాసితులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పెట్టి ట్రైనింగ్ ఇచ్చి ఏర్పాటు చేయబోయే పరిశ్రమలలో ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని అనేక సభల్లో మాట్లాడుతున్నారని, ఒక వైపు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు లో భాగంగా మౌలిక వసతులు కల్పించే పనులలో భాగం రోడ్లు పనులు సెర వేగంగా జరుగుతున్నప్పటికీ నిర్వాసితులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ట్రైనింగ్ ఇవ్వడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎప్పుడు నిర్మిస్తారని ప్రశ్నించారు. అందరికి ఆర్ కార్డులు ఇవ్వాలని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన మనవడు, మనవరాళ్లు అనే తేడా లేకుండా అలాగే వివాహం అయిన ఆడపిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలని,సాగు భూములకు ,డీ. ఫారం, సాగు భూములలో గల తోటలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్,జీ.గోవిందరావు, ఆర్. పద్మ, కె.రాణి,అమ్మాజీ, ముసలి నాయుడు, అప్పలస్వామి,మంగ, దార బాబు, రమేష్, వెంకటేష్, నాగేంద్ర, నానాజీ, శ్రీను,కిష్టారావు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/16/2025 11:31 PM Page 1






## 31 ఆశ వర్కర్ పోస్టులకు అర్జీ చేసుకోండి

**- అడిషినల్ డి.యం.అండ్‌హెచ్.ఓ డా.శిరీష**



**రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త**

రంపచోడవరం డివిజన్ పరిధిలో అన్ని పి. హెచ్. సి.లో ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ల పోస్టులు భర్తీ కి ఈనెల 18 తేదీ లోపు సమీపంలో గల పి. హెచ్. సి. వైద్యులకు అందించాలని రంపచోడవరం అడిసినల్ డి. యం. అండ్ హెచ్ ఓ డా. శిరీష తెలియజేస్తున్నారు. అర్హతలు ఇలా ఉన్నాయి. వయస్సు 25 సం. నుండి 45 సం. లోపు ఉండాలన్నారు. పదో తరగతి పాస్ అయిన పత్రాలు, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలు, కొత్తగా తీసుకొన్న కులధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, భర్త నుండి విడిపోతే విడాకులు పత్రాలు, ఇతర చదువు అర్హతలు, హెల్త్ సెక్రటరీ అర్హతలు, పాస్ ఫోటోతో పి. హెచ్. సిలో వైద్యాధికారి వద్ద ఉన్న దరఖాస్తును పూర్తి చేసి ఇవ్వాలన్నారు.ఏడు మండలాల పి. హెచ్. సి వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి.. 1, రాజవొమ్మంగి.. 2, దూసరపాము, సుబ్బంపాడు, కిమ్మలగడ్డ, కొత్తవీధి ( అమ్మిరేకుల ) గ్రామాల్లో ఆశ వర్కర్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇతర మండలాల్లో వివరాలు ఇలా ఉన్నాయి. బొద్దుమానువీది, ఇవ్వంపల్లి, ముంతమామిడి, గుమ్మరిపాలెం, చెందుర్తి, గంగల గొంది, గొరగొమ్మి, ఎండపల్లి, కొత్తూరు, పలసూరివేట, బంగారు బుడ్డి, బూసిగూడెం, దేవవరం, ఇందుకూరుపేట, దెందులూరు, ఉసిరిజొన్నల, కొమరవరం, బొర్నగూడెం ( రంపచోడవరం ), పెదగెద్దాడ, రంపచోడవరం 2, రంపచోడవరం.. 1, రంపచోడవరం.. 3, అన్నంపల్లి, మొల్లేరు, పి. నెల్లిపూడి గ్రామాల ఆశ వర్కర్స్ పోస్టులు భర్తీకి ధరకాస్తులు ఇవ్వాలన్నారు.రంపచోడవరం డివిజన్ లో ఆరు ప్రభుత్వఆసుపత్రులకు నూతనంగా వైద్యాధికారులు వచ్చి విధుల్లోకి చేరారని డా. శిరీష అన్నారు.రాజవొమ్మంగి మండలం లాగరాయికి ఇద్దరు, బోదులూరు కి ఒక్కరు,దేవీపట్నం, వాడపల్లి పి. హెచ్. సి కి ఒకొక్కరు వంతున విధుల్లో చేరినట్లు వివరాలను వెల్లడించారు.

## దోమల నివారణకై దోమల మందు పిచికారి



**చింతపల్లి, జూలై 16, ప్రభాతవార్త**

సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సీలేరు సచివాలయం 2 క్యాంప్ గ్రామంలో రెండో విడత దోమల నివారణ కై ఏ సీఎం మందు పిచికారి చేయడం జరిగింది . పిచికారిలో భాగంగా గ్రామస్తులు అందరూ కూడా వారి వారి ఇంటి లోపల పిచికారి చేయించుకోవాలని హెల్త్ సూపర్వైజర్ ఎన్ త్రినాథ్ సూచించారు. హెల్త్ సూపర్ వైజర్ యన్.త్రినాథ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి లోపల బయట ప్రతి ఒక్కరు కూడా ఏ సీఎం 5 స్ప్రేయింగ్ చేయించుకోవాలన్నారు. స్ప్రేయింగ్ నకు సెలక్ట్ చేయబడిన గ్రామాలు మందు ఇంటి లోపల శుభ్రముగా స్ప్రే చేయించుకుని 45రోజుల వరకు ఇంటి గోడలు అలకవొద్దు అని ప్రజలందరికీ అవగాహన కల్పించారు. డెంగ్యూ,మలేరియా, చికెన్గున్యాయ,ఫైలేరియా, మెదడవపు,వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని ప్రజలందరికీ చెప్పడమైనది మరియు ప్రతి ఒక్కరు కూడాను వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తు పరిసరాల పరిశుభ్రత పాటించమని తగు జాగ్రత్తలు మరియు సూచనలు సలహాలు చెప్పడమైనది పిచికారికై నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించడమైనది కార్యక్రమంలో స్థానిక సచివాలయం సెక్రటరీ వంతల.పరశరాముడు సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ యన్.త్రినాథ్, హెల్త్ అసిస్టెంట్ ఏ.సత్యనారాయణ, 2.వ ఏ.యన్.యమ్ కె.వి.యన్.కుమారి, ఆశా కార్యకర్త కె. వసంత గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజారావుని పరామర్శించిన పాడేరు మాజీ ఎమ్మెల్యే



**పాడేరు,జూలై16, ప్రభాతవార్త**

పాడేరు మండలం కుజ్జలి గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గబ్బాడ రాజారావు తండ్రి అనారోగ్యంతో మరణించారు.ఈ సందర్భంగా బుదవారం నిర్వహించిన చిన్న కర్మ కార్యక్రమానికి పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వెళ్లి రాజారావు కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. వైస్సార్సీపీ పార్టీ మీకు మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భాగ్యలక్ష్మి భరోసా ఇచ్చారు. ఈపరామర్శ కార్యక్రమం లో భాగ్యలక్ష్మి పాటు కుజ్జలి సర్పంచ్ గబ్బాడ చిట్టి బాబు, కుజ్జలి ఎంపీటీసీ కుంతూరు నర్సింహామూర్తి, కుజ్జలి వైస్ సర్పంచ్, వైస్సార్సీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన ఐదుగురు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్: ఎంపిడిఓ



**రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలో ఐదు సచివాలయాల్లో నూతనంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ విధుల్లోకి చేరినట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. కె. భాస్కర్ ( దూ సరపాము), సి. హెచ్. శ్రీనివాస్‌రెడ్డి (వాతంగి), కె. శ్రీనుబాబు ( చేరుకుంపాలెం), ఎస్. సూరిబాబు ( రాజవొమ్మంగి.. 2), కె. దొరబాబు ( గడుఒకుర్తి ) విధుల్లోకి చేరారన్నారు. అడ్డతీగల మండలం నుండి బదిలీలపై వచ్చారన్నారు.

## సారాబట్టీపై దాడి..

**- 50 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.. ఒకరు అరెస్ట్ రిమాండ్**

**రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త**

తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ అటవీ ప్రాంతంలో బుధవారం రాజవొమ్మంగి ఎస్. ఐ. నరసింహామూర్తి తన సిబ్బందితో కలిసి సారాబట్టీపై దాడులను నిర్వహించారు. 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల సారాతో సింగంపల్లి గ్రామానికి చెందిన ఒకరిని పట్టుకొని కేసు నమోదు చేసి అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించిన్నట్లు ఎస్. ఐ నరసింహామూర్తి తెలిపారు. సారా తయారీ, రవాణా, అమ్మడం చేస్తే చట్టపరంగా చర్యలను తీసుకొంటామని ఎస్. ఐ నరసింహామూర్తి హెచ్చరిస్తున్నారు.

## లాగరాయి పి.హెచ్.సికి ఇద్దరు నూతన వైద్యాధికారులు



**రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త**

లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రికి నూతనంగా ఇద్దరు వైద్యా ధికారులు విధుల్లోకి చేరారు. ప్రత్తిపాడు ఆసుపత్రిలో పనిచేస్తున్న డా. సతీష్, రౌతులపూడి ఆసుపత్రి నుండి డా. శరత్ చంద్ర బదిలీలపై వచ్చి విధుల్లోకి చేరడం జరిగింది. జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా. పావని ఇప్పటివరకూ డిప్యూటేషన్ పై విధులను నిర్వ హిస్తున్నారు. నూతన వైద్యాధికారులను సి.హెచ్.ఓ దైవ కృపాచార్యులు, సిబ్బంది ఆహ్వానించారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**డుంబ్రిగుడరూరల్, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలోని సాగర పంచాయతీ అడప వలస జిపిఎస్ పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రేమ బంధు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల వైస్ చైర్మన్ తులసి చేతులు మీదుగా ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచితంగా ప్రేమ బంధు సేవ స్వచ్ఛంద సంస్థ అందించిన ప్లేట్లను విద్యార్థులు భద్రపరచుకొని సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. ఉచితంగా విద్యార్థు లకు ప్రేమ బంధు సేవా సంస్థ ప్లేట్లు అందించడంతో ఆ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, రమేష్, రాధాకృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు..

*- తల్లి జన్మనిస్తూ చనిపోకూడదు*
*శిశువు జన్మిస్తూ మరణించకూడదు..*
*- మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు నిర్వహణ కీలకం*
*- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్*





**పాడేరు, జూలై 16, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు.. తల్లి జన్మనిస్తూ చనిపోకూడదు శిశువు జన్మిస్తూ మరణించకూడదని, మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు నిర్వహణ కీలకమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్‌కుమార్ అన్నారు. మాతాశిశు మరణాలపై బుధవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో సంబంధిత వైద్య ఆరోగ్య అధికారులతో సమీక్షా సమావేశ నిర్వహించారు. మార్చి 2025 నుండి నేటివరకు జిల్లాలో జరిగిన మాతా, శిశు మరణాలకు కారణాలు ఒకొక్కటి రికార్డులతో సంబంధిత మెడికల్ ఆఫీసర్స్ సంబంధిత ఆశా, ఎఎన్ఎమ్ లతో సమీక్షించారు. మరణాలకి కారణాలు ఆరాతీస్తూ ఇటువంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. హైబిపి కారణమని వైద్యలు వివరించారు. కలెక్టర్ మెడికల్ రికార్డ్స్ పరిశీలించారు, ప్రతీ ఒక్కరికి మెడికల్ రికార్డ్స్ కీలకమని, మెడికల్ రికార్డ్ సక్రమంగా నిర్వహిం చడం లేదని, కావలసిన ఎంట్రీలు లేకపోవడంపై సంబంధిత మెడికల్ అధికారులకు వివరణ కోరారు. రికార్డుల ట్యాంపరింగ్ (వివరాలు మార్చడం) జరిగితే క్రిమినల్ కేసులు పెడతామని చెప్పారు. ఫ్యామిలి ఫిజిషియన్ క్యాంపులలో డాక్టర్ అందుబాటులో లేని యెడల సూపర్ వైజర్స్, యం.ఎల్.హెచ్.పిలు పాల్గొని క్యాంపు వివరాలను వైధ్యదికారికి తెలియజేయాలని తెలిపారు. గ్రామాలలో కాన్పునకు సిద్ధంగా ఉన్న హై రిస్క్ గర్భవతులను సుఖ ప్రసవం కొరకు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడానికి 108 లేదా పి.హెచ్ సి అంబులెన్స్ లు అందుబాటులో లేని యెడల హెల్త్‌కాల్ సెంటర్ 6303921374 కు ఫోన్ చేయాలని ఇది కుడా అందుబాటులో లేని ఎడలా పరిధి ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి వారికి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారికి తెలియజేయవలెను. అలాగే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని వైద్యులు తెలుపగా సంబంధిత ఆశా వర్కర్లు క్రమం తప్పకుండా మందులు వేసుకుంటున్నారా లేదాపర్యవేక్షించాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ భాద్యతగా విధులు నిర్వహించాలన్నారు. డాక్టర్లు ఓ.పి కె పరిమితం కాకూడదని, ఎఎన్ఎం, సూపర్ వైజర్ పని తీరు సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత వైద్యధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని, ఆశా,ఎఎన్ఎమ్‌లపై చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశించారు. హైరిస్క్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందుకు కావలసిన ప్రణాలికలు ముందుగా సిదం చేసుకోవాలని, అలాగే మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు కీలకమని, కార్డుల్లో ప్రతీ ఎంట్రీ నమోదు చేసేలా కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. రికార్డుల నిర్వహణలో దిద్దుబాట్లు అధికంగా ఉన్నాయని సక్రమంగా రికార్డులు నిర్వహించాలని హెచ్చరించారు. హైరిస్క్ కేసులకు ట్రాకింగ్ సక్రమంగా జరగటం లేదని, మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు నిర్వహణపై ఆశా వర్కర్స్ నుండి మెడికల్ ఆఫీసర్స్ దృష్టి సారించాలన్నారు. అత్యవసర వైద్యం అందజేయడానికి రవాణాకి సంబంధించి 108, 104 వాహనాలను ముందస్తుగా ఏర్పాటు చేయనుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారికీ సూచించారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు హైరిస్క్ కేసులపై ప్రతీ 15 రోజులకి ఒక్కసారి నివేదికలు అందజేయాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, జి.జి.హెచ్ పాడేరు హెచ్‌ఓడి డా.టి నరసింగ రావు, గైనికలజిస్ట్ లు డా. సృజన, డా. సోభారాణి, డా వాసవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ భాయ్, మెడికల్ ఆఫీసర్స్, డి.పి.హెచ్.ఎన్.ఓ జి భులోకమ్మ, ఆశా వర్కర్స్ హాజరయ్యారు.

## ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

**- మండల టిడిపి అధ్యక్షులు జి. పెద్దిరాజు**

**రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త**



రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి నియోజకవర్గంలో చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు బుధవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో జరిగిన పాత్రికేయులు సమావేశంలో వెల్లడించారు. మీప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన రాజవొమ్మంగి, లోదొడ్డి, శరభవరం, బడదనాంపల్లి సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు నేటికీ పూర్తి కాలేదన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లు సొంత సొమ్ములుతో విలీన మండలాల్లో రహదారులు నిర్మాణం చేశారన్నారు. పి. హెచ్. సి లకు ఇన్వయిటర్లు, సొంత కారును అంబులెన్సుగా ఉచిత సేవలను అందిస్తున్నారని వెల్లడించారు. మీపాలనలో రోడ్లు వేయక పోగా, నేడు గిరిజన సంఘం చేసే కార్యక్రమాలకు మీ పార్టీ వారు మద్దత్తుని తెలుపడం విడ్డూరంగా ఉందన్నారు. సచివాలయ ఉద్యోగులు బదిలీల్లో లెటర్లు ఇవ్వడానికి ఎమ్మెల్యే, భర్త డబ్బులు తీసుకొన్నారని నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదని, మరలా ఇలాంటి ఆరోపణలు చేస్తే పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వైస్సార్సీపీ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని పెద్దిరాజు వెల్లడించారు. ఎన్నికలకు ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహించడం టీడీపి పాలనలోనే జరుగుతుందని ఏ.యం.సి చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల టీడీపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, ఏ.యం. సి చైర్మన్ లోతా లక్ష్మీణరావు,ఎంపిటిసి నల్లా సత్తిబాబు, టిడిపి నాయకులు గణజాల తాతారావు, జెట్టి మధు,అద్దేపల్లి చిన్నారావు, వెచ్చం లోవరాజు, చెక్కా లోవరాజు, మరి చర్ల శ్రీను, పెదిరెడ్డి సత్తి బాబు, సుంకర ప్రసాద్, టేకు నూకరాజు, కాయిత రమణ, పప్పుల కళావతి పాల్గొన్నారు.

## పి..4 సర్వేపై గ్రామసభలు: ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త**



గ్రామాల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు కూడా లేని కుటుంబాలను ఇప్పటికే 16 సచివాలయాల పరిధిలో 3, 052 కుటుంబాలను పబ్లిక్ పీపుల్స్ పార్థి పికేషన్ పి.. 4 సర్వే జరిగిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. గుర్తించిన కుటుంబాలతో గ్రామసభ నిర్వహించి వాస్తవం అయితే నమోదు జరుగుతుందన్నారు. లేకపోతే కొత్తగా గుర్తిస్థామన్నారు. ఈ నెల 15 తేదీ నుండి 25 తేదీ లోపు గ్రామసభలు జరుగుతాయని అన్నారు. అమినాబాద్.. 154 కుటుంబాలు, బడదనాంపల్లి.. 219, చెరుకుంపాలెం.. 178, చికిలింత. 280, దూసరపాము. 28, గడుఒకుర్తి..192, జడ్డంగి.. 90, కింద్ర..107,లబ్బర్తి.. 291, లోదొడ్డి. 243, రాజ వొమ్మంగి.1 సచివాలయం..178 కుటుంబాలు, రాజవొమ్మంగి..2 సచివాలయం 67, శరభవరం.. 92, తంటికొండ.. 252,వాతంగి..293,వంచంగి..378 కుటుంబాలు ఉన్నట్లు ఎంపిడిఓ వివరించారు.

## మహిళా గుజ్జెలి కనక మృతిపై న్యాయం చేయాలని కోరా..

**- గత వైసీపీ నాయకులు అక్రమంగా నాపై కేసులు బనాయించారు**
**- టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి**

**పాడేరు,జూలై16, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా హుకుంపేట మండలం ఒంటిపాక గ్రామానికి చెందిన గుజ్జెలి కనక పాడేరులో గత 2019వ గుజ్జెలి కనక మృతి చెందడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పాడేరు కోర్టు వాయిదా నిమిత్తం బుదవారం టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి హాజరయ్యారు. వాయిదా అనంతరం ఈ సందర్బంగా టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన మహిళా గుజ్జెలి కనక మృతికి కారుకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుజ్జెలి కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేసినందుకు గత వైసీపీ నాయకులు నాపై అక్రమ కేసులు బనాయించ్చిందని కానీ న్యాయం ఎప్పుడు గెలుస్తుందని టీడీపీ డివిజన్ నాయకులు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.కోర్టు వాయిదాకు హాజరు అనంతరం పాండురంగ స్వామి మాట్లాడారు.

## మృతి చెందిన చిన్నారుల ఒక్కొక్కరికి ఐదు లక్షల నష్టపరిహారం చెల్లించాలి



**హుకుంపేట, జూలై 16, ప్రభాతవార్త**

హుకుంపేట మండలంలోని గడ్డిమద్రి గ్రామంలో మంగళవారం చెరువులో మునిగి మృతిచెందిన చిన్నారుల కుటుంబాలను ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బుధవారం పరామర్శించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, మహిళ సంఘం జిల్లా కార్య దర్శి ఎస్.హైమవతి, గిరిజన సంఘం మండల కార్యదర్శి టి.కృష్ణారావు బృందంతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, గెమ్మెలి సంతోష్, గెమ్మెలి అఖిల్ అనే చిన్నారులు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన ఘటన అత్యంత విషాదకరమన్నారు. చనిపోయిన చిన్నారుల కుటుంబాలకు ఒక్కొక్క రికి రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.అంతే గాక, బహిరంగంగా ఉన్న చెరువులకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



**పాడేరు,జూలై16, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా (పాడేరు) ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శికాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, ఉప తాసిల్దార్లు సోమేశ్వరరావు, లక్ష్మీణమూర్తి, మత్స్య రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన మరమ్మతులకు నిధులు మంజూరుకు అధికారులకు తెలియజేస్తా

**డుంబ్రిగూడ, జులై 16, ప్రభాతవార్త**



ఎన్నో ఏళ్ల నుంచి మరమ్మతుకు నోచుకొని ఉన్న ఉయ్యాలగూడ పాఠశాల భవన మరమ్మతుకు నిధులు మంజూరు కై తమ ఉన్నత అధికారుల దృష్టికి తెలియజేస్తానని వియ్యాలగూడ గ్రామస్తులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ డుంబ్రిగూడ మండల విద్యాశాఖ అధికారి శెట్టి సుందర్ రావు అన్నారు. బుధవారము ఉయ్యాలగూడ పాఠశాల లో విద్యాశాఖ అధికారి సందర్శించి పాఠశాల భవనం ను పరిశీలించారు. పాఠశాల భవనము స్లాబ్ పెచ్చులు ఊడిపోయి ఉండడం, స్లాబ్ నుంచి చిన్న పా టి వర్షం కురిసిన బూరదమయంగా మారడం జరుగుతుందని గ్రామస్తులు విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు స్పందించిన విద్యాశాఖ అధికారి సుందర్రావు తమ పై అధికారుల దృష్టికి పాఠశాల భవన మరమ్మత్తు నిధు లు మంజూరు కు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మధ్యన్న భోజనం పాఠశాల విద్యార్థులకు సక్రమంగానే పెడుతున్నారా లేదా ,విద్యార్థుల కు నాణ్య మైన విద్య అందుతుండడంపై సంతోష వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పాఠశాల భవన మరమత్తు నిధులు మంజూరుకు బదులుగా అవకాశముంటే నూతన భవనం మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని విద్య శాఖ అధికారిని విద్యార్థుల తల్లిదండ్రులు మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే సుబ్బారావు, ప్రసన్న, సీఆర్పీ నాగేంద్ర, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

*- మేడ్ ఇన్ అరకు బ్రాండింగ్ ఏర్పాటు*
*- గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం*
*- గిరిజన ఉత్పత్తులకు అదనపు విలువలు జోడింపు*
*- సేంద్రీయ వ్యవసాయంపై ఒక రోజు వర్క్‌షాపు*
*- ఐటిడి ఏ ఇంచార్జి పిఓ, జెసి డా. ఎం. జె. అభిషేక్ గౌడ*

**పాడేరు, జూలై 16, ప్రభాతవార్త**

ఏజెన్సీలో గిరిజన రైతులు ఆర్గానిక్ వ్యవసాయాన్ని సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని ఐటిడి ఏ ఇంచార్జి పి.ఓ. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్‌గౌడ స్పష్టం చేసారు. వ్యవసాయానుబంధరంగాలలో గణనీయమై ఉత్పత్తులను సాధించి గిరిజన రైతులు అభివృద్ధి చెందాలాన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సేంద్రీయ వ్యవసాయం, అంశపై డివిజన్ స్థాయి ఉద్యానవన సాగు, మార్కెంటింగ్ సదుపాయాల అధికారులు, రైతు ఉత్పత్తుదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులతో ఒకరోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అటవీ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. గిరిజన ఉత్పత్తులకు మేడ్ ఇన్ అరకు బ్రాండింగ్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ చేస్తామన్నారు. వరి పంటలకు ప్రత్యామన పంటలు గిరిజన రైతులు సాగు చేయాలన్నారు. చిరు ధాన్యాల వినియోగం పెరిగిందనని చిరుధాన్యాల సాగు పెరగాలని చెప్పారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు గిరిజన ఉత్పత్తులు గ్రేడింగ్ చేసి మార్కెటింగ్ చేస్తున్నాయన్నారు. గిరిజనులు పాలు నిత్యావసరంగా వినియోగించే సాంప్రదాయం లేదన్నారు. పాలు వినియోగం, పాడి పశువుల పెంపకంపై గిరిజనులకు అవగాహన కల్పించాలని చెప్పారు. గిరిజన ఉత్పత్తులు కాఫీ, రాగులు, పసుపు, అల్లం, సామలు, కొర్రలు వంటి పంటలకు మంచి గిట్టుబాటు వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఇమార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఎకరా పసుపు పంటకు రూ.1336 లు చెల్లించి బీమా చేసుకోవాలని సూచించారు. పసుప పంటకు నష్టం వాటిల్లితే రూ.88 వేలు పంటల బీమా వస్తుందన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్ మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో 35 వేల మంది రైతులకు గాను 14 వేల మంది రైతులు పూర్తి స్థాయిలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతులు 40 వేల ఎకరాల్లో వరి, 16 వేల ఎకరాల్లో రాగులు పండిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో రసానిక ఎరువులు, పురుగుల మందులను గిరిజన రైతులు పంటలకు వినియోగించడం లేదన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు నెల కొల్పితే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. పలువురు ఎన్ జి ఓ ప్రతినిధులు మాట్లాడుతూ బ్యాంకులు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తే దళారులను నియంత్రించ వచ్చని పలు సంస్థల ప్రతినిధులు సూచించారు. రైతు ఉత్పత్తుదారుల సంఘాలకు బ్యాంకులు ఆర్థిక సహకారం అందించాన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, ఎపి సి ఎన్ ఎఫ్ డిపి ఎం ఎస్.జె.వి. రామ మోహన రావు, కాఫీ బోర్డు డిడి హెచ్ మురలీ ధర్, జిల్లా సెరీ కల్చర్ అధికారి కె. అప్పారావు, ఐటిడి ఏ పి.హెచ్. ఓ. ఎ. రాజశేఖరం, పలువరు ఉద్యాన వన అధికారులు, వ్యవసాయాధికారులు, ఆదివాసీ మిత్రా వెల్ఫేర్ సొసైటీ, ఎస్వి ఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, జయంతీ స్పైసీస్ అండ్ హెర్బ్స్, మన్య తోరణం, దండకారణ్యం, అల్లూరి ఎన్ జి ఓ, ఎస్ వి డి ఎస్ ఎన్ జి ఓ, అమృత ఎన్‌జిఓ డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







బుధవారం న్యూఢిల్లీలో 'స్వర్ణాంధ్ర విజన్ 2047' పై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ నివేదికను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. హాజరైన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## నిర్వాసితులకు అండగా ఉంటాం : శాసనమండలి పిడిఎఫ్ మాజీ నేత

**శృంగవరపుకోట,జూలై 16, ప్రభాతవార్త:** జిందాల్ కంపెనీని నమ్మి భూములు ఇచ్చిన రైతు ఒప్పందాలు అమలు కాలేదని ప్రభుత్వం వెంటనే స్పందించాలని శాసనమండలి మాజీ ప్రోటోం స్పీకర్, పిడిఎఫ్ పక్ష నేత విటలపు బాలసుబ్రమణ్యం తెలిపారు.



బుధవారం మండలంలోని బొడ్డవరలో ఎమ్మెల్సీ రఘురాజు నివాసం వద్ద జరుగుతున్న జిందాల్ భూనిర్వాసితుల నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠలపు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మీకు అండగా ఉంటారని తెలిపారు. మీరు చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని విజయం సాధించే వరకు పోరాటం కొనసాగించాలన్నారు. సిపిఎం నాయకులు చల్లా జగన్, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు,పలు గ్రామాల సర్పంచులు నిర్వాసితులు పాల్గొన్నారు.

## 'పేదల కోసం సంక్షేమ పథకాలు'

**కొమరాడ, జూలై 16, ప్రభాతవార్త:** కొమరాడ మండలంలో లాబేసు, తులసివలస గ్రామాలలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. పూర్వపు లాబెసు వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు 5.25 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. నేలాబెసు గ్రామంలో రూ26.80 లక్షలు, తులసివలస గ్రామంలో రూ24.20 లక్షలతో నిర్మించిన ఇంటింటికి మంచి నీటి కుళాయి పథకాలను ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఏఎంసి వైస్ చైర్మన్ గారి గౌరీ శంకర్ రావు, టీడీపీ నాయకులు దేవకోటి వెంకట్ నాయుడు, పొన్నాడ వెంకట నాయుడు, వప్పంగి రాఘవేంద్ర రావు, బత్తిలి శ్రీను, హిమరిక బలరాం, గొట్టపు త్రినాధ, తమ్మయ్య, జనసేన మండల కన్వీనర్ శ్రీకర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం డిఈ నాగేశ్వరరావు, ఏఈ గౌరీ శంకర్‌రావు, బూత్ ఇన్చార్జ్‌లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాయితీపై డ్రోన్లు... రైతుకు ఎంతో మేలు : ఏఎంసీ చైర్మన్

**సాలూరు, జూలై 16, ప్రభాతవార్త:** సాలూరు పట్టణంలో ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీ ఆవరణలో సబ్సిడీ కింద వచ్చే డ్రోన్స్ అలాగే కందులు, రాగులు పంపిణీ కార్యక్రమం ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతుకు రాయితీపై వచ్చే డ్రోన్ పని తీరును అధికారులు ప్రదర్శించారు. అనంతరం బంగారమ్మ రైతు మిత్ర సంఘం (తోణాం) ఇంకా మాతుమూరు పైడితల్లమ్మ రైతు గ్రూపు (పాచిపెంట) రైతులకు 80 శాతంతో డ్రోన్లను ఏఎంసి చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతేకుకాక పొలం గట్లపై వేసుకునేందుకు కందులు అలాగే మూడు మండలాల గిరిజన రైతులకు రాగులు ఉచితంగా అందజేశారు. ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. టిడిపి మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, ఏఈఓ శిరీష వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సెలయేరు కాదు... వర్షపు నీరు!

**మక్కువ, జూలై 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షాలకు రోడ్లన్నీ సెలయేరులా వర్షపు నీరు పారింది. రోడ్డుకు ఇరువైపులా సరియైన కాలువలు లేక ఉన్న కాలువలు కాస్త ఆక్రమణకు గురై కాలువలు పైన వ్యాపార సముదాయాలు, చిల్లర కొట్లు నిర్మించడంతో ఈ సమస్య ఏర్పడుతుందని పలువురు వర్ణించుకుంటున్నారు. ఏ మాత్రం వర్షం కురిసినా వర్షపు నీరు రోడ్లపైన ప్రవహించడంతో మండల కేంద్ర వాసులకు నిత్యం సమస్యలా మారింది. దీని కారణంగా రహదారులు కూడా పూర్తిగా దెబ్బతింటున్నాయి. స్థానిక ఎస్సీ కాలనీ నుండి సువర్ణముఖి నది వంతెన వరకు ప్రధాన రహదారి ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టాలని మండల కేంద్ర వాసులు ఆయా శాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.



## 'పొగాకుతో ఆరోగ్యానికి చేటు'

**పార్వతీపురం, జూలై 16, ప్రభాతవార్త:** పొగాకుతో ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు. పొగాకు నియంత్రణ కార్యక్రమం మాసోత్సవాల్లో భాగంగా పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల ప్రచార కార్యక్రమాన్ని ఐటిడిఏ కార్యాలయంలో ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన బ్యానర్‌పై ముందుగా ఆయన సంతకం చేసి అందరికీ పిలుపునిచ్చారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కెవిఎస్ పద్మావతి, ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డా టి.జగన్మోహనరావు, ప్రోగ్రాం అధికారులు డా రఘు కుమార్, డా కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.



## అశోక్ గజపతిరాజు నియామకం పట్ల హర్షం

**గరివిడి, జూలై 16, ప్రభాతవార్త:** మాజీ కేంద్రమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గోవా గవర్నర్‌గా నియామకం పట్ల చీపురుపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు విజయనగరంలో అశోక్ గజపతి రాజును కలిసి దుశ్శాలువతో సత్కరించి పూలమాలలతో అభినందనలు తెలిపారు. పూసపాటి అశోక్ గజపతిరాజుని అభినందించిన వారిలో గుర్ల మండల జనసేన నాయకులు యడ్ల సంతోష్, ఎవ్వెర్ల



## లఖిడిడ్డిలో 'పొలం పిలుస్తోంది'

**కోటబొమ్మాళి, జూలై 16, ప్రభాతవార్త:** మండలం లఖిడిడ్డి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెక్కలి ఏడీఏ జగన్మోహన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. టెక్కలి నియోజకవర్గంలో రైతులకు కావాల్సిన ఎరువులన్నీ రైతు సేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, ఏడీవో బి.అరుణ, గ్రామ పెద్దలు కర్రి అప్పారావు, రైతులు పాల్గొన్నారు.



## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గజపతినగరం, జూలై 16, ప్రభాతవార్త:** గజపతినగరం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గల గజపతినగరం రూరల్ ఫీడర్‌లో మరమ్మత్తు పనుల కారణంగా ఈనెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మధుపాడ, మరుపల్లి, తమ్మురాయుడుపేట, ములకల గుమ్మడం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.రఘు బుధవారం తెలిపారు.

## గ్రామైక్య సంఘాల రికార్డుల పరిశీలన

**పాచిపెంట, జూలై 16, ప్రభాతవార్త:** వెలుగు కార్యాలయంలో మండలంలోని 36 గ్రామ సంఘాలు, మండల సమాఖ్య, రైతు ఉత్పత్తి దారుల సమాఖ్య సంబంధించిన 2024 25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు సంబంధిత దస్త్రాలను సిఏ బృగత రాజేష్ ఆధ్వర్యంలో పలువురు ఆడిటర్లు గ్రామ సంఘాలకు సంబంధించిన నగదు పుస్తకం, తీర్మానాలు, రసీదులు, ఓచర్లు పరిశీలించారు. పాచిపెంట వెలుగు కార్యాలయంలో బుధవారం వెలుగు ఏపిఎం రెడ్డి శ్రీరాములు ఎల్.సి కె.సత్యనారాయణ, సీసీలు, వివోలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేకాధికారుల నియామకం

**గరుగుబిల్లి, జూలై 16, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న పారిశుద్ధ్య పక్షోత్సవాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ మేరకు పారిశుద్ధ్య పక్షోత్సవాల పర్యవేక్షణకు సంబంధించి రెండు మూడు గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులను నియమించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా గ్రామపంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్య పక్షోత్సవాలు విజయవంతమయ్యేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.



## కురుకూటిలో 'సుపరిపాలన తొలిఅడుగు 4.1'

**సాలూరు, జూలై 16, ప్రభాతవార్త:** సాలూరు నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేని చేస్తే సీఎం చంద్రబాబు మంత్రిని చేసి మీసేవ చేసేందుకు వరమిచ్చారని సంధ్యారాణి మనసులో భావాన్ని వ్యక్త పరిచారు. బుధవారం ఉదయం సాలూరు మండలం కురుకూటి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం సుపరిపాలన తొలి అడుగు 4.ఒన్ కార్యక్రమం నిర్వహించగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. టిడిపి శ్రేణులతో అక్కడకు చేరుకున్న ఆమెకు గిరిజన మహిళలు హారతులు పట్టగా చిన్నారులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. గ్రామంలో ఉన్న ఇంటింటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అలాగే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి వారికి వివరించారు. గిరిజన ప్రాంతల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి, ఆముదాల పరమేష్, కోట లక్ష్మణ్, సింహాచలం కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'సుపరిపాలనలో తొలిఅడుగు' లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన

**రామభద్రపురం, జూలై 16, ప్రభాతవార్త:** రామభద్రపురం మండలం, శిస్టు సీతారాంపురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు అయన ప్రజలతో మాట్లాడుతూ 70 లక్షల విలువైన రోడ్లు మంజూరు చేసానని ఇంకనూ గ్రామంలో ఇల్లు లేనివారికి పట్టాలను త్రాగునీరు సమస్య తీరుస్తానని అన్నారు. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, త్వరలోనే మిగతా హామీలను కూడా అమలుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రామభద్రపురం మండలం పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్, విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసిన నటుడు ఆర్.నారాయణమూర్తి

**పార్వతీపురం, జూలై 16, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర నివాసంలో కలిశారు. సినీ ప్రమోషన్లో భాగంగా రాజకీయ సామాజిక వర్గ పెద్దలను కలిసి తాను రూపొందించిన సినిమా యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం గురించి వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆర్.నారాయణమూర్తిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందించారు. సామాజిక దృక్పథంతో సినిమాలు నిర్మించే ఆర్.నారాయణమూర్తి తాజా సినిమా యూనివర్సిటీ పేపర్ లీక్ విజయవంతం కావాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకాంక్షించారు.



## నమ్మించారు.. నిండా ముంచారు: బాధిత రైతు 'రాజు' ఆవేదన

**చీపురుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:** పేదలకు అవసరమైన జగనన్న కాలనీ నిర్మిస్తామంటూ అప్పటి అధికారులు నమ్మబలికి నా వద్ద నుండి సుమారు నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వ ధర నిర్ణయిస్తూ తీసుకున్న అధికారులు నమ్మించి నిలువునా నన్ను ముంచేశారని చీపురుపల్లి మండలం వంగపల్లి పేట గ్రామానికి చెందిన సాగి నారాయణ రాజు అనే రైతు బుధవారం విలేకరుల వద్ద వాపోయారు. గత ప్రభుత్వ పాలనలో జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక నాయకులు సైతం జగనన్న కాలనీకి సంబంధించి నిర్మాణాలు చేపట్టాలని, తన వద్ద గల సుమారు 4 ఎకరాల భూమిని జగనన్న కాలనీకి ఇవ్వాలంటూ తనను కోరారని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు తన భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తనకు కొంత మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించిందన్నారు. తన పేరుతో ప్రస్తుత వివాదంలో ఉన్న రహదారి సంబంధించి భూమిని ఇతరుల పేరుతో ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసి రెవెన్యూ అధికారులు ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి సుమారు 20 లక్షల రూపాయలు చెల్లించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా విషయాన్ని తెలుసుకున్న తాను అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా స్థానిక నాయకులను ఆశ్రయించానన్నారు. 2019లో సుమారు నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వానికి జగనన్న కాలనీల నిర్మాణం కోసం అప్పగించిన తనకు అధికారులు పాలకులు, అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే తన భూమిని అప్పగించినప్పటికీ ప్రస్తుతం వివాదంలో నెలకొన్న రహదారికి సంబంధించి తన పేరుతో ఉన్న భూమిని వేరొకరు పేరుతో సుమారు 20 లక్షల రూపాయలు చెల్లించి అధికారులు చేతులు దులుపుకోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు జిల్లా మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదన్నారు. . ఈ ఘటనలో రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులను శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు మనవి చేశారు . చీపురుపల్లి పట్టణ పరిధిలో జి అగ్రహారం సర్వే నెంబరు 102 సంబంధించి సుమారు 70 సెంట్లు భూమిపైన వివాదం విచారకరమన్నారు.



## వైకాపా ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'

**రామభద్రపురం, జూలై 16, ప్రభాతవార్త:** చంద్రబాబు ష్యూరిటీ అంటేనే మోసం గ్యారంటీ అని, చంద్రబాబు మ్యానిఫెస్టో రీకాలింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొబ్బిలి మాజీ శాసనసభ్యుడు శంబంగి వెంకట చినప్పలనాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో జరిగిన మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలకు ష్యూరిటీ ఉండదని ప్రజలను మోసం చేయడానికి గ్యారంటీ ఉంటుందని అన్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అద్యక్షతన జరిగిన సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు బెల్లాన ప్రసాద్, మాజీ పిఏసియస్ ఛైర్మన్ కిర్ల చంద్రశేఖర్,రాయలు,ద్రు పైడిరాజు, కనిమెరక అప్పారావు, శిర్ల రామారావు, మండల సన్యాసిరావు,మీసాల రామారావు,కోట అప్పలనాయుడు వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బొడ్డవర చిట్టంపాడు బీటీ రోడ్డు నిర్మాణానికి సర్వే

**శృంగవరపుకోట, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని బొడ్డవర నుండి అమ్మంపాలెం మీదుగా చిట్టంపాడు వరకు సుమారు 11కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు సర్వే కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. జిల్లా పంచాయతీ రాజ్(పీఆర్) ఎస్ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బొడ్డవర నుంచి లక్ష్మీపురం వరకు రోడ్డు మార్గం మధ్యలో లోతుగా గోతులు తవ్వి సోయల్ టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పీఆర్ అధికారులు,ఎస్.కోట పీఆర్ జేఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అశోక్ గజపతిరాజుకు అభినందన

**గజపతినగరం, జూలై 16, ప్రభాతవార్త:** గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజునకు గజపతినగరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ బుధవారం ఆయనను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అశోక్ గజపతిరాజు గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత గల రాజకీయ నాయకుడు అని ఈ సందర్భంగా అన్నారు. అశోక్ గజపతిరాజు లాంటి రాజకీయ నాయకులు చాలా అరుదుగా కనిపిస్తారన్నారు.



## బియ్యాలవలసలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

**కురుపాం, జూలై 16, ప్రభాతవార్త:** కురుపాం మండలం బియ్యాలవలస పంచాయతీలో మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. బుధవారం మాజీ సర్పంచ్ పువ్వుల పత్తి సమక్షంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు వివరించి కరపత్రాలు అందించారు. కురుపాం క్లస్టర్ ఇన్‌చార్జ్ సుకేష్ చంద్ర పండా, కో క్లస్టర్ సువ్వాన గోవిందరావు, మండల రైతు అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బలగ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పువ్వుల చిన్నారావు,వార్డు మెంబర్ కమిడి చంటి,బూత్ ఇన్‌చార్జ్‌లు కొండగొర్రి భాస్కర్ రావు, సీర త్రినాథ, పల్లి సురేష్ ,గెంబలి నాగరాజు, దాన్నలా మురళి,గుర్రాల గవరయ్య, గౌడు రవి,కిల్లరి రమణ, తాడంగి శ్రీధర్, అర్థాపు రాజు పాల్గొన్నారు.



## ప్రజాసేవకే జీవితం అంకితం: ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

**గరుగుబిల్లి, జూలై 16, ప్రభాతవార్త:** నా జీవితం ప్రజాసేవకే అంకితమని, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి, సమస్యలను తెలుసుకుంటూ, సత్వరమే కొన్ని సమస్యలకు పరిష్కారం చేస్తోన్న ఎమ్యెల్యే జగదీశ్వరి తన మార్క్‌ను చూపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను నేరుగా తెలుసుకొనేందుకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, వినే సమస్య కన్నా, కళ్ళతో చూస్తే సమస్య పూర్తి వివరాలు, పరిష్కార మార్గాలు సుగమనం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బావితర నేత నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామ పరిధిలోని వార్డులలో పార్టీ శ్రేణులతో కలసి పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు, ట్రైకార్ బోర్డ్ చైర్మన్ పువ్వల లావణ్య, నాయకులు ఎం.పురుషోత్త మనాయుడు, అంబటి రాంబాబు, తవిటినాయుడు, నారాయణస్వామి, పూర్ణ, పల్ల పాపినాయుడు, అప్పల నాయుడు, సింహాచలం, బలరాం, బొత్స జగదీష్, అరుణ్, రామారావు బేత కృష్ణ మూర్తి, రామారావు, నగేష్ యువత కార్యదర్శి గుంట్రెడ్డి సురేష్ (యూనిట్ ఇంచార్జ్) బోను సత్యనారాయణ, సింహాచలం, శ్రీరామ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## 1200 ఓటర్లు దాటిన ప్రాంతాల్లో అదనపు బూత్‌లు ఏర్పాటు చేయాలి

**చీపురుపల్లి,జూలై 16, ప్రభాతవార్త:** చీపురుపల్లి నియోజకవర్గంలో 1200 మంది ఓటర్లు దాటిన ప్రతి బూత్‌నకు అదనపు కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని చీపురుపల్లి ఆర్డీవో ఆసయ్య అధికారులకు సూచించారు. చీపురుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వల్లి రెడ్డి శ్రీను వాసనాయుడు మీసాల వరహాల నాయుడు, తెలుగుదేశం పార్టీ నుండి గవిడినాగరాజు, రౌతు నారాయణరావు, బిజెపి నాయకులు నీలకంఠం నాయుడు మాస్టారు, జనసేన నాయకులు కోట్ల కృష్ణ, తహసిల్దార్ డి.ధర్మరాజు, ఇంచార్జ్ ఆర్ఐ అంకమ్మ, సర్వేయర్ శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కురుపాంలో మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ

**కురుపాం, జూలై 16, ప్రభాతవార్త:** కురుపాం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం మధ్యవర్తిత్వం, రాజీ పథక సంఘం సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. లోక్ అదాలత్ సభ్యులు గొటారి వెంకటరావు,పారా లీగల్ వలంటీర్ అందవరపు కోటేశ్వరరావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అరుణ జ్యోతి, భుజంగరావు, కోర్టు కానిస్టేబుల్ రామ్మోహనరావు, మండల న్యాయ సేవ సంస్థ సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్ విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గున్నారు.



## ఎరువుల షాపుల్లో విజిలెన్స్ తనిఖీ

**గరుగుబిల్లి, జూలై 16, ప్రభాతవార్త:** గరుగుబిల్లి మండలంలో ఉన్న ఎరువులు, పురుగుల మందులు షాపులపై బుధవారం ఉదయం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పరిధిలో ఉన్న శ్రీరామాంజనేయ ట్రేడర్స్ ఎరువులు మరియు పురుగుల మందుల షాపును తనిఖీ చేశారు దీనిలో భాగంగా స్టాక్ రిజిస్టర్, రసీదులు, ఎరువుల నిల్వలు తనిఖీ చేశారు. విజిలెన్స్ సిఐ రమణయ్య వ్యవసాయ సహాయక సంచాలకులు చంద్రరావు, సాంకేతిక ఏవో రవీంద్ర, వ్యవసాయ అధికారి జ్యోష్న, ఏయూ హరీష్ పాల్గొన్నారు.



## త్రిపుల్ ఐటీకి అర్హత సాధించిన కౌముది విద్యార్థి



**శృంగవరపుకోట, జూలై 16, ప్రభాతవార్త:** ఎస్.కోట కౌముది స్కూల్‌కు చెందిన విద్యార్థిని పొలిమేర వర్షిణీ నూజివీడులోని త్రిపుల్ ఐటీకి అర్హత సాధించిందని స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మహంతి తెలిపారు. వర్షిణీ త్రిపుల్ ఐటీకి అర్హత సాధించి స్కూల్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చిందని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆమెను కొనియాడారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ ప్రమీల శంకుస్థాపన


**గుర్ల, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలో గుజ్జింగివలస గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఎంపీపీ పొట్నూరు ప్రమీల బుధవారం శంకుస్థాపన చేశారు. ఆమెతోపాటు ముఖ్య అతిథులుగా మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి చీర అప్పలనాయుడు బెల్లాన బంగారు నాయుడు పాల్గొని శంకుస్థాపన చేశారు. సుమారు 6 లక్షల రూపాయలు ఎంపీపీ నిధులు మంజూరు చేశామన్నారు. గ్రామ పెద్దలు అట్టాడ రామకృష్ణ, వెంపటాపు సూర్యనారాయణ, ఎంపీటీసీ అట్టాడ సంధ్య,సర్పంచ్ రెడ్డి పద్మ, రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ అప్పలరాజు, రెడ్డి భాస్కరరావు, మురళీధర్ రావు, అట్టాడ చిన్నమనాయుడు,అట్టాడ లక్ష్మినాయుడు, కొప్పుశెట్టి కాశి, ఉక్కిడి గణపతి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడ్కో ఇళ్ల కాలనీలో మౌలిక సదుపాయాలు సమకూర్చాలి

### అధికారులకు చైర్మన్ అజయ్ కుమార్ ఆదేశం

**నెల్లిమర్ల, జూలై 16, ప్రభాతవార్త:** టిడ్కో హౌసింగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు త్వరితగతిన సమకూర్చి ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్రటిడ్కో కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ వేములపాటి అజయ్ కుమార్ ఆదేశించారు. నెల్లిమర్లలోని టిడ్కో ఇళ్ల కాలనీని ఆయన ఎంఎల్ఏ లోకం నాగమధవితో కలిసి బుధవారం సందర్శించారు. త్రాగునీరు, రహదారులు, విద్యుత్తు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పనలో అధికారుల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ నెల్లిమర్ల ప్రజలకు గృహ కలను సాకారం చేయడం తన ప్రధాన బాధ్యత అని నాణ్యతా ప్రమాణాలతో, పారదర్శకతతో నిర్మాణాలు కొనసాగుతాయని అన్నారు.



## 'ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం'

**చీపురుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగుల సేవలు చిరస్మనీయంగా నిలిచిపోతాయని చీపుర ుపల్లి మండలం నిమ్మలవలస గ్రామ సర్పంచ్ అధికారుల ఉమాదేవి అన్నారు. నిమ్మలవలస గ్రామ సచివాలయం నుండి బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్తున్న ఉద్యోగులను బుధవారం నాడు ఆమె ఘనంగా సన్మానించారు. గ్రామ ఎంపీటీసీ అధికారుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ టి.కృష్ణారావు, కార్యదర్శి పి.లక్ష్మి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



यूनियन बैंक / యూనియన్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, 2వ అంతస్థు, లలిత టవర్స్, కలెక్టరేట్ జంక్షన్ దగ్గర, పవర్‌హౌస్ ఎదురుగా, ఎస్.కోట రోడ్డు, విజయనగరం-535003.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారు తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినది. తేది. 24.07.2025 లోపు వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకొనవలసినదిగా కోరడమైనది. లేనిచో తేది. 25.07.2025 మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | కొత్తవలస ఫోన్ : 9542104210 | శ్రీ ఎమ్. రాంలాల్, S/o వార్దార్, మసీదు దగ్గర, పాత పోస్టాఫీసు, కొత్తవలస గ్రామం & మండలం, విజయనగరం-535 183. | 145716630001118 | 06.01.2024 |
| 2 | దుప్పాడ ఫోన్: 6300184821 | శ్రీ బద్దుకొండ శివ ప్రసాద్, తండ్రి : బి. రమణ మూర్తి, హౌస్ నెం. 1/9/1/37, రామ లక్ష్మీ స్ట్రీట్, మయూరి జంక్షన్, విజయనగరం-535 002 | 225816540002015 | 29.10.2024 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 16.07.2025, స్థలం: విజయనగరం సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

17-7P g7exHMNWJQE.qxd:17-7P g7exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1





బుధవారం సిద్దిపేటలో జరిగిన మహాసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# దేశంలో 60%సంపద 10% మంది వద్దే

## కమ్యూనిస్టు పార్టీని అంతం చేయడం అమిత్‌షా వల్లకాదు

## కమ్యూనిజం లేకుంటే మనిషికి మనుగడ లేదు..

## సిపిఐ పార్టీ జిల్లా మహాసభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, జూలై 16, ప్రభాతవార్త:** దేశంలో పెట్టుబడిదారులకు మద్దతుగా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిద్దిపేట జిల్లా నాలుగవ మహాసభలు పట్టణంలోని కెజెఆర్ గార్డెన్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లెచెట్టు చౌరస్తా మీదుగా కెజెఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో 60శాతం సంపద కేవలం పదిశాతం మంది వద్దనే ఉందని వేలకోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించే వాళ్ల బిజెపి దృష్టిలో దేశభక్తులు, సామాన్యుల హక్కుల సాధన కోసం తుపాకులు పట్టుకుని అడవుల్లోకి వెళ్ళిన వాళ్ల దేశద్రోహుల్లా కనబడుతున్నారా అని ప్రశ్నించారు. ఇక రాష్ట్రంలో పొత్తుల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల నుండి ఇక పొత్తుల విషయంలో ఒక్కసీటుతో పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. ఇది కావాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిలుగా తమ పార్టీకి చెందిన కార్యకర్తలే గెలిచి తమ బలమేంటో పాలకులకు చూపించాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని సామాన్యుల హక్కుల సాధన కోసం తుపాకులు పట్టుకుని అడవుల్లోకి ఉన్న మావోయిస్టులను ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు. 2026 వరకు మావోస్టులను అంతం చేస్తామని చెబుతున్న అమిత్‌షా, బిజెపి ప్రభుత్వాలు మావోయిస్టులను , కమ్యూనిస్టులను అంతం చేయాలంటే వాళ్ల బాబులు దిగి వచ్చినా సాధ్యం కాదన్నారు. కమ్యూనిజం లేకుంటే మనిషి మనుగడ లేదని స్పష్టం చేశారు. దేశంలో పాలక ప్రభుత్వాలు పెట్టుబడి, పెత్తందారులకు అనుగుణంగా చట్టాలు తయారు చేస్తూ వారిని పెంచి పోశిస్తున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వాళ్లు తిండి లేకుండా అడవుల్లో చస్తుంటే దేశ సంపదను రాజకీయ నాయకుల ముసుగులో దోచుకొని జనవాసాల్లో దర్జాగా తిరుగుతున్నారన్నారు. కేంద్రంలో పాలన సాగిస్తున్న నాయకులు పాలకులా లేక రాక్షసులా అర్థం కావడం లేదని సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. మావోయిస్టులు దేశ ద్రోహులా, వారివల్ల దేశానికి ఏమైనా నష్టం జరిగిందా అని ప్రశ్నించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రశ్నించే గొంతుకలు తప్పకుండా ఉంటాయని, ప్రశ్నించే వాళ్లకు సమాదానం చెప్పాల్సిన బాధ్యత పాలకులదే అన్నారు.



మేడిపల్లిలోని ఫ్లైఓవర్ పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య బండారి లక్ష్మారెడ్డి , కొత్త కిషోర్ గౌడ్ ,పిల్లి నాగరాజు తదితరులు

# ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మేడిపల్లి, జూలై 16 ప్రభాతవార్త:** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాలవల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్‌బి ఎస్ సి ధర్మారెడ్డి , ఈ ఈ రామకృష్ణారెడ్డి , మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, పిల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బి మంత్రికి టిడిఎఫ్ ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 16,ప్రభాతవార్త:** అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఆగస్టు 8,9,10 తేదీల్లో నిర్వహించే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సిల్వర్ జూబ్లీ వేడుకలకు రావాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని టిడిఎఫ్ ప్రతినిధులు ఆహ్వానించారు. బుధవారం మంత్రిని టిడిఎఫ్ ప్రతినిధులు కలిసి ఆహ్వానపత్రం అందించడంతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న టిడిఎఫ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరంతో తనకు ఉన్నతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో అనేక సభలకు హాజరుకావాలని ఆహ్వానించడానికి ఆ ప్రతినిధులు వచ్చిన సందర్భంగా వారిచ్చిన ఆహ్వానాన్ని, ఆతిద్యం గుర్తుచేసుకున్నారు. సామాజిక బాధ్యతతో ఈ సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారని కోమటిరెడ్డి అన్నారు. ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి, పిడిఎఫ్ ఇండియా చైర్మన్ యంవి గోన రెడ్డి , ఇం డియా జనరల్ సెక్రెటరీ వినీల్ రెడ్డిలు తదితరులు ఉన్నారు.

# దోపిడిదారుల ఆస్తులు జప్తు చేసి పేదలకు పంచాలి

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతికిపాల్పడి ప్రజాధనం కొల్లగొట్టిన దోపిడీదారుల ఆస్తులు జప్తుచేసి పేద ప్రజలకు పంచాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో బుధవారం "అందుబాటులో ప్రజాప్రతి నిధులు కార్యక్రమంలో" మదన్‌మోహన్‌రావు ప్రజాసమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంకు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టునిర్మాణంలో భాగస్వామ్యం అయిన వారిఎవరు ఆస్తులు లెక్క కట్టినా అంచనాకు మించిఉన్నాయని ఎసిబి సోదాలలో వెల్లడవుతున్నాయన్నారు. ఇఎన్‌సి మురళీధర్ రావు దగ్గరే ఐదువందలకోట్ల రూపాయల పైన ఉన్నాయి అంటే కెసిఆర్ ,కేటీఆర్, హారీష్ దగ్గర ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. శ్రీధర్ ,హరిరామ్ నాయక్‌ల దగ్గర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయి. కాళేశ్వరం నిర్మాణంలో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్కరిపై విచారణ జరపాలి. కెసిఆర్ అసమర్థతతో ప్రాజెక్టులు పూర్తి కాలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల ఇరిగేషన్‌శాఖను కేసీఆర్ ,హారీష్ రావే చూసారని ఆయన గుర్తుచేశారు.

# దళితబంధుపై కెటిఆర్ మొసలి కన్నీరు

## చొప్పదండి ఎమ్మెల్యే ఎం.సత్యం

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** పదేళ్ళు అధికారంలో ఉండి ఎందుకు దానిని పూర్తిగా అమలు చేయలేదని దళితబంధు పై కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నాడని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్,కెటిఆర్ కి దళితులు గుర్తుకురాలేదన్నారు. దళిత బంధుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయా లని దళితులను రెచ్చగొడుతున్నాడని ఆరోపిం చారు. హుజురాబాద్ ఉపఎన్నిక కోసం మీ పీఠం కదులుతుందని దళితబంధు స్కీం తీసుకువచ్చారని కేవలం మూడు నాలుగు మండలాల్లో దళిత బంధు స్కీం మొదలు పెట్టారన్నారు.

ఆ కొద్ది మండలాలలో దళితబంధు కింద మీరు వాళ్లకు ఇచ్చిన చెక్‌లు కూడా చెల్లకుండా ద్రోహం చేశారని దుయ్యబట్టారు. రాజకీయ లబ్ధికోసం స్కీంలు పెట్ట డం తప్ప మీకు దళితులపైన ఏమాత్రం ప్రేమ లేదన్నారు. కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టు, ప్రపం చంలో ఎవరూ కట్టలేదని చెప్పుకున్నారు నెల రోజుల్లో ముగ్గురు ఇంజనీర్లు కళ్ల బైర్లు

# నీళ్లొచ్చాయో, లేదో రైతుల్నే అడుగుదాం

## దమ్ముంటే రా.. చిన్న సీతారాం తండాకు వెళ్దాం

## కాళేశ్వరంపై సిఎం రేవంత్‌కు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్

## పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించిన మాజీ మంత్రి



**సూర్యాపేట, జూలై 16 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మాజీ సీఎం కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అసలు వాస్తవాలపై, రైతులకు అర్థమయ్యే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు నీళ్ళొచ్చాయో లేదో రైతుల వద్దకే వెళ్లి తెలుసుకుందం అని దమ్ముంటే రా..చిన్న సీతారాం తండాకు వెళ్దాం..అక్కడి రైతు చేతికే చెప్పు ఇద్దాం,వాళ్ల భూములకు నీళ్ల అందలేదంటే నన్ను కొడతారు. నీళ్ల అందినాయంటే నిన్ను కొడతారని ఎద్దువా చేశారు. ఇంటి దొంగలను దొరకబట్టి. ఇక్కడనే పాతి పెట్టాలె, కండ్ల ముందు నీళ్ల పోతుంటే,రైతులు కన్నీళ్ల పెట్టుకుంటున్నారు, కాళేశ్వరంపై కాంగ్రెస్ వర్గం మీడియా దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. కూలిందన్న ప్రాజెక్టుపై నేనే స్వయంగా కారులో తిరిగి వచ్చిన సాక్షాలన్నీ ప్రజల కళ్ళముందుంచిన.,ఇసుక దందాకోసమే కాళేశ్వరం నీళ్ల ఇస్తలేరు,ఆ దారిలో 9 కిలోమీటర్లకు పైగా ఇసుక లారీలు ఆగి ఉన్నాయి,ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు నిర్మించిన ఘనత కేసీఆర్ ది మాత్రమే.సూర్యాపేట జిల్లాకు లక్షలాది ఎకరాల్లో కాలేశ్వరం నీళ్లందించినం.కాలేశ్వరం కూలేశ్వరం అయిందని కాంగ్రెస్ బిజెపిలో విష ప్రచారం చేశాయి, కన్నెపల్లి నుంచి 380 కిలోమీటర్ల మేర ప్రవహించి సూర్యాపేటకు నీళ్ల వస్తున్నాయి, ఇసుక దందా కోసమే కాళేశ్వరం నీళ్ల ఎత్తిపోయడం లేదు.దీంతో రేవంత్ కు స్వామి కార్యం, స్వకార్యం రెండూ నెరవేరుతున్నాయి.పోయిన యాసంగిలో పొలాలు ఎందుకు ఎండినయో సమాధానం చెప్పాలి. నీళ్ల పారె కాలువల్లో నేడు తుమ్మలు, సర్కారు చెట్లు మొలుస్తున్నాయ్, చంద్రబాబు లాంటి నీటిదొంగలతో చర్చలెందుకు, చంద్రబాబు పంపిన వాళ్ళను సలహాదారులుగా పెట్టి మరింత దిగజారినవ్, మేడిగడ్డలో ఒకటి, రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినయ్, మోటార్లు పాడైతే రిపేర్ చేయించుకోమా, కుంగిన పిల్లర్‌ను రిపేర్ చేయకుండా.. కుంటిసాకుతో రైతులను కన్నీళ్ల పెట్టిస్తున్నారు,చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా గోదావరిలో 38 లక్షల క్యూసెక్కుల వరద నీరు,కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు,15 రిజర్వాయర్లు 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్ లు అన్ని.203 కిలోమీటర్ల మీద సొరంగాలు.. 1531 కిలోమీటర్ల మేర గ్రావిటీ కెనాల్స్,98 కిలోమీటర్ల మేర ప్రెజర్ మెయిన్స్,141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ,530 మీటర్ల ఎత్తుకు లిఫ్టు, 240 టీఎంసీల నీటి వినియోగం ఉన్నది.ఇది కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం,ఇప్పుడు నీళ్ల ఇస్తే కాళేశ్వరం పైన చేసిన ఆరోపణలు తప్పని తేలుతుందని భయం,కెసిఆర్‌కు మంచి పేరు వస్తుందని మరో భయం పట్టుకుంది. ఇప్పుడు నువ్వు ఏదో కుంటి సాకులు చెబితే రైతులు నమ్మరు,ఇకనైనా చంద్రబాబుకు గులాంగిరి మాని.. తెలంగాణ రైతాంగంపై దృష్టి పెడితే మంచిది. నీళ్ల ఇస్తే రైతులు పంట సాగు చేసుకుని బాగుపడతారని రైతులతో రాజకీయం చేస్తే మంచిది కాదని అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పిన విషయాన్ని పూర్తిగా తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ పోడులో ఘర్షణ

## ఫారెస్టు వర్సెస్ పోడుదారులు

## బలవంతంగా గుడిసె తొలగింపునకు అధికారుల యత్నం

## అడ్డుకున్న పోడుదారులు



**కారేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:** సింగరేణి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో పోడుదారులు, ఫారెస్టు అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పోడులో పోడుదారులు వేసుకున్న గుడిసెలను తొలగించే క్రమం ఇరువర్గాల మధ్య తోపులాట, నెట్టుకోవటం చోటుచేసుకుంది. మహిళలను చూడకుండా ఫారెస్టు అధికారులు మహిళ పోడుదారులపై దాడికి దిగారు. అదే స్థాయిలో పోడుదారులు ప్రతిఘటించారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నాన్చుదోరణితో జఠిలం అయింది. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని 2020లో ప్లాంటేషన్ కోసం 50 హెక్టార్ల పోడును 60 మంది పోడుదారుల నుండి సేకరించారు. పోడు నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా దాటవేత ద్రోరణి అవలంభిస్తుండటంతో మూడేండ్లుగా ప్లాంటేషన్ పోడులో ఉద్రిక్తత పరిస్థితిలు నెలకొంటున్నాయి. ఈ ఏడాది సైతం పోడుదారులు పోడులో విత్తనాలు వేసి అక్కడే గుడెసెలు వేసుకోని ఉంటున్నారు. దీనిపై ఎఫ్‌డీవో సైతం ఆప్రాంతాన్ని సందర్శించి ఐదు రోజులలో దానిపై నిర్ణయం తీసుకుంటాని తెల్పారు. అయినా ఎటువంటి చర్యలు లేక పోవటంతో పోడుదారులు ప్లాంటేషన్ పోడు సాగుకు ఉపక్రమించారు. చర్చలకు పిలిచి గుడిసె పీకేయత్నం పోడుదారులను, ప్రజాసంఘాల నాయకులను ఎఫ్‌డీవో వస్తున్నారు. చర్చలకు రావాలని రేంజ్ కార్యాలయం నుండి పిలిచారు. చర్చలకు ప్రజాసంఘాల నాయక్కులెన కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్ లు పోడు వద్దకు వచ్చారు. పోడుదారులతో చర్చలు చేయకుండానే ఎఫ్‌ఆర్వో , ఎఫ్‌ఎస్వో లు చక్రవర్తి, వీరభద్రం ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్‌కు చేరుకోని అక్కడి ఉన్న గుడిసెను తీసివేయాలని డిమాండ్ చేయటంతో పాటు దానిని పీకటంతోపాటు అరక వస్తువులను ధ్వంసంకు ప్రయత్నించటంతో మహిళా పోడుదారులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య మాటామాట పెరిగింది. కరపటి అరుణ, మల్లమ్మ అనే మహిళలను ఫారెస్టు అధికారులు నెట్టివేయటంతో ఘర్షణ జరిగింది. మహిళలని చూడకుండా మగ ఫారెస్టు అధికారులు దౌర్జన్యం చేశారు. అదే స్థాయిలో పోడుదారులు ఎదురించి నిలిచారు. ప్రజాసంఘాల నాయకులు కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ లు ఘర్షణను నివారించే ప్రయత్నం చేసినా ఫారెస్టు అధికారులు మొండిగా వ్యవహరించి మహిళలపై దౌర్జంకు దిగారు. పోడులో ఘర్షణ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బీ.గోపి సంఘట స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించారు. విషయాన్ని ఫారెస్టు డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారంకు రెండు రోజుల గడువు కోరారు. అప్పటి వరకు ఇరు వర్గాలు ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఎస్సై గోపి సూచించారు. దీంతో ఇరువర్గాలు అక్కడి నుండి వెళ్ళిపోయారు. దీనిపై ఇరువర్గాలు కారేపల్లి పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు.

# రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



బుధవారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదులు ఎంతో కీలక పాత్ర పోషించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యసభ, లోక్‌సభలలో సుమారు 250 మంది న్యాయవాదులు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారన్నారు. న్యాయం కోసం ఎలా పనిచేస్తామో, ప్రజల సేవలో కూడా అలాంటి అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి రావాలని, గెలిచినా, ఓడిపోయినా, నేను నమ్మిన సిద్ధాంతాల కోసం మాత్రమే పని చేస్తున్నానన్నారు. డబ్బు కోసం ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని, తెలంగాణలోని రాజకీయ సంస్కృతిని మనం మార్చాలన్నారు. న్యాయవాదులు కదలితే దేశమే కదులుతుందన్నారు. నేను కూడా అడ్వకేట్ కమ్యూనిటీకి చెందినవాడినే కాబట్టి, ఇలాంటి వేదికపై మాట్లాడే అవకాశం నాకు లభించిందని అన్నారు. మనం వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందినప్పటికీ, కోర్టులో వాదనలు నడిపిన తర్వాత బయట మాత్రం కలిసిమెలిసి ఉంటామని, అరుణ్ జైట్లీ, కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ వంటి ప్రముఖ న్యాయవాదులు వేర్వేరు పార్టీలకు చెందినవారైనా, కోర్టులో కలిసి పని చేశారు. యువ న్యాయవాదులు ఈ ప్రొఫెషన్‌ను సిన్సియర్‌గా తీసుకొని పని చేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను మనం రోజూ చూస్తున్నాం. అసెంబ్లీ సమావేశాలు చూడాలంటే చాలా మంది భయపడుతున్నారు. కొత్త కొత్త బూతులు నేర్చుకోవాల్సి వస్తుందని ప్రజలు చెప్తున్నారని అన్నారు.

# బిసి రిజర్వేషన్లపై బిజెపి-బిఆర్ఎస్‌లది తప్పుడు ప్రచారం

## ఆగస్టు 7న గోవాలో 'ఓబిసిల జాతీయ మహాసభ': జాజుల శ్రీనివాస్‌గౌడ్



మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్,శ్యాంకురుమ, విక్రంగౌడ్ తదితరులు

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల పెంపు పై బిజెపి టిఆర్ఎస్ నేతలు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన, ఆర్డినెన్స్ తెచ్చిన కోర్టులలో నిలువదని అని గ్లోబల్ ప్రచారానికి తెగబడుతున్నారని ఇలాంటి ప్రచారాలు మానుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిజెపి టిఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహాసభ పోస్టులను కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు నిన్న బీసీ రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని,42 బీసీ రిజర్వేషన్లలోనే 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని ఆరోపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ నేటి వరకు ఆ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలప కుండా బీసీలకు అన్యాయం చేస్తూ పైగా మత ప్రతిపదికన రిజర్వేషన్లు ఉంటే మేము ఆమోదం తెలుపము అని చెప్పి తప్పించుకోవడం వారి దివాలకోరుతనానికి నిదర్శనమన్నారు. నిజంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం పై టిఆర్ఎస్ ఢిల్లీలో ధర్నా చేపట్టాలని చేశారు .అలాగే బిసి రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్‌కి పం పించిన ఆర్డినెన్స్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీలు, వికలాంగుల విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు గాను దరఖాస్తు చేసుకునే గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈపాస్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 1 న ప్రారంభమైంది.

ఫ్రెష్, రెన్యూవల్ స్కాల కోసం అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30 లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## మాజీ సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు యాదయ్య గౌడ్

**హైదరాబాద్,జులై 16,ప్రభాతవార్త :** పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వియాదయ్యగౌడ్ సిఎం, పంచాయితీరాజ్ శాఖ మంత్రికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈ నెల 18న( శుక్రవారం) ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల చాలా మంది సర్పంచ్‌లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకుని, తమ స్వంత ఖర్చులతో అప్పులు చేసి, వడ్డీకి డబ్బులు తెచ్చి ప్రభుత్వ ఆదేశాలకు చేసిన సర్పంచ్‌లు ఇప్పుడు ఆ బిల్లులు రావడం ఆలస్యం కావడంతో భయంకరమైన ఒత్తిడిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు పెరిగిపోతున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతోమందిని ఆత్మహత్యలు చేసుకునే స్థితికి నెట్టేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి పనిచేసిన వారికి ఇది లభించాల్సిన న్యాయమైన జీతం అనుచితంగా పెండింగ్‌లో వేయడం చట్ట విరుద్ధమన్నారు. పెండింగ్ బిల్లులపై వెంటనే ప్రభుత్వం స్పందించక పోతే బాధితుల జాబితా పెరుగుతూనే ఉంటుందన్నారు. పెండింగ్ బిల్లుల అంశంపై ప్రభుత్వం స్పందిచక పోతేబాధిత మాజీ సర్పంచ్‌లు ఉద్యమానికి దిగక తప్పదని ఆయన హెచ్చరించారు.

# బిసి రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం: మంత్రి సీతక్క

**హైదరాబాద్,జులై16,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లకు బిజెపి ఎప్పుడూ వ్యతిరేకమని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ చేపటిన కులగణనను విమర్శించిన బిజెపి ఇప్పుడు దేశమంతటా కులగణన చేపటేందుకు సిద్ధమైందన్నారు. కర్ణాటకలో బిజెపి చేసినట్లుగానే తాము రిజర్వేషన్లు చేస్తే దానికి బిజెపి మతం రంగు పలుముతోందన్నారు. బిజెపి నేతలకు అణువణువుకుల దురహంకారం ఉండటంతోనే ఆ పార్టీ బీసీ కులగణనను మొదటి నుంచి వ్యతిరేకిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను సాధ్యమే కాదని బిజెపి మొదట్లో వాదించిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం కులగణనను విజయవంతంగా నిర్వహించి బిసిలకు 42 శాతం రిజర్వేషను అమలు దిశగా వెళ్తుంటే ఇప్పుడు కొర్రిలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆమె ఆరోపించారు.

# బోనాలకు రండి.. ఆర్‌అండ్‌బి మంత్రికి ఆహ్వానం

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారి బోనాలకు హాజరుకావాలని ఆర్‌అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆలయ ట్రస్టుబోర్డు కోరుతూ ఆహ్వానపత్రిక అందజేసింది. మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశిస్సులతో రాష్ట్రం త్వరగా అభివృద్ధిచెందాలని ఆలయంకు తప్పక వస్తానని హామి ఇచ్చారు. బోనాల పండుగ ఉత్సవాలు పురస్కరించుకొని ఈనెల 20న ఆదివారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని ఆలయ ట్రస్టీలు శశికళ సూర్యప్రకాష్ బుధవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, శాలువా కప్పి, ఆహ్వానపత్రిక అందజేశారు.

# మరో రూ.2,500 కోట్లు రుణం తీసుకున్న సర్కార్

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో 2,500 కోట్ల రూపాయల మేర రుణాన్ని తీసుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈవేలం ద్వారా ఆ రుణాన్ని సేకరించింది. ఇందుకు గాను ప్రభుత్వ బాండ్లను రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది. ఈ విధంగా సేకరించిన రుణంలో 32 ఏళ్ల కాల పరిమితి, 7.10 శాతం వార్షిక వడ్డీతో 1000 కోట్ల రూపాయలు, 35 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో 1000 కోట్ల రూపాయలు, 38 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో 500 కోట్ల రూపాయల చొప్పున ఈ రుణాన్ని తీసుకున్నది. ఈ విధంగా తెలంగాణతో కలిపి దేశంలోని 12 రాష్ట్రాలు మొత్తంగా 26,900 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకున్నాయి. కాగా ఈ 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి క్వార్టర్‌కు గాను 14 వేల కోట్ల రూపాయలు, జూలై నుండి సెప్టెంబరు వరకూ రెండో త్రైమాసికంలో 12 వేల కోట్ల రూపాయల చొప్పున రుణం తీసుకుంటామని ఆర్థిక శాఖ ప్రతిపాదనలు పంపించింది. ఈ విధంగా ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద మొత్తం 64,539 కోట్లు రూపాయలు సమీకరిస్తామని వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.



ఒకప్పుడు మహారాణులు, యువరాణులు కోట దాటి బయటికొచ్చేవారు కాదు. తమ రాజ్యంలోని ప్రజల కోసం తామేం చేయాలన్నా, తామే ఏ నైపుణ్యాలు నేర్చుకోవాలన్నా అన్నీ రాజభవనంలోనే సాగేవి. కానీ ఈ కాలపు యువరాణులు అలా కాదు. ప్రజా సేవ కోసం ప్రపంచాన్నే చుట్టేస్తున్నారు. విభిన్న రంగాల్లో అరితేరుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకుంటున్నారు. మేవాడ్ రాకుమారి పద్మజా కుమారి సర్మార్ కూడా ఇదే కోవకు చెందుతుంది. తన తాతగారి స్ఫూర్తితో ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పిన ఆమె.. ఈ వేదికగా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మరోవైపు కుటుంబ వ్యాపార బాధ్యతనీ చూస్తోంది. కోట దాటితేనే ప్రజల కష్టాలు తెలుస్తా యంటోన్న ఈ మోడ్రన్ ప్రిన్సెస్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

# కోటదాటి ప్రజాసేవ కోసం..

మన దేశంలో ఇప్పటికీ కొన్ని చోట్ల పలు రాజవంశాల ఉనికి కొనసాగుతోంది. ఆయా రాజవంశాలకు చెందిన కొంతమంది వారసులు కుటుంబ నేపథ్యంతో తమదైన ప్రత్యేకతతో సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. రాజస్థాన్‌లోని మేవాడ్ రాజవంశంలో పుట్టిన పదజా కుమారి పర్మార్ కూడా వీరిలో ఒకరు. ప్రపంచంలోనే పురాతన రాజవంశాల్లో ఒకటైన ఈ రాజవంశానికి చెందిన 76వ సంరక్షకుడైన శ్రీజీ అరవింద్ సింగ్ మేవాడ్ కుమార్తె ఆమె. మహిళలకు చేయూత. ఈ యువరాణికి ప్రజాసేన అంటే చిన్నప్పట్నుంచే ప్రాణం. 1969లో తన తాతగారు 'మహారాణా ఆఫ్ మేవాడ్ చారిటబుల్ ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి.. ఈ వేదికగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇవి చూస్తూ పెరిగిన ఆమె.. తానూ పెద్దయ్యాక ప్రజాసేవ చేయాలని సంకల్పించుకుంది. ఈ ఆశయంతోనే 2013లో తన తాతగారి జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ ఆఫ్ మేవాడ్ పేరుతో ఓ ఎన్జీవోను స్థాపించారు. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, సాంస్కృతిక వారసత్వం.. ఈ నాలుగు విషయాలపై అవగాహన కల్పించాలన్న ముఖ్యోద్దేశంతోనే ఈ స్వచ్ఛంద సంస్థ రూపొందించినట్లు చెబుతోంది పద్మజ. 'డాక్టర్ కుష్ పర్మార్ను వివాహం చేసుకున్నాక బోస్టన్‌లో స్థిరపడ్డా. ప్రస్తుతం అక్కడ్నుంచే సేవా కార్యక్రమాలు జరుగుతాయి. అలాగని పుట్టిన దేశాన్ని మర్చిపోలేదు. వీలు చిక్కినప్పుడల్లా ఉదయ్‌పూర్‌లోని మా ప్యాలస్‌కు వచ్చి వెళ్తుంటా, మా పూర్వీకుల్ని కలుస్తుంటా. నేను సేవా రంగంలో సేవాకి రావడానికి మా తాతగారే కారణం. ఇక్కడి మహిళలన్ని సాధికారత దిశగా నడిపించేందుకు వివిధ చేతివృత్తులలో శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ క్రమంలోనే వాళ్లు రూపొందించిన ఉత్పత్తుల్ని ఇక్కడ జరిగే ఫెస్టివల్స్, ఎగ్జిబిషన్లలో ప్రదర్శించేలా ప్రోత్సహిస్తున్నా. ఇలా ఇకనకడి మహిళల చేతిలో తయారైన స్టోల్స్/స్కార్ఫ్స్ దేశవిదేశీయుల్ని ఆకట్టుకుంటున్నాయి. దీనివల్ల వీరికి ఓ ఉపాధి మార్గమూ దొరికినట్లయింది. ఒక ప్రతి ఆడపిల్లలకూ చదువు ముఖ్యమని నేను నమ్ముతా. అందుకే ఇక్కడి బాలికల్ని విద్యావంతుల్ని చేయడానికి మా పూర్వీకులు స్థాపించిన ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ స్కూల్ నిర్వహణ బాధ్యతల్నీ చూసుకుం టున్న వారికి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేసునతన్నా అంటోంది పద్మజ.



**మధుమేహంపై యుద్ధం!** తన ఎన్జీవో వేదికగా బాలికలు, మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రిన్సెస్ పద్మజ.. ఆరోగ్య స్పృహ పెంచేందుకు కృషి చేస్తోంది. ముఖ్యంగా టైప్1 మధుమేహంపై అవగాహన పెంచేందుకు ఎన్నో కార్యక్రమాలు, నిపుణులతో ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తోందీ రాకుమారి. మధుమేహాన్నే ఎందుకు ఎంచుకోవాలంటే. ఈ ఆరోగ్య సమస్యతో కలిసి జీవించడం కష్టమో నాకు తెలుసు. ఎందుకంటే నాకు ఐదేళ్ల వయసులోనే టైప్-1 మధుమేహం ఉందనా నిర్ధరణ అయింది. పెరిగే అనేక సమస్యలు ఎదుర్కొన్నా. అయితే నాలా మరే ఈ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలనే సంకల్పంతో నా ఎన్జీవో వేదికగా మధుమేహంపై అవగాహన పెంచుతోంది. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో శిశ సంరక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయడం. గిరిజన చిన్నారులకు పోషకాహారం అందించడం, ఈ వ్యాధిపై అవగాహన పెంచేందుకుగ్రామీణ గిరిజన ప్రాంతాల ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం.. వంటి వెన్నో చేస్తున్నాం. దీనితో పాటు ఆయా కంటి ఆస్పత్రుల సహకారంతో ఇక్కడి గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలూ ఉచితంగా అందిస్తాం.. మరో వైపు మానసిక ఆరోగ్యం గురించి వివరిస్తున్నాం.. అంటోన్న ఈ మనసున్న యువరాణి.. 'బ్రేక్‌త్రూ టిఐడి గ్లోబల్' గానూ కొనసాగుతోంది. కొనసాగుతోంది

**వ్యాపారంలోనూ రాణిస్తూ!...** రాకుమారే అయినా.. క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల సమస్యల్ని తెలుసుకొని.. వాటిని దూరం చేసే ప్రయత్నం చేస్తోన పద్మజ..మరోవైపు మేవాడ్ రాజవంశానికి వారసురాలిగా తమ రాచరికపు సంప్రదాయాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే బాధ్యతనూ తన భుజాలపై వేసు కుంది. ఈ క్రమంలోనే ఉదయ్‌పూర్‌లోని తమ రాజప్రాసాదానికి మరమ్మతులు చేయించడం, మోడ్రన్ హంగులద్దడం, రాజవంశానికి చెందిన పాత మ్యాప్స్‌ని డిజిటలైజ్ చేయించడం.. వంటివెన్నో నిర్వర్తిస్తోందీ బ్యూటిఫుల్ ప్రిన్సెస్. అంతేకాదు. తమ కుటుంబ వ్యాపారమైన 'హిస్టారిక్ రిసార్ట్ హోటల్స్' గ్రూప్ నిర్వహణ బాధ్యతల్నీ తన భుజాలకెత్తుఉంది పద్మజ. □

# అగ్నిమాపక దళంలో మహిళాశక్తి




**మహిళలకు సంప్రదాయ** ఉద్యోగాలైతే మేలు అన్న పరిస్థితులు ఇప్పుడు మారిపోయాయి. అంతరిక్షం నుంచి అగ్నిమాపక దళం వరకూ అన్నింటా అమ్మాయిలు తమ ప్రతిభను, శక్తి సామర్థ్యాలను చాటుతున్నారు. అందుకు ఉదాహరణే **శుభాంగి ఘులే** మహారాష్ట్రలోని పన్వేల్ మున్సిపల్ కార్పొరేషన్ (పీఎంపీ)లో ఫైర్ ఫైటర్‌గా పని చేస్తున్నారు. తాజాగా అమెరికాలోని అలబామాలో జరిగిన 21వ 'వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్'లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ప్రపంచ యవనికపై భారతదేశ ప్రతిష్టను, దేశ మహిళాశక్తిని చాటి చెప్పారు. 50కి పైగా దేశాల నుంచి వచ్చిన అగ్రస్థాయి పోలీస్, ఫైర్‌ఫైటింగ్ నిపుణులతో ఈ పోటీలు జరిగాయి. ఇందులో అత్యంత కఠినమైన 'అల్టిమేట్ ఫైర్ ఫైటింగ్ చాలెంజ్'లో మెరుగైన ప్రదర్శన చేశారు. అత్యవసర పరిస్థితులలో వేగం, శక్తి. వ్యూహాత్మక నైపుణ్యాలను ఇందులో ఎక్కగడతారు. శుభాంగి ఉద్యోగంలో చేరిన ఏడాదిలోనే ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొనడం విశేషం □



# వినికిడి లోపించకుండా..

పెద్ద శబ్దాలు లోపలి చెవిలోని సున్నిత భాగాలకు హాని చేస్తాయి. ఇది వినికిడి ఆ వంటి సమస్యలకు దారితీయొచ్చు. టినిటస్లో చెవితో మోత మోగుతున్నట్టు నిరంకుశంగా వినిపిస్తోంది. వినికిడి వెంటనే తగ్గొచ్చు లేదా క్రమంగా తగ్గుతూ రావొచ్చు. ఎంత అంత ఎక్కువ హాని చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో వినికిడిని కాపాడు కోవటానికి పెద్ద శబ్దాలకు గురికాకుండా చూసుకోవటం, అలాంటి వాతావరణం నుండి బయటపడటం, స్పీకర్ల వంటి వాటి వాల్యూమ్‌ను తగ్గించుకోవడం. ఇలాంటివి సాధ ఇయర్ ప్లగ్స్, ఇయర్మాఫ్స్ వంటి సాధనాలు మేలు చేస్తాయి. ఇవి తీవ్ర శబ్దాలు చెవిల అడ్డుకోవటం ద్వారా వినికిడిని కాపాడతాయి. సంగీత కచేరీలు, ఆటల స్టేడియాలు, ప్రదర్శన వంటి వాటికి వెళ్లినప్పుడు వినికిడి రక్షణ పరికరాలు వాడు కోవటం మంచిది. వచ్చే పరిశ్రమలు, బోరు బావి తవ్వకం వంటి వాతావరణంలో పనిచేసే వారికీ ఇవి మేలు చేస్తాయి. □





# చంద్రవంక నగ వన్నెలెక్కువ





అందాన్ని పోల్చడానికి చందమామను మించిన ఉపమానం ఉండదు. అందుకే, ఆ నెలవంక మొగలుల కాలంల నాడే మగువల నగల డిజైన్లలో భాగమైపోయింది. నిజాం రాజ్యంలో చాంద్‌బాలీల రూపంలో చెవిన చేరి చమక్కున మెరిసింది. ఇక, ఆధునిక యుగంలోకి వచ్చేశాం. వాటినెవరు ఎంచుకుంటారనే సందేహాలను పటాపంచలు చేస్తూ.. ఈతరం ఆడపిల్లలూ మెచ్చేస్తున్నారు. చంద్రవంకతో తీర్చిదిద్దిన జ్యూయెలరీ డిజైన్లను ధరించి మురిసిపోతున్నారు. వారి అభిరుచులకు తగ్గట్లే మార్పులూ వచ్చేశాయి. ఒకప్పుడు ముత్యాలతో కనిపించాయి. ఇప్పుడు నవరత్నాలతో నగిషీలు చెక్కుతున్నారు. భారతీయత ఉట్టిపడే టెంపుల్ డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అందుకే, చాంద్‌బాలీలే కాదు, నెక్లెస్‌లు, హారాలు, పెండెంట్లు.. ఇలా ఒకటేమిటీ, అన్ని రూపాల్లోకీ తెచ్చేస్తున్నారు. మీరూ వాటినోసారి చూడండి. ఎంత బాగున్నాయో!











# పొట్లంలో అన్నం తిందామా!



ఎప్పుడూ చేసుకునే వంటకాలు ఎంత బాగున్నా సరే.. మన నాలుక ఇంకేవో కొత్త రుచులు కోరుకుంటాయి. అలాంటి క్రేవింగ్ సంతృప్తి పరచాలనుకుంటే త్రిపురవాసుల ప్రసిద్ధ వంటకం 'ఆవాన్ బంగయీ' ప్రయత్నించండి.

**కావలసినవి :** కప్పు బియ్యం, ఒక చెంచా అల్లం తరుగు, కొద్దిగా కొత్తిమీర తరుగు, కిస్‌మిస్, జీడిపప్పులు చారెడు చొప్పున, రుచికి ఉప్పు, అర ఉల్లిపాయ ముక్కలు, పావు కప్పు చొప్పున క్యారెట్, బీన్స్ ముక్కలు, 3 టేబుల్ స్పూన్ల నెయ్యి, అరటాకులు అవసరం.

**తయారీ:** బియ్యాన్ని ఒక గంట నానబెట్టాలి. తర్వాత నీళ్ల వడకట్టేసి అందులో ఉప్పు, అల్లం, ఉల్లి, బీన్స్, క్యారెట్ ముక్కలు, కొత్తిమీర తరుగు, కిస్మి జీడిపప్పులు, నెయ్యి వేసి కలపాలి. ఒక్కో అరిటాకును శంఖంలా (కోన్) చుట్టి, అందులో సగం వరకూ బియ్యం మిశ్రమాన్ని వేయాలి. పైన కొంత ఖాళీభాగం ఉంచి.. పొట్లం కట్టినట్టు అంచు మడిచేసి, దారంతో విడిపోకుండా కట్టేసి, ఊడితే సరి.. రుచికరమైన 'అవాన్ బంగుయీ' సిద్ధం త్రిపుర వాళ్ల ఈ వంటకాన్ని మనమూ చేసి చూద్దామా! □

**చెలి చిట్కా**

వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి. □

# వ్యధ: అక్కకు కౌన్సెలింగ్ చేయించండి..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : మా అక్క ఆసుపత్రి అంటే హడలిపోతుంది. ఆమె ఎట్టి పరిస్థితులలోను ఆసుపత్రికి వెళ్లదు. కుటుంబ సభ్యులను కూడ వెళ్లనివ్వదు. ఆమె వయస్సు 50 ఏళ్ళు. కుటుంబసభ్యులను కూడ వెళ్ళలనివ్వదు. ఏదైనా జబ్బు చేస్తే డాక్టరు వద్దకు మేము ఎవరో ఒకరు వెళ్ళి మందులు తెచ్చిబలవంతంగా మింగిస్తాము. నాలుగేళ్ళ క్రితం ఆమె రెండవ కూతురు మానసిక సమస్యలకు గురయ్యింది. ఇంటర్ చదువుతున్న ఆ అమ్మాయి లేనిపోని అనుమానాలు వ్యక్తం చేసేది కాలేజికి వెళ్ళనంటూ మారాం చేసేది. తన గదిలో కూర్చుని స్మార్ట్ ఫోన్‌తో కాలక్షేపం చేసేది. దీనితో మా బావ ఆ అమ్మాయిని సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్ళి చికిత్స ప్రారంభించారు. అయితే మా అక్క కూతురుని మందులు వాడనివ్వలేదు. ఎలాగోలా ఆమె ఇంటర్ పాసై బి.టెక్‌లో చేరింది. ఇప్పుడు రెండవ సంవత్సరం చదవుతోంది. పూర్తిగా కాలేజి మానేసి గదికే పరిమితం అయ్యింది. కాలేజికి వెళ్లమంటే ఏడుస్తోంది. మరీ బలవంతం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానంటోంది. దీనితో మా బావ ఆమెను సైకియాట్రిస్టు వద్దకు తీసకెళ్లే ప్రయత్నం చేస్తే అక్క అడ్డుకుంటోంది. పెళ్లి కావాల్సి న ఆడపిల్లను పిచ్చిసుపత్రికి తిప్పడం ఏమిటని ప్రశ్నిస్తోంది. నేను మావారు, సన్నిహితులు చెప్పినా వినడం లేదు. ఈ పరిస్థితులు తెలుసుకున్న నా స్నేహితురాలు ముందు మీ అక్కకు చికిత్స చేయించమని సలహా ఇచ్చింది. ఆమె ఆసుపత్రి ఫోబియాతో బాధపడుతున్నదని చెప్పింది సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చింది. అప్పటికి తగ్గక పోతే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించక తప్పదని చెప్పింది. ఆసుపత్రి అంటే భయపడే ఆమెకు చికిత్స చేయించడం ఎలాగో అర్థం కావడం లేదు మీరే ఏదైనా సలహా చెప్పండి.

- ఒక సోదరి,చిత్తూరు.



జవాబు : అమ్మా మీ స్నేహితురాలు చెప్పినట్టు మీ అక్క ఆసుపత్రుల పట్ల ఫోబియా పెంచుకున్నది. దీనిని శాస్త్రీయంగా నోసోకోమె ఫోబియా అంటారు. ఇతర ఫోబియాల లాగే ఇదొక నిర్దిష్ట ఫోబియా ఈ సమస్య ఉన్న వ్యక్తులు ఆసుపత్రులను తలుచుకున్న చూసినా భయం ఆందోళన వ్యక్తం చేస్తుంటారు. వీరు వైద్యుల పట్ల కూడ వ్యతిరేకత వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఈ భయం వల్ల వారే కాకుండా ఇతరులు ఆసుపత్రికి వెళ్లకుండా అడ్డుపడుతుంటారు. ఈ ఫోబియాతో బాధపడే వారు ఆసుపత్రి పేరు ఎత్తగానే భయం, ఆందోళనకు గురవు తారు. గుండె దడ, చేతుల్లో చెమటపట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరికి ఆసుపత్రి, వైద్యులు, వైద్య పరికరాలను చూసినపుడు వికారం, వాంతులు రావచ్చు. అయితే కౌన్సెలింగ్ లేదా చికిత్సతో ఈ సమస్యను తగ్గంచవచ్చు. పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. సైకాల జిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించడం ప్రాథమికంగా చాలా మంచిది. కాగ్నెటివ్ బిహేవియర్ థెరపీ, రిలాక్సేషన్ పద్ధతులు, ఎక్స్పోజర్ థెరపీ ద్వారా క్రమంగా భయం తగ్గిస్తారు. ఒక్కోసారి సమస్య తీవ్రంగా ఉంటే మందులు వాడవలసి ఉంటుంది. కాబట్టి మీ అక్కకు సున్నితంగా నచ్చజెప్పి కౌన్సెలింగ్ ప్రారంభించండి. ఆమె కూతుర్ని తక్షణం సైకియాట్రిస్టు వద్దకు తీసుకుని వెళ్ళండి. ఇప్పటికే మీ అక్క కూతురికి చికిత్సచేయించడం చాల ఆలస్యం చేశారు. డాక్టరు సలహా తీసుకుని మీ అక్కకు కూడ మందులు వాడండి. మీ అక్క సమస్య త్వరగానే తగ్గిపోతుంది. అయితే ఆమె కూతురికి దీర్ఘకాలిక చికిత్స అవసరం. □

# థైరాయిడ్‌ను తగ్గించే బ్రెజిల్ నట్స్



బాదం, పిస్తా, జీడిపప్పుల్లా బ్రెజిల్ నాట్స్ కూడా మంచి పోషకాహారం. రోజుకు ఒకటి లేదా రెండు గింజలు నానబెట్టి తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో చూడండి..

- బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరానికి ప్రొటీన్లు, పీచు, సెలీనియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, భాస్వరం, పొటాషియం, క్యాల్షియం, జింక్, ఐరన్, బి1, బి6, ఇ విటమిన్లు అందుతాయి.
- .రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- .వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు విస్తారంగా ఉన్నాయి.
- థైరాయిడ్‌ను తగ్గించటంలో సాయపడతాయి.
- కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుతాయి.
- .మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉద్వేగాలను నియంత్రణలో తోడ్పడతాయి.
- . క్రమం తప్పకుండా తింటుంటే ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి.
- .మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. అలర్జీ సమస్య ఉన్నవారికి ఇవి సరిపడవు. అలాంటివారు వీటికి దూరంగా ఉండాలి.
- అలాగే వీటిని మోతాదు మించి తింటే పేగుల్లో సమస్య, మగత, విసుగు, వెన్ను దెబ్బతినటం, గుండెజబ్బులు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.కనుక వైద్యుని సలహాతో తినటం శ్రేయస్కరం. □

# ప్రకృతిని శాసించే సాయి

ఆధ్యాత్మికం

సత్పురుషులలో శ్రేష్టుడయిన సాయి పరమేశ్వరుని మరో అవతారం అంటారు హేమాడ్‌పంత్ శ్రీ సాయి సచ్చరిత్ర పదుకొండవ అధ్యాయంలో సాయికి ప్రకృతి శక్తులన్నీ ఆధీనమే. ఏ ప్రకృతి శక్తి అయినా సాయినాథుని ఆజ్ఞను,ఆదేశాన్ని, సంకల్పాన్ని మీరజాల గలదా? సాయి భక్తుడు శ్రీ జి.వి.రామ అయ్యర్. ఆయన కుమారుడే డాక్టర్ జి.ఆర్. విజయకుమార్. విజయకుమార్‌కు బాల్యం నుండి సాయిబాబా తెలుసు. సాయి సచ్చరిత్రా తెలుసు. ఎందుకంటే తండ్రి సాయి భక్తుడు కనుక. విజయకుమార్‌లో సాయి భక్తి అంకురింప లేదు. భక్తి బీజం నాటుకునే సమయం ఇంకా రాలేదు. ఆయన తండ్రి రామ అయ్యర్ మరణించారు. సాయిబాబా వెండి గొలుసు ఆయన మెడలో ఉండేది. ఆ గొలుసుతోనే ఆయనను దహనం చేశారు. మరునాడు విజయకుమార్ తండ్రి ఆస్తికలకొరకు స్మశానానికి వెళ్లి ఆస్తికలు ఏరుతున్నాడు. ఆయన ఆశ్చర్యపోయాడు. తండ్రి ధరించే ఆ వెండి హారం ఏ మాత్రం చెక్కు చెదరలేదు. తండ్రి హారాన్ని తెచ్చి తల్లికి చూపాడు ఇక ఆ హారాన్ని విజయకుమార్‌ని ధరింపమన్నది ఆ తల్లి. అంతటి ఉష్ణోగ్రతకు ఆ హారం కరిగి పోవలసిందే అది సాయి మహత్తు అని గ్రహించాడు. ఇక సాయిపై నమ్మకం ఏర్పడింది. సాయిని ఏ అగ్ని తాకగలదు? ఇది పూనా నగరం. అక్కడి శివాజీనగర్‌లో సాయి మందిరం ఉన్నది. ఆ మందిరంలో గల సాయినాథుని వర్ణ చిత్రపటం నిత్యంభక్తులచే పూజ లందుకునేది. ఆ మందిర నిర్మాణమే ఒక విశేషం. పూనాలో పాన్షెర్ డ్యాం ఉన్నది. 12.7.1961న ఆకస్మాత్తుగా అది



కృంగిపోయింది. నీరు వెలుపలకు ప్రవహించి పూనా నగరాన్ని ముంచెత్తింది. ఎంత నష్టం వాటిల్లింది. ఆ ముంపు నీరు శివాజీనగర్‌ను కూడా ముంచి వేసింది. సాయిమందిరం పైన 20, 25 అడుగుల ఎత్తు వరకు వరద నీరు చేరింది. ఆ మందిరం కొన్ని రోజులపాటు బురదలోని వరద నీటిలోను మునిగి ఉంది. వరద తగ్గు ముఖం పట్టిన తరువాత భక్తులందరూ సాయి మందిరం దగ్గర పేరుకుపోయిన బురదను తొలగించారు. వారందరకూ ఒక అద్భుత దృశ్యం కనువిందు చేసింది. ఆ మందిరంలో ఉన్న సాయినాథుని చిత్రపటాన్ని వరద నీరు ఏమి చేయలేకపోయింది. ఇంకా ఔదంబర వృక్షం కూడా కళకళలాడుతూ ఉన్నది. వరదాయి సాయిని వరద నీరేం చేస్తుంది. ఎన్ని రోజులునిల్వ ఉన్నా! సాయి పటం జీవకళ లొలుకుతూ అందరినీ ఆకర్షించింది. ఇది సాయి మహిమే కదా! సాయి మనలను ప్రకృతి విపత్తుల నుండి కాపాడు గాక! □

- యం.పి.సాయినాథ్

# తెర

## డూప్ లేకుండా
# మేజర్ సాహసం



ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గర ఇంకా ఎలాంటి అధికారిక అనౌన్సమెంట్ కూడా లేకుండా ఊహించని లెవెల్ అది కూడా గ్లోబల్ లెవెల్ హైప్ ఉన్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది సూపర్ స్టార్ మహేష్ బాబు, ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్ సినిమానే అని చెప్పవచ్చు. అయితే మహేష్ బాబు నుంచి ఒక స్పెషల్ క్వాలిటీ తన కెరీర్ ఆరంభం నుంచే ఉంది. ఇప్పుడు అదే మళ్ళీ ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బయట పెట్టనున్నట్టుగా తెలుస్తుంది. మహేష్ బాబు తన కెరీర్ స్టార్టింగ్ లోనే టక్కరి దొంగ, ఒక్కడు, 1 నేనొక్కడినే ఇంకా పలు సినిమాల్లో చాలా రిస్క్ తో కూడుకున్న స్టంట్స్ చేసేసారు. ఇప్పుడు అంటే ఆ తరహా సినిమాలు తనకి పడట్లేదు కానీ రిస్క్ పరంగా మహేష్ కథ డిమాండ్ చేస్తే ఎంత దూరమైనా వెళ్లడం మహేష్ నైజం. ఇప్పుడు ఇదే డేరింగ్ అండ్ డాషింగ్ దూకుడుతో జక్కన్న కోసం ప్రాణం పెట్టి మరీ వర్క్ చేస్తున్నారట. ఈ సినిమాలో మేజర్‌గా అసలు డూప్‌కి నో చెప్పేస్తున్నారట. ఎలాంటి రిస్క్ అయినా కూడా మహేష్ బాబే చేయాలని ఫిక్స్ అయ్యినట్టుగా తెలుస్తుంది. ఈ సినిమా కోసం మహేష్ బాబు తన బెస్ట్ ఇవ్వాలనే చూస్తున్నారట. సో ఈ బిగ్ ప్రాజెక్ట్‌లో మాత్రం మహేష్ బాబు నుంచి ఊహించని స్టంట్స్ మనం ఆశించవచ్చు.

# మనీషాకు అరుదైన గౌరవం



బాలీవుడ్ సీనియర్ నటి మనీషా కొయిరాలాకు అరుదైన గౌరవం దక్కింది. లండన్ లోని యూనివర్సిటీ ఆఫ్ బ్రాడ్‌ఫోర్డ్ ఆమెకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ విషయాన్ని మనీషా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే డాక్టరేట్ ప్రధానం చేసిన వీడియోను కూడా పంచుకున్నారు. తనకు విద్య చదువుకోవడం ద్వారా కాకుండా నిజ జీవిత అనుభవాల ద్వారా వచ్చిందని తెలిపారు. ఈ మేరకు మనీషా తన పోస్టులో ఇలా రాసుకొచ్చింది.. నేను సాంప్రదాయ విద్యా మార్గం ద్వారా వచ్చిన వ్యక్తిగా ఇక్కడ నిలబడలేదు. జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, వైఫల్యాల నుంచి నేర్చుకున్న వ్యక్తిగా నిలబడ్డాను. ఈ గౌరవం నేను మాటల్లో చెప్పలేనంత విలువైనది. మీరు ఎక్కడి నుంచి జీవితం ప్రారంభించినా.. చివరికి మీ ప్రయాణం ముఖ్యమని ఇది రుజువు చేస్తుంది. నా కథకు విలువనిచ్చి, గుర్తించిన యూనివర్సిటీ ఆఫ్ బ్రాడ్‌ఫోర్డ్‌కు కృతజ్ఞతలు అని పోస్ట్ పెట్టారు.

# ఇండియన్ 3 రావడం పక్కా

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా నటించిన ఎన్నో ఐకానిక్ హిట్ చిత్రాల్లో ఇండియన్ కూడా ఒకటి. మావెరిక్ దర్శకుడు శంకర్‌తో చేసిన ఈ సినిమాకి ఎంతో మంచి పేరుంది. అయితే దీనికి సీక్వెల్ అనౌన్స్ చేసినప్పుడు కలిగిన హైప్ అది రిలీజ్ అయ్యాక మాత్రం వాటిని అందుకోలేదు. అయితే దీనికి ముందే మేకర్స్ పార్ట్ 3ని కూడా లాక్ చేసేసుకున్నారు. కానీ పార్ట్ 2 విఫలం అయ్యేసరికి ఈ పాటికే వచ్చేయాల్సిన ఇండియన్ 3 మాత్రం ఇంకా రాలేదు. మధ్యలో చాలా తతంగమే నడిచింది. సినిమా ఆగిపోయింది అని అలానే డైరెక్ట్ ఓటిటిలోకి వస్తుంది అంటూ పలు కామెంట్స్ వినిపించాయి. కానీ దర్శకుడు శంకర్ మాత్రం ఇండియన్ 3 ఉందని కన్ఫర్మ్ చేశారు.



అయితే లేటెస్ట్ ట్విస్ట్ గా తమిళ సినీ వర్గాలు నుంచి ఇండియన్ 3 డెఫినెట్ గా వస్తుందనే అంటున్నారు. అలాగే ఒక సాంగ్ ఇంకా కొన్ని పోర్షన్స్ షూట్ మిగిలి ఉందని వాటిని తెరకెక్కిస్తారని కొత్త రూమర్లు మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది వేచి చూడాలి.



# ఐదు భాషల్లో ఆశ

మలయాళ సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు ఊర్వశి , జోజు జార్జ్ కలిసి క్రేజీ మల్టీ లింగ్వల్ మూవీలో నటిస్తున్నారు. తాజాగా పూజా కార్యక్రమాలతో మొదలైన ఆ సినిమా ఆశ అనే పేరు పెట్టారు. అజిత్ వినాయక ఫిల్మ్స్ సమర్పణలో, వినాయక అజిత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా సఫర్ సనల్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. జోజు జార్జ్, రమేష్ గిరిజ, సఫర్ సనల్ సంయుక్తంగా దీనికి స్క్రీన్ ప్లే, డైలాగ్స్ రాశారు. త్రిక్కక్కర వామన మూర్తి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంతో ఆశ చిత్రం ప్రారంభమైంది. జోజు జార్జ్, సినిమాటోగ్రాఫర్ మధు నీలకందన్, దర్శకుడు సఫర్ సనల్ జ్యోతి ప్రజ్వలన చేశారు. జోజు జార్జ్ క్లాప్ కొట్టగా, మధు నీలకందన్ కెమరా స్విచ్ ఆన్ చేశారు. ఈ వేడుకలో ఆశ టైటిల్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఇది ఆడియన్స్‌లో ఆసక్తిని రేకెత్తించేలా ఉంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సైతం అదే రోజు మొదలైంది. విజయ రాఘవన్, ఐశ్వర్య లక్ష్మి ౖ, పాణి ఫేమ్ రమేష్ గిరిజ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆశ ఐదు భారతీయ భాషల్లో పాన్ ఇండియన్ మూవీగా విడుదల కానుంది. ఈ సినిమాకు మిధున్ ముకుందన్ సంగీతం అందిస్తున్నారు.



## నదివే నువ్వు నదివే..
# నీ మార్పే రానుంది వినవే

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షి త్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. బుధవారన 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నుంచి నదివే...రికల్ సాంగ్ ను హిందీతో పాటు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం..ఐదు భాషల్లో రిలీజ్ చేశారు. నదివే... పాటను బ్యూటిఫుల్ మెలోడీగా కంపోజ్ చేసి పాడారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్. రాకేందు మౌళి లిరిక్స్ అందించారు. నదివే నువ్వు నదివే, నీ మార్పే రానుంది వినవే. నదివే నువ్వు నదివే..నీకే నువ్వియాలి విలువే..సిలువ బరువేమోయక, సులువు భవితే లేదుగా, వెన్నెల వలదను కలువే నువ్వుగా..నదివే నువ్వు నదివే.. అంటూ ప్రేయసి ప్రత్యేకతను పొగుడుతూ పొయెటిక్ గా సాగుతుందీ పాట. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు. నటీనటులు రశ్మిక మందన్న, దీక్షి త్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్‌లో సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్ శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్‌ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక, మార్కెటింగ్ ఫస్ట్ షో సమర్పణ అల్లు అరవింద్ బ్యానర్స్ గీతా ఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి





## సినిమా చేయాలంటే ..
# అన్నీ వదిలేయక్కరలేదు

ఒక సినిమా చేయాలంటే అన్ని వదిలేసుకుని రావాలి అనే ఒక ఆలోచనకు భిన్నంగా డైరెక్టర్ కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమాని తీశారు. ఇందులో అన్ని మనకి తెలిసిన పాత్రలే మన చుట్టూ ఉన్న పాత్రలే అనిపించాయి అని హీరో రానా దగ్గుబాటి అన్నారు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో మూవీ ప్రజెంటర్ రానా దగ్గుబాటి మాట్లాడారు. డైరెక్టర్ ప్రవీణ కార్డియాలజిస్ట్. తను ప్రాక్టీస్ చేస్తూనే ఈ సినిమా తీశారు. అలాగే మనోజ్ కూడా జాబ్ చేస్తున్నాడు. ఇతర వృత్తుల్లో, వ్యాపకాల్లో ఉంటూ కూడా సినిమా తీయవచ్చని వారు నిరూపించారు. ఇలాంటి మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మనోజ్ మస్త్ హీరో లాగా ఉన్నాడు.

తనని స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా నచ్చాడు.

మంచి యాక్టర్ అని పేర్కొన్నారు. రానా గారు వల్లే కేరాఫ్ కంచరపాలెం సినిమా జనాల్లోకి వెళ్ళింది. రానాగారి లాంటి బిగ్ ప్రొడక్షన్ హౌస్ నాలాంటి ఫిలిం మేకర్స్ చేస్తున్న సినిమాల్ని సపోర్ట్ చేయాలంటే ఆడియన్స్ వచ్చి తప్పకుండా థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలి.

హీరో మనోజ్ చంద్ర మాట్లాడుతూ.. కష్టపడి నిజాయితీగా ఒక సినిమా తీస్తే ఆడియన్స్ ఎప్పుడూ కూడా ఆదరిస్తారని మరోసారి నిరూపించారు అని పేర్కొన్నారు. యాక్టర్ రవీంద్ర విజయ్, యాక్టర్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# వేశ్య పాత్రకు గ్రీన్‌సిగ్నల్

శ్రీకాంత్ ఓదెల నాని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ డ్రామా పారడైస్‌లో కాయదు నటిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో నానికి జోడీగా వేశ్య పాత్రలో కనిపించబోతుందని టాక్. సాధారణంగా హీరోయిన్లు వేశ్య పాత్రలు చేయడానికి వెనకడుగు వేస్తారు. కానీ, పాత్ర బలంగా ఉండడంతో కాయదు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ నిజంగానే సినిమాలో ఈ పాత్ర ప్రభావం బలంగా ఉంటే కాయదు కెరీర్ కి కీలకంగా మారుతుందని నెటిజన్లు అనుకుంటున్నారు.ఇది మాత్రమే కాదు నాని కాయదు మధ్య బోల్డ్ సీన్స్ కాస్త ఎక్కువగానే ఉన్నట్లు టాక్. ఇదిలా ఉంటే ఇటీవలే నాని పారడైజ్ సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో నానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దసరా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబోలో రాబోతున్న ఈమూవీపై ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా ఉన్నాయి. అంతేకాదు ఇప్పటికే విడుదలైన గ్లిమ్స్ వీడియోలో మాస్ అండ్ రగ్గడ్ అవతార్ లో నాని లుక్ విపరీతమైన హైప్ క్రియేట్ చేసింది.



# అందుకే నేను ఒప్పుకోలేదు



సన్సేషనల్ క్రైమ్ థ్రిల్లర్ ఆ గ్యాంగ్ రేపు3 త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. కాగా ఈ చిత్రం కంటెంట్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అతిథిగా విచ్చేసిన నటుడు, కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ మాట్లాడుతూ గ్యాంగ్ రేపు.. షార్ట్ ఫిల్మ్‌గా వైరల్ అయ్యింది. దీని రెండో భాగంలో నేను చేశాను. అది కూడా బాగా హిట్ అయ్యింది. ఆ గ్యాంగ్ రేపు 3కి అడిగారు. కానీ నేను ఒప్పుకోలేదు. నేను కొరియోగ్రాఫర్‌గానే ఉండాలనుకుంటున్నాను. ఇంత బోల్డ్‌గా ఉన్న పాత్రను చేయాలనుకులోదు. అందుకే ఈ సినిమా చేయలేదు. చాలా కారణాలతో ఈ సినిమా చేయలేదు. ఈటీమ్‌తో నాకు చాలా మంచి స్నేహం ఉంది. ఫీచర్ ఫిలిం చేసి, కథ నచ్చి ఓటీటీ కోసం మంచి పాషన్‌తో ఈ సినిమా చేశాడు. ఈ ట్రైలర్, బోల్డ్‌గా ఉంది. నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా ఈ సినిమాలో దర్శకుడు చర్చిస్తున్నాడు. తప్పకుండా ఈ సినిమా ఓటీటీలో అందరి ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ నిర్మాత నన్ను నమ్మి బాగా ఖర్చు పెట్టారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తోచేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. నిర్మాత మాట్లాడుతూ దర్శకుడిని నమ్మి ఈ సినిమా చేశాను. కొత్త టీమ్‌తో చేశాం. ఈ సినిమా ప్రాసెస్‌లో నాకు ఈ చిత్రంపై ఇష్టం పెరిగింది అన్నారు. ఈ సమావేశంలో ఈ చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా పాల్గొన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షి యస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు .

# అన్నీ అడ్డంకులే

యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న అనుష్క శెట్టి ఘాటి సినిమా సెప్టెంబర్‌లో విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇందులో గిరిజన మహిళగా అనుష్క పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్లో తెరకెక్కిన ఘాటి థియేటర్లలోకి వచ్చేందుకు పురిటి కష్టాలు పడుతోంది. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయినా అనేక కారణాలతో రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఏప్రిల్‌లో రిలీజ్ అనుకుంటే వాయిదా పడింది. ఇక జులై 11న రిలీజ్ చేస్తామని నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించినా మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరాశకు గురయ్యారు. చాలామంది యూవీ క్రియేషన్స్ మీద ట్రోల్స్ గట్టిగా వేశారు. మీకు సినిమాలు తీయడం తప్ప.. టైమ్‌కి రిలీజ్ చేయడం చేతకాదని, సినిమాలు మానేసి వేరే ఏదైనా పని చేసుకోవచ్చు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తానికి ఈ ట్రోల్స్ భరించలేక సినిమా రిలీజ్ వాయిదా వేస్తున్నట్లు అఫిషియల్‌గా ప్రకటించారు.

# వారంలో వార్ షురూ

బ్లాక్‌బస్టర్ ఐఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రానున్న వార్ 2 గురించి ప్రస్తుతం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ యాక్షన్ ఓరియెంటెడ్ స్పై డ్రామాని యష్ రాజ్ ఫిల్మ్స్ గ్రాండ్‌గా నిర్మించింది. ఈ వార్ 2 చిత్రం మరో ముప్పై రోజుల్లో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించిన సంగతి తెలిసిందే. ఈ హైఆక్టేన్ స్పై థ్రిల్లర్ ఆగస్టు 14న తెరపైకి గ్రాండ్‌గా రానుంది. వార్ 2 ముప్పై రోజుల్లో రానుందని తెలిసేలా మేకర్లు తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రధాన పాత్రల్ని చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ఈ త్రయానికి చిత్రంలో ఉన్న ఇంపార్టెన్స్ చూపించేలా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఈ కొత్త పోస్టర్ అభిమానులలో ఉత్సాహాన్ని పెంచేసింది. హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానున్న వార్ 2 ఈ సంవత్సరంలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా రికార్డులు క్రియేట్ చేయబోతోంది.



# పాట చిత్రీకరణలో చిరు, నయన్

మెగాస్టార్ చిరంజీవి, స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ మూడో షెడ్యూల్‌ను ప్రారంభించుకుంది. జూలై 16 నుండి కేరళలోని అలెప్పి పరిసర ప్రాంతంలో ఇది మొదలైంది. ఈ షెడ్యూల్ ఓ ప్రధానంగా చిరంజీవి, నయనతార పై ఓ పాటను చిత్రీకరిస్తారు. సంక్రాంతికి వస్తున్నాం మూవీకి కొరియోగ్రఫీ అందించిన భాను మాస్టర్ ఈ పాటకు వినూత్నరీతిలో నృత్యరీతులు సమకూర్చబోతున్నారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ స్వరాలు సమకూర్చారు. మెగాభిమానులు కన్నులకింపుగా ఈపాట రూపుదిద్దుకోబోతోంది. వచ్చే సంక్రాంతిని టార్గెట్ చేస్తూ అనిల్ రావిపూడి దర్శకత్వంలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల దీన్ని నిర్మిస్తున్నారు. కేరళలో జరుగుతున్న మూడో షెడ్యూల్ జూలై 23 వరకూ కొనసాగుతుంది

## అవకాశాలు రాక
# ఇలా..



నటనపై ఆసక్తితో కథల్ ఏ జాక్‌ఫ్రూట్ మిస్టరీ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయి లో ఆకట్టుకోలేకపోయింది. అందం, గ్లామర్ పుష్కలంగా ఉన్నప్పటికీ అవకాశాలు రాకపోవడంతో.. సోషల్ మీడియాలో తన గ్లామరస్ ఫొటో షూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. వెరైటీ వైరైటీ దుస్తుల్లో బాడీ పార్ట్స్ కనిపించేలా ఫోటోలకు ఫోజిలిస్తూ సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసిన ప్రతీ ఫోటో నిమిషాల్లో వైరల్ అవుతూ ఉంటుంది. ఈ బ్యూటీ అందాలను కొందరు పొగుడుతుండగా .. మరికొందరు ఏంటిది? అంటూ తిట్టిపో స్తున్నారు. గ్లామరస్ ఫోటోషూట్‌లతో పాటు, ఆమె తన వ్యక్తిగత జీవితం, ప్రయాణ అనుభవాలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటుంది మేఘా. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ ఫుల్ యాక్టీవ్ గా కనిపించే ఈ బోల్డ్ బ్యూటీ మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. తాజాగా పర్పుల్ బాడీ కాన్ గౌన్‌లో ఇన్నర్ వేర్స్ లేకుండా ఈ బ్యూటీ థై షో నెట్టింట వైరల్ అవుతోంది.

# దీపికకు టాప్ ప్రైజ్

## పాలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డు



**న్యూఢిల్లీ:** ప్రో లీగ్ 2024-25 లో నెదర్లాండ్స్‌పై తన సంచలనాత్మక సోలో గోల్‌కు గాను భారత మహిళా హాకీ మిడ్‌ఫీల్డర్ దీపిక ప్రతిష్టాత్మక ఎఫ్‌ఐహెచ్ పాలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డును గెలుచుకుంది. 21 ఏళ్ల ఆమె అద్భుతమైన పరుగుతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల అదరాన్ని సంపాదించింది. మహిళల విభాగానికి జరిగిన ఓటింగ్‌లో వరల్డ్‌లో అగ్రస్థానాన్ని సంపాదించింది. ఫిబ్రవరి 2025లో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో జరిగిన ప్రో లీగ్ మ్యాచ్‌లో దీపిక అద్భుతమైన గోల్ చేసి భారత్ విజయానికి కీలకమైంది. భారతదేశం 0-2తో వెనుకబడి ఉండగా, దీపిక హాఫ్‌వే లైన్ దగ్గర బంతిని అందుకుంది, త్వరిత స్టిక్‌వర్క్‌తో డచ్ డిఫెన్స్‌ను ఛేదించి, ఒత్తిడిలో బేస్‌లైన్ వెంట పరిగెత్తింది. తెలివిగా బంతిని డిఫెండర్ స్టిక్ పైకి ఎత్తి, ప్రశాంతంగా గోల్ కీపర్ దాటి వెళ్ళింది. ఈ గోల్ భారత్‌ను తిరిగి మ్యాచ్‌లోకి తీసుకువచ్చింది, మ్యాచ్ 2-2తో ముగిసింది, తర్వాత షూటౌట్‌లో భారత్ విజయం సాధించింది. ఆమె అద్భుతమైన క్షణం అనేక ప్రపంచ నామినీలలో షార్ట్‌లిస్ట్ చేయబడింది మరియు అభిమానుల ఓట్లను గెలుచుకుంది, మహిళల విభాగంలో ఆమెను ప్రత్యేకంగా నిలిపింది. కాగా ఎఫ్‌ఐహెచ్ ప్రో లీగ్ సీజన్‌లో అత్యంత అత్యుత్తమ మరియు వినోదాత్మక నైపుణ్య క్షణాన్ని అందించిన పురుష మరియు మహిళా క్రీడాకారులకు పాలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డును ఏటా ప్రదానం చేస్తారు. దీపిక విజయం ఆమె వ్యక్తిగత ప్రతిభను మాత్రమే కాకుండా ప్రపంచ వేదికపై భారత మహిళల హాకీ పెరుగుతున్న స్థాయిని కూడా హైలైట్ చేస్తుంది.

# జపాన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌లోకి చిరాగ్, లక్ష్య

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025లో సాత్విక్ చిరాగ్, లక్ష య్‌సేన్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించగా, మహిళల విభాగంలో డబుల్ ఒలింపిక్ విజేత పివి సింధు టోర్నీ నుండి నిష్క్రమించింది. బుధవారం జరిగిన 2025 జపాన్ ఓపెన్ సూపర్ 750లో లక్ష య్ సేన్ మరియు సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి చిరాగ్ శెట్టి విజయం సాధించగా, పివి సింధు మరో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అగ్రశ్రేణి భారత షట్లర్లు మిశ్రమ ఫలితాలను ఎదుర్కొన్నారు. చైనాకు చెందిన జెంగ్ జింగ్ వాన్ పై సేన్ 21-11, 21-18 వరుస గేమ్‌ల విజయం సాధించడంతో భారతదేశం ఈ రోజును ఘనంగా ప్రారంభించింది. ఆ తర్వాత పురుషుల డబుల్స్ లో సాత్విక్ మరియు చిరాగ్ లు 21-18, 21-10 తేడాతో విజయం సాధించారు. అయితే, సింధు విజయ ఊపును కొనసాగించలేకపోయింది, ఈ సంవత్సరంలో ఆమె ఐదవ మొదటి రౌండ్ నిష్క్రమణను ఎదుర్కొంది, దక్షి ణ కొరియాకు చెందిన సిమ్ యు జిన్ చేతిలో 1521, 1421 వరుస గేమ్‌లలో ఓడిపోయింది. ఇద్దరు క్రీడాకారిణుల మధ్య ఇది నాల్గవ పోటీ కాగా, మొదటిసారిగా, దక్షి ణ కొరియా షట్లర్ పివి సింధుపై విజయం సాధించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో, భారత ఏస్ లక్ష య్ సేన్ తన ఐదు మ్యాచ్‌ల పరాజయాల వరుసను తొలి రౌండ్‌లో తక్కువ ర్యాంక్‌లో ఉన్న చైనా షట్లర్‌పై అద్భుతమైన వి జ యం తో ముగించాడు, 2025లో మూడోసారి ప్రీక్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాడు.



## టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్‌లో

# బుమ్రా, జడేజా

## వెనక్కి జైశ్వాల్, శుభమన్ గిల్



**న్యూఢిల్లీ:** ఐసీసీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ టెస్టుల్లో నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ ర్యాంకింగ్‌ను బుధవారం ప్రకటించింది. సహచరుడు బ్రూక్ ను వెనక్కి నెట్టి 888 రేటింగ్ పాయింట్లతో జో రూట్ అగ్ర స్థానానికి దూసుకెళ్లాడు. గత వారంలో నెంబర్ వన్ ర్యాంక్ లో ఉన్న బ్రూక్ (867) మూడో స్థానానికి పడిపోయాడు. టీమిండియాపై ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 158 పరుగులు చేసిన బ్రూక్ టాప్ కు దూసుకొచ్చాడు. అయితే ఇటీవలే ముగిసిన లార్డ్స్ టెస్టులో 144 పరుగులు చేసిన రూట్ మళ్ళీ తన అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ టెస్ట్ రెండు ఇన్నింగ్స్ ల్లో బ్రూక్ విఫలం కావడం అతని ర్యాంక్ దిగజారింది. విలియంసన్ రెండో స్థానంలో స్మిత్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. ఇక ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు వెనకపడ్డారు. ఎడ్జ్ బాస్టన్ టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 430 పరుగులు చేయడంతో ఒక్కసారిగా 15 స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరిన కెప్టెన్ శుభమన్ గిల్ మూడో టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి కేవలం 22 పరుగులే చేయడంతో తొమ్మిదో స్థానానికి పడిపోయాడు. ఓపెనర్ జైశ్వాల్ కూడా మూడో టెస్టులో విఫలం కావడంతో నాలుగు నుంచి ఐదో స్థానానికి పడిపోయాడు. లార్డ్స్ టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్న జడేజా 34వ ర్యాంక్ కు చేరుకోవడం విశేషం. బౌలింగ్ లో బుమ్రా టాప్ ర్యాంకు నిలబెట్టుకున్నాడు. ఇంగ్లాండ్ తో లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో బుమ్రా రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 7 వికెట్లు పడగొట్టాడు. దీంతో 901 పాయింట్లతో ఎవరికీ అందనంత ఎత్తులో టాప్ లో ఉన్నాడు. రెండో స్థానంలో సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ రబడా 851 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బుమ్రాను మినహాయిస్తే భారత్, ఇంగ్లాండ్ జట్లలో ఎవరూ కూడా టాప్10 లో స్థానం సంపాదించుకోలేకపోయారు. ఆల్ రౌండర్స్ విభాగంలో జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు.



# లార్డ్స్ ఫలితం: పాయింట్ల పట్టికలో భారత్ డౌన్

## 4వ స్థానానికి దిగజారిన ర్యాంక్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ గడ్డ పై భారత ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతోంది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో అడుగుపెట్టిన భారత్ తొలి టెస్టు మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఆ తరువాత పుంజుకుని రెండో టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించింది. కాగా, లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు మ్యాచ్‌లో ఆఖరి వరకు పోరాడి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 22 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఫలితంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ పాయింట్ల పట్టికలో లార్డ్స్ ఓటమి భారత్ పై గట్టి ప్రభావాన్నే చూపించింది. భారత్ రెండు స్థానాలు దిగజారి నాలుగో స్థానానికి పడిపోయింది. అటు భారత్ పై గెలిచిన ఇంగ్లాండ్ రెండో స్థానానికి ఎగబాకింది. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఆస్ట్రేలియా 100 శాతం విజయశాతం కలిగి 36 పాయింట్లతో డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక ఇంగ్లాండ్ జట్టు ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచింది. ఓ మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో ఇంగ్లండ్ 66.670 విజయశాతం 24 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఇక మూడో స్థానంలో శ్రీలంక నిలిచింది. లంక జట్టు రెండు మ్యాచ్‌లు ఆడగా ఓ మ్యాచ్‌లో గెలవగా, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఆ జట్టు ఖాతాలో 16 పాయింట్లు ఉండగా విజయశాతం 66.670గా ఉంది. ఇక టీమ్‌ఇండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ఈ కొత్త సైకిల్‌లో టీమ్‌ఇండియా ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడగా, అందులో ఓ మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పర్యవసానంగా ప్రస్తుతం భారత జట్టు ఖాతాలో 12 పాయింట్లు ఉండగా, విజయశాతం 33.330గా ఉంది. అలాగే ఐదో స్థానంలో బంగ్లాదేశ్ ఉండగా, అ జట్టు రెండు మ్యాచ్‌లు అడగా, వాటిల్లో ఒకటి పరాజయం, మరొకటి డ్రాతో ముగించింది. ఇందువల్ల బంగ్లాదేశ్ 4 పాయింట్లను సంపాదించి 16.670 విజయశాతంతో కొనసాగుతోంది. అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో వెస్టిండీస్ చిట్టచివరిన ఆరో స్థానంలో ఉంది. వెస్టిండీస్ ఇప్పటి వరకూ మూడు మ్యాచ్‌లు అడగా, మూడింటిలోనూ ఓటమి చెంది ఒక్క పాయింట్‌ను కూడా తన ఖాతాలో వేసుకోలేదు. కాగా టీమ్‌ఇండియా ఇంగ్లాండ్‌తో మిగిలిన ఉన్న రెండు టెస్టుల్లో విజయం సాధిస్తే అప్పుడు తన స్థానాన్ని మెరుగుపరచుకునే అవకాశం ఉంటుంది.

# ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వెల్‌బ్రాక్ ఈత టైటిల్ కైవసం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో జర్మనీకి చెందిన ఫ్లోరియన్ వెల్‌బ్రాక్ ఈత టైటిల్‌ను తిరిగి కైవసం చేసుకుంది. బుధవారం సింగపూర్‌లో జరిగిన 2025 ప్రపంచ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఫ్లోరియన్ వెల్‌బ్రాక్ పురుషుల 10 కి.మీ ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ప్రపంచ టైటిల్‌ను తిరిగి గెలుచుకున్నాడు. ఈ విజయంతో, వెల్‌బ్రాక్ మూడు 10 కి.మీ ఓపెన్ వాటర్ వరల్డ్ టైటిళ్లను గెలుచుకున్న మొదటి ఈతగాడు అయ్యాడు. 2019 మరియు 2023లో తన టైటిళ్లను సాధించడంతో పాటు, ప్రస్తుత సింగపూర్ స్వర్ణాన్ని జోడించాడు. ఇది ఓపెన్ వాటర్ స్విమ్మింగ్‌లో ఫ్లోరియన్ వెల్‌బ్రాక్ యొక్క ఆరవ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్. జర్మన్ ఆటగాడు ప్రారంభం నుండి దాదాపు మొత్తం రేసులో ముందంజలో ఉన్నాడు. మరియు మాజీ ప్రపంచ ఛాంపియన్ గ్రెగోరియో పాల్ట్రినియరీ చేసిన చివరి దాడిని జర్మనీయన్ అధిగమించాడు. చివరి ల్యాప్‌లో, వెల్‌బ్రాక్ 1:59:55:50 సమయంలో టైటిల్‌ను కాపాడుకున్నాడు. అతడు టోక్యో 2020 ఒలింపిక్స్‌లోను అలాగే, మునుపటి రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో ఈ ఈవెంట్‌ను గెలుచుకున్నాడు. ఇటలీకి చెందిన పాల్ట్రినియరీ 3.70 సెకన్లు వెనుకబడి రజతంతో సరిపెట్టుకున్నాడు, ఆస్ట్రేలియాకు చెందిన కైల్ లీ 2:00:10.3 సెకన్లలో గమ్యస్థానం చేరుకుని మూడో స్థానంలో నిలిచాడు. కాగా తీరంలోని ద్వీప ప్రాంతమైన సెంటోసాలో నీటి నాణ్యత సరిగా లేకపోవడంతో రెండు సార్లు వాయిదా పడిన తర్వాత బుధవారం ప్రపంచ అక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఓపెన్ వాటర్ పోటీ జరిగింది.

# వాణిజ్యం

# యుపిఐ వ్యవస్థలోకి కొత్తగా 13 బ్యాంకులు


## విదేశీ జమలకోసం ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ వ్యవస్థ

**న్యూఢిల్లీ, జూలై 16:** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్‌కు అనుబంధంగా నడుస్తున్న ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ కొత్తగా 13 బ్యాంకులను చేర్చింది. విదేశాల నుంచి కూడా సులభశైలి జమలు చేసుకునేందుకు వీలుగా ఈ బ్యాంకులను కూడా యుపిఐ వ్యవస్థలోకి తెచ్చింది. ఇకనుంచి సింగపూర్‌నుంచి భారత్‌కు సులువుగా యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఈ వ్యవస్థ ఈ నెల 17వ తేదీ నుంచే అమలులోకి వస్తుంది. రెండుదేశాలు కూడా పరస్పరం జమలు చేసుకోవచ్చు. విస్తరిస్తూ పోతున్న ఈ వ్యవస్థలోకి ఇపుడు 19 బ్యాంకులు వచ్చిచేరాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫెడరల్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు, కరూర్ వైశ్యబ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, సౌత్ ఇండియన్ బ్యాంకు, యూకోబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డిబిఎస్ బ్యాంక్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండియన్‌బ్యాంకు, ఐఒబి, భారతీయ స్టేట్‌బ్యాంకులు యుపిఐ అంతర్జాతీయ వ్యవస్థలోకి వచ్చినట్లు ఎన్‌పిసిఐ వెల్లడించింది. సింగపూర్ నుంచి ఇపుడు ఈ 19 బ్యాంకుల్లో ఏ బ్యాంకుకయినా పంపించుకోవచ్చు. యుపిఐ అమలులో ఉన్న యాప్‌లు భీమ్, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి సాయంతో పంపించుకోవచ్చు. అలాగే బ్యాంకు యాప్‌ల నుంచి కూడా చేసుకునే వెసులుబాటు కల్పించింది. అలాగే భారత్ నుంచి విదేశాలకు కెనరాబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, కరూర్ వైశ్యబ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, ఐఒసి, ఎస్‌బిఐ, డిబిఎస్, లిక్విడ్‌గ్రూప్‌లు ఈ సేవలు వినియోగించి పంపించే అవకాశం ఉటుంది. సింగపూర్ భారతీయులు వలసజీవులు, విద్యార్థులకు ఈ వ్యవస్థ ఎంతో ప్రయోజనకారిగా ఉంటుంది. ఎన్‌పిసిఐకి అనుబంధంగా ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ సంస్థ 2020 ఏప్రిల్‌లోనే విలీనం అయింది. అంతర్జాతీయ విభాగం కింద ఇపుడు అంతర్జాతీయంగా కూడా సేవలు విస్తరిస్తున్నది.



# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్‌హోల్డర్లకు జొనాంజా!

**న్యూఢిల్లీ, జూలై 16:** ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బోర్డు జులై 19న భేటీ కాబోతోంది. ఈ సమావేశంలో బోనస్ షేర్ల జారీ, మధ్యంతర డివిడెండ్‌పై కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ఈ సమావేశంలో బోనస్ షేర్ల జారీకి బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి బోనస్ షేర్ల జారీ ఇదే తొలిసారి అవుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి ఫలితాల ప్రకటనపై జులై 19న బోర్డు భేటీ కాబోతోందని జూన్ 23నే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడించింది. తాజాగా బీఎస్‌ఈకి సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇదే భేటీలో బోనస్ షేర్ల జారీ, మధ్యంతర డివిడెండ్ పైనా చర్చించనున్నట్లు పేర్కొంది. బ్యాంక్ నుంచి ఈ ప్రకటన వెలువడడంతో బుధవారం బ్యాంక్ షేర్లు 1.33 శాతం పెరిగి రూ.2,021 వద్ద గరిష్ఠాన్ని తాకాయి. బోనస్ షేర్ల జారీ అనేది నియంత్రణ సంస్థలు, వాటాదార్ల ఆమోదానికి లోబడి ఉంటుందని బ్యాంక్ తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరానికి గానూ చివరి త్రైమాసికంలో ఒక్కో షేరుపై రూ.22 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. బ్యాంక్ షేర్లు కూడా ఇటీవల



కాలంలో దూసుకెళ్తున్నాయి. గత ఏడాదిలో షేరు విలువ 23.01 శాతం పెరగ్గా.. గత ఆరు నెలల్లో 21.46 శాతం మేర లాభపడింది. మూడు నెలల్లో 6.99 శాతం రిటర్నులు ఇవ్వగా.. గత నెలలో 4.07 శాతం మేర పెరిగింది. బ్యాంకు మెరుగ్గా రాణిస్తుండడంతో ఇన్వెస్టర్లకు తీపికబురు అందించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు 2011, 2019లో రెండుసార్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్ స్ప్లిట్‌ను ప్రకటించింది.


# ఐటిసి హోటల్స్ నికర లాభం రూ.133.71 కోట్లు

**ముంబై, జూలై 16:** ఐటిసి హోటల్స్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభంలో సంవత్సరానికి 53.4 శాతం రూ.133.71 కోట్లుగా నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ 87.16 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 15.5 శాతం పెరిగి 815.54 కోట్లకు చేరుకుంది. ఏడాది క్రితం ..705.84 కోట్ల నుండి వచ్చింది. వడ్డీ, తరుగుదల మరియు పన్ను ముందు లాభం సంవత్సరానికి 33 శాతం పెరిగి, 223.18 కోట్ల నుండి 296.95 కోట్లకు చేరుకుంది. ఈ వ్యాపారం ఆస్తి యజమానులలో దాని ఐకానిక్ బ్రాండ్‌లతో భాగస్వామ్యం కోసం పెరుగుతున్న ఆసక్తిని కొనసాగిస్తోంది. కంపెనీ 4,500కి పైగా కీలతో 50 హోటళ్ల బలమైన పైప్‌లైన్‌ను కలిగి ఉంది. బ్రౌన్‌ఫీల్డ్ ఆస్తుల యొక్క అధిక ప్రాముఖ్యతతో మరియు 2030 నాటికి 20వేలకిపైగా కీలతో 220 కార్యాచరణ హోటళ్ల పోర్ట్‌ఫోలియోను లక్ష్యంగా చేసుకుంది. భారతీయ ఆతిథ్య రంగం 2026ని బలమైన పునాదిపై ప్రారంభించింది. తొలి త్రైమాసికం 2026 అందుబాటులో ఉన్న గదికి ఆదాయం 2025 మేలో కొన్ని రోజులు డిమాండ్‌ను ప్రభావితం చేసినప్పటికీ రెం డంకెల వృద్ధిని నమోదు చేసింది. ఐటిసి హోటల్స్ 1,750 కోట్ల నగదు నిల్వలతో రుణ రహిత బ్యాలెన్స్ షీట్‌ను కలిగి ఉంది. సమర్థవంతమైన మూలధన కేటాయింపుతో, పునరుద్ధరణ కొనసాగుతున్న ప్రాజెక్టులపై మూలధనం కోసం 8-10 శాతం పెట్టుబడి పెట్టడం ద్వారా, రాబోయే సంవత్సరాల్లో నగదు ప్రవాహ ఉత్పత్తి బలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఐటిసి హోటల్స్ తన ఆదాయంలో 40శాతం ఎఫ్‌అండ్‌బి వ్యాపారం నుంచి పొందుతుంది. ఇది లిస్టెడ్ పీర్లలో ఎఫ్‌అండ్‌బి ఆదాయసహకారం 13-35 శాతం. ఐటిసి హోటల్స్ ఎఫ్‌అండ్‌బి వ్యాపార ఆదాయాలు ఆర్థికసంవత్సరం 23-25తో పోలిస్తే 13శాతం కార్గ్ వద్ద రూ.1,410.30కోట్లకు పెరిగాయి.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం, భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. రోజంతా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడి స్వల్ప లాభాల్లో ముగిశాయి. ప్రభుత్వరంగ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 82,534.66 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా దాదాపు నష్టా ల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 82,784.75 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 63 పాయింట్ల లాభంతో 82,634.48 వద్ద ముగిసింది. నిఫ్టీ 16.25 పాయింట్లలాభంతో 25, 212.05వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.94గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్‌ఆఫ్‌ఇండియా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, సన్ ఫార్మా, టాటా స్టీల్, టాటా మోటార్స్, బీఈఎల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.50 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,347 డాలర్ల వద్ద ట్రేడయింది.



# జొమాటో సిఇఒ ప్రైవేట్ జెట్ కొనుగోలు!

**ముంబై, జూలై 16:** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో మాతృ సంస్థ ఎటర్నల్ వ్యవస్థాపకుడు, సీఈఓ పౌర విమానయాన రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఎల్ఏటీ ఏరోస్పేస్ పేరుతో ఏవియేషన్ వెంచర్‌ను ప్రారంభించిన ఆయన.. తాజాగా ఓ ప్రైవేటు జెట్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. బాంబర్డియర్ గ్లోబల్ సిరీస్‌కు చెందిన లగ్జరీ ప్రైవేటు జెట్‌ను ఎల్ఏటీ ఏరోస్పేస్ కొనుగోలు చేసినట్లు కథనాలు వెల్లడించాయి. ఈ బాంబర్డియర్ విమానం ఈ ఏడాది జూన్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టులోని వీఐపీ బే వద్ద కన్పిస్తోంది. జులై 16 నుంచే దీని కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు ఆ కథనాల సమాచారం. ఈ విమానం నిర్వహణ, ఇంజినీరింగ్ బాధ్యతలను ఇందమెర్ ఎంజెట్స్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్, బర్డ్ ఎగ్జిక్యూజెట్ ఎయిర్‌పోర్టు సర్వీసెస్ కంపెనీలకు అప్పగించినట్లు తెలుస్తోంది. కాగా.. ఈ ప్రైవేట్ జెట్ మోడల్, ఇతర ఫీచర్స్ గురించి ఇంకా తెలియరాలేదు. దీపిందర్ గోయల్ ఇటీవలే ఓ లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. గురుగ్రామ్‌లోని డీఎల్ఎఫ్‌లో గల ఈ అపార్ట్‌మెంట్‌ను ఏకంగా రూ.52.3 కోట్లకు సొంతం చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి దీపిందర్ గోయల్‌కు జొమాటోలో 3.83 శాతం వాటాలున్నాయి. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం.. ఆయన వాటాల విలువ రూ.9,847కోట్లుగా ఉంది. దీంతో గోయల్ నికర సంపద 1.6 బిలియన్ డాలర్ల పైనే ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది.



# ఏప్రిలియా నుంచి 177సిసి స్కూటర్

**న్యూఢిల్లీ, జూలై 16:** ఇటలీకి చెందిన స్కూటర్ కంపెనీ ఏప్రిలియా ప్రీమియం శ్రేణిలో ఎస్ఆర్ 175 పేరిట కొత్త స్కూటర్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.1.26 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించింది. గతంలో తీసుకొచ్చిన ఎస్ఆర్ 160 స్థానంలో 175 మోడల్‌ను విడుదల చేశారు. లుక్ పరంగా ఇది ఎస్ఆర్ 160 మోడల్‌ను పోలి ఉన్నప్పటికీ అధిక సామర్థ్యం కలిగిన ఇంజిన్ ఉండడంతో మెరుగైన పనితీరు కనబరుస్తుంది. ఈ ప్రీమియం స్కూటర్‌లో 174.7 సీసీ సింగిల్ సిలిండర్ ఎయిర్‌కూల్డ్ ఇంజిన్‌ను త్రీ వాల్వ్ సెటప్‌తో తీసుకొచ్చారు. ఇది 7200 ఆర్‌పీఎం వద్ద 12.92హెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఎస్ఆర్ 160లో 11.27 హెచ్‌పీ మాత్రమే ఉండేది. పీక్ టార్క్ కూడా 13.44ఎన్ఎం నుంచి 14.14 ఎన్ఎం కు పెరిగింది. కలర్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే బ్లూటూత్ కనెక్టివిటీతో వస్తోంది. కాల్ నోటిఫికేషన్‌లు, అలర్ట్‌లు, మ్యూజిక్ కోసం స్మార్ట్‌ఫోన్‌ను దీనికి కనెక్ట్ చేయొచ్చు. ఫ్రేమ్, సస్పెన్షన్, బ్రేక్‌లు, టైర్లు వంటి భాగాలు ఎస్ఆర్160 మోడల్ మాదిరి గానే ఉంటాయి. ఈ స్కూటర్ ముందు, వెనక 14 అంగుళాల టైర్లను అమర్చారు. వెడల్పు 120 సెక్షన్ ఉంటుంది. బ్రేకింగ్ సింగిల్ ఛానల్ ఏబీఎస్‌తో ఉన్న ఫ్రంట్ డిస్క్, వెనక డ్రమ్ బ్రేక్‌తో పనిచేస్తుంది. ఇది రెడ్‌వైట్ లేదా పర్పుల్‌రెడ్ కాంబినేషన్‌లో వస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.